ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 85, పేజీలు : 10+4 వెల : 6.50

మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి విరుద్ధం: అమిత్ షా 5లో

నాలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు


మంగళవారం పులివెందులలో ప్రజలతో మాట్లాడుతున్న ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి

## అవినాష్ ప్రజాదర్బార్!

### పులివెందుల చేరుకున్న ఎంపి

### అప్పటికే అక్కడ ఉన్న సిబిఐ

**పులివెందుల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో గత కొన్ని రోజులుగా పులివెందులలో మకాం వేసిన సీబీఐ అధికారులు మంగళవారం కూడా పులివెందుల పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా పులివెందుల ప్రాంతానికి ఎవరెవరు వస్తున్నారు, ఎవరెవరు ఎక్కడున్నారు అన్న సమాచారంపై నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. హత్యకేసులో పలువురిని అనుమానితులుగా ≫2

# గ్రామీణ రోడ్లకు మహార్దశ

### రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ద్వారా రహదారి రక్షణ ఏజెన్సీ ఏర్పాటు

### రవాణాశాఖ ద్వారా ఆటోమేటెడ్ ఎఫ్‌సి టెస్టింగ్ ఏర్పాటు

### 2684 కి.మీ.రోడ్ల ఆధునీకరణ పూర్తి: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా వ్యవస్థ సులభతరం కానున్నది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో దశలవారిగా మొత్తంగా రూ.నాలుగువేల కోట్లకు పైగా నిధులను వ్యయం చేస్తూ గ్రామాలో రోడ్లకు మహార్దశను తీసుకుని వచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో గామీణ ప్రాంతాల్లో మరిన్ని రహదారులను పీఎంజీఎస్‌వై నిధులతో ఆధునీకరిస్తున్నారు. ఇప్పటికే 2,684కిలో మీటర్ల రోడ్లను ఆధునీకరించిన నేపథ్యంలో మరో 916.22 కిలో మీటర్ల పొడువున రోడ్లును ఆధునీకరించనున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో 115అధ్వాన్నంగా మారిన పాత తారురోడ్లును పునర్నించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ ఆమోదం తెలిపింది. ఈ రోడ్లతో పాటుగా 74 వంతెనలను కుడా నిర్మించేందుకు కార్యచరణతో ముందుకు వెళ్ళాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. రోడ్ల నిర్మాణ, భద్రత, ప్రమాదాల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లో కొత్త రహదారుల నిర్మాణంతో పాటుగా కాలం చెల్లిన వంతెనలను గుర్తించి, వాటికి ప్రత్యామ్నాయ బ్రిడ్జిలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టింది. రోడ్లు భవనాల శాఖ, సమాచార, పౌరసంబంధాల శాఖల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ రహదారుల నిర్మాణ ప్రగతిపై అప్డెట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. అందులో భాగంగా అధికారులకు పలు సూచనలు అందిస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన రోడ్ల నిర్వహణ విషయాన్ని క్రియాశీలకంగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. గతంలో ఎన్నడులేని విధంగా రూ.2205 కోట్లు రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు ఇచ్చిన సందర్భంలేదన్నారు. గతప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రహదారుల నిర్మా ≫2



## మన్‌కీబాత్‌కు 100 కోట్ల వీక్షకులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** ప్రధాని నరేంద్రమోడీ నిర్వహించిన నెలవారీ రేడియో కార్యక్రమం మన్‌కీబాత్‌ను కనీసం ఒక్కసారైనా చూసినవారు దేశంలో సుమారు వందకోట్ల మందికిపైగా ఉన్నట్లు రోహతక్ ఐఐఎం నిర్వహించిన సర్వేలో తేలింది. ప్రసారభారతి, ఐఐఎంలు సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. ఈనెల 30వ తేదీ వందవ ఎపిసోడ్ మన్‌కీబాత్‌నుప్రసారంచేయనున్న నేపథ్యంలో ఇప్పటివరకూ నిర్వహించిన మన్‌కీబాత్ ప్రసారాలను దేశంలో ఎంత మంది వీక్షించారన్న సర్వేలో కనీసం వందకోట్లమంది భారతీయులు ఒక్కసారైనా మన్‌కీబాత్‌ను వీక్షించినట్లు తేలింది. దేశంలోని విభిన్న రాష్ట్రాల్లో సుమారు 10,003 మందిని సర్వేచేసారు. విభిన్నరంగాల వృత్తి నిపుణులను సర్వేచేసిన ఈ కార్యక్రమంలో సుమారు 96శాతం మంది ఈ మన కీబాత్‌ను వీక్షించినట్లు తెలిపారు. ≫2



## స్వచ్ఛ తిరుమలలో సులభ్ కార్మికుల సమ్మె

### ఎస్మా ప్రయోగానికి సిద్ధమవుతున్న టిటిడి

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్ర పుణ్యక్షేత్రంగా ఖ్యాతిచెందిన స్వచ్ఛతిరుమలలో సులభ్ ప్రైవేట్ సంస్థ కాంట్రాక్టు కార్మికులు నిరవధికసమ్మెతో సమస్యలు తలెత్తుతున్నాయి. భక్తుల సంచారం ఉండే తిరుమలకొండపై ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించడంలో నిరంతరాయంగా విధులు నిర్వహించే సుమారు 3వేలమంది వరకు కార్మికులు మూడురోజులుగా సమ్మెను కొనసాగిస్తుండటంతో పారిశుధ్యానికి ఇబ్బంది లేకుండా 500మంది కార్మికులతో టిటిడి అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల సంచారం ఉండే సిఆర్ఒ, గోవిందుని ఆలయ పరిసరాలు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ లు, ≫2

## వెంకన్న ఆలయంపైన హెలికాప్టర్ చక్కర్లు

### భద్రత నిబంధనల ఉల్లంఘన

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం మీదుగా మూడు హెలికాప్టర్లు ప్రయాణించడం భద్రత లోపాన్ని ఎత్తిచూపింది. శేషాచలం కొండల్లో తిరుమలపై ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో ఎటువంటి విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్‌లు ఎగురరాదు. శ్రీవారి ఆలయ భద్రత దృష్ట్యా కేంద్రప్రభుత్వం నిషేధం విధించింది. తాజాగా మంగళవారం సాయంత్రం మూడుహెలికాప్టర్లు తిరుమలలో ఆల ≫2

# పాలన పూర్తి పారదర్శకం


మంగళవారం కర్లాంలో ప్రభుత్వ భవనాలను ప్రారంభిస్తున్న మంత్రి బొత్స,తదితరులు

### అర్హతే ప్రామాణికంగా సంక్షేమానికి పెద్దపీట

### సచివాలయ వ్యవస్థతో అక్కడికక్కడే సమస్యల పరిష్కారం

### కర్లాంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి బొత్స

**విజయనగరం (చీపురుపల్లి), ఏప్రిల్25 ప్రభాతవార్త :** గతంలో చిన్నపాటి సమస్య పరిష్కారం కోసం కూడా మండల కేంద్రానికి లేదా జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని, మధ్య వర్తులను ఆశ్రయించాల్సి వచ్చేదని సచివాలయ వ్యవస్థ రాకతో అలాంటి పరిస్థితి తొలగిపోయిందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. సరికొత్త విధానాలతో క్షేత్ర స్థాయిలోనే అన్ని రకాల సేవలను అందిస్తూ ప్రజల కష్టాలను తగ్గించామని ఇదంతా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి దార్శనికతకు నిదర్శనమని ఉద్ఘాటించారు. పేద ప్రజల సంక్షేమమే అంతిమ లక్ష్యంగా సాగుతున్న సుపరిపాలనలో ప్రజల వద్దకే వచ్చి సంక్షేమ పథకాలపై, అభివృద్ధి పనులపై ధైర్యంగా ఆరా తీయగలుతున్నామని, అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో కూడిన పాలనా విధానాలతోనే ఇదంతా సాధ్యా మయ్యిందన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని గుర్తు చేశారు. చీపురుపల్లి మం డలం కర్లాం గ్రామంలో సుమారు కోటి రూపా యిలతో నిర్మించిన వివిధ ప్రభుత్వ భవనాలను మంగళవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అందులో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పీహెచ్‌సీ మీటింగ్ హాలు, ప్రాథమిక సహకార పరపతి సంఘ భవనాలు ఉన్నాయి. ఈ క్రమంలో గాంధీజి, మదర్ థెరీసా, అంబేద్కర్, రాజ శేఖర్ రెడ్డి విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రారంభోత్స వాలను పురస్కరించుకొని స్థానిక సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రాంగణంలో ప్రత్యేక సభ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల గురించి తీసుకున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న విధానాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. సగటు పౌరుడు గర్వించేలా, మనసు నిండుగా సంతృప్తి చెందేలా సంక్షేమ పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. మధ్య వర్తిత్వం లేని పూర్తి స్థాయి పాదర్శకమైన విధానాలతో ముందుకు వెళ్తున్నామని గుర్తు చేశారు. పేద ప్రజల అభీష్టం మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ విధానం అని మంత్రి పేర్కొన్నారు. ఏటా రూ.33 వేల కోట్లు విద్యా రంగానికి కేటాయిస్తున్నామని గుర్తు చేశారు. సుమారు వెయ్యి పాఠశాలలో సెంట్రల్ సిలబస్‌ను కూడా ప్రవేశ పెడుతున్నామని చెప్పారు. సేవలను విస్తరించాలనే దృక్పథంతో సచివాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తద్వారా స్థానికంగానే అన్ని రకాల సేవలూ అందిస్తున్నామని, దేశంలోనే ఆదర్శమైన పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో సచివాలయ సిబ్బందిని, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందిని వేదిక వద్దకు పిలిచి ప్రజల సమక్షంలోనే వారిద్వారా అందుతున్న సేవలపై మంత్రి ఆరా తీశారు. **కర్లాం ప్రజలకు** ≫2

# అంతా దోపిడి రాజ్యమే

### నిరుపేదలకు టిడిపి జెండా అండ

### సంపద సృష్టి, వినియోగం రెండూముఖ్యమే: చంద్రబాబు



మాట్లాడుతున్న నారా చంద్రబాబునాయుడు

**అమరావతి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** అడుగడుగునా అవాంతరాలు సృష్టిస్తూ రోడ్‌షోను ఆపాలని వైకాపా పార్టీ ఎన్నో పన్నాగాలు పన్నిందని టిడిపి నాయకులు వారి పథకాలను తిప్పి కొట్టారని మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. చంద్రబాబునాయుడు రోడ్ షో వైకుంఠపురం నుంచి అమరావతి చేరుకొని ధరణి కోటలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా బహిరంగ సభను ఏర్పాటు చేశారు. సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆనాడు మీరు ఓదార్పు పాదయాత్ర చేసినప్పుడు మేము తలచుకుంటే రాష్ట్రంలో ఎక్కడైనా మీ పాదయాత్ర జరిగేదా అని ప్రశ్నించారు. అక్కమ్మ చెల్లెమ్మ అంటూ ముద్దులు పెట్టేవారా అని అన్నారు. నేడు మీరు పాలిస్తున్న అరాచక పాలన ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా ఉందన్నారు. నేడు మేము తలపెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి అడుగుడుగునా ఆటంకాలు కల్పిస్తూ నీరు కార్చేలా చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దోపిడి రాజ్యమే అని నిరుపేదలకు తెలుగుదేశం పార్టీ జెండాఅండగాఉంటుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం పేరుతో ప్రజల జేబులకు చిల్లి కొడుతున్నారని, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటేలా పెంచి పది రూపాయలు ఇచ్చి రూ.100లు వసూలు చేస్తున్నారని అన్నారు. పేదవారికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని, రాష్ట్రంలో పేద వాడు అనేవాడు లేకుండా చేయడమే తెలు గుదేశం పార్టీ లక్ష్యమన్నారు. ప్రజలను ప్రశ్నిస్తూ తెలుగుదేశంపై మీకు నమ్మకం ఉందా లేదా నాపై మీకు నమ్మకం ఉందా లేదా అని ప్రజలను అడిగారు. హైదరాబాదును చూశారా ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఐటీసంస్థలతో నేడు దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ ఉందని, ఆనాడు తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి నేడు తెలంగాణ ముందంజలో ఉండటానికి కారణమని చంద్రబాబునాయుడు అన్నారు. మహిళల కోసం రూ.600లకే గ్యాస్ ఇచ్చి దీపం పథకం ద్వారా సబ్సిడీ అందించామని నేడు గ్యాస్ ధరలు రూ.1200లు వసూలు చేస్తున్నారన్నారు. సంక్షేమం ఇచ్చామంటూ మరోపక్క అధిక ధరలతో ప్రజలను పిండి పిప్పి చేస్తున్నా ≫2

### 2030 నాటికి ప్రపంచంలో

# టాప్-3 భారత్

### అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మనదేశం ఎదుగుతోంది: ఎంపి విజయసాయి



**విశాఖపట్నం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఈ దశాబ్దం చివరికల్లా (2029-30) ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరిస్తుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్య దర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ విషయానికి సంబంధించి అనేక అంశాలు వివరించారు. దేశంలోని కార్మికులు, కర్షకులు ఇందులో కీలకపాత్ర పోషిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీష్ ధంఖడ్ ఓ సమావేశంలో అన్న మాటలు నిజమవుతాయని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థలు సైతం ధ్రువీకరిస్తున్నా యన్నారు. సాంకేతికపరిజ్ఞానం ద్వారా ప్రజలకు ప్రభుత్వం నుంచి ప్రయోజనాలను వారి ముంగిట్లోనే అందజేస్తున్నారని అంటూ భారత్ సాధించే విశేష ప్రగతిపై ధంఖడ్ విశ్వాసం వ్యక్తం చేశారని అన్నారు. ఉపరాష్ట్రపతి అభిప్రాయాలతో ఏకీభవించే విధంగా ప్రఖ్యాత గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ డూయిస్ బ్యాంక్ కూడా ఇండియాపై తన అంచనాలు ప్రకటించింది. 2030నాటికి భారత్ వార్షిక స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 3.5లక్షల కోట్ల డాలర్ల నుంచి 7లక్షల కోట్ల డాలర్లకకు పెరుగుతుందన్నారు. ఇంతటి ఆర్థికాభివృద్ధిని మధ్య కాలంలో నిలకడగా సాధించాలంటే తరచు చెప్పే అధిక జనాభా లేదా వస్తు వినియోగం మాత్రమే సరిపోదు ఈరెండూ ఇండియాకు ఆర్థికంగా సత్తువ ఇచ్చే కీలకాంశాలని డ్యూయిష్ బ్యాంక్ వ్యాఖ్యానించింది. తన అంచనాకు కారణాలు వివరిస్తూ దేశంలో గణనీయ సంఖ్యలో ఉన్న యువత జనాభా ఆర్థిక అభివృద్ధికి ప్రధాన కారణం కాగా ప్రభుత్వ విధానాలు దీనికి తోడవుతున్నాయని సంస్థ వివరించిందన్నారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థ 2025కల్లా ఐదు లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర మంత్రులు విశ్వాసం వ్యక్తం చేస్తుండగా 2027నాటికి భారతదేశం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవరిస్తుందని ప్రపంచ దేశాల ఆర్థిక గమనాన్ని నిరంతరం విశ్లేషించే అంతర్జాతీయ ఆర్థిక సంస్థ మోర్గాన్ స్టాన్లీ ఇటీవల అంచనా వేసిందని విజయసాయిరెడ్డి అన్నారు.

**డిజిటలైజేషన్ ఫైనాన్షియలైజేషన్‌తో ఆర్థిక వ్యవస్థ దూకుడు:** నగదు వాడకం స్థానంలో డిజిటలైజేషన్ ప్రవేశపెట్టడంతో ఉత్పాదకత పెరిగిందని విజయసాయిరెడ్డి అన్నారు. ఫైనాని ్షయలైజేషన్ (మార్కెట్లు, వంటి ఫెనాన్షియల్ సంస్థల సైజు, ప్రభావం పెరగడం) వల్ల సమాంతర ఆర్థిక వ్యవస్థ తగ్గిపోయింది పరిశ్రుభమైన ఇంధన వినియోగం వల్ల కూడా వ్యవస్థలో సామర్థ్యం పెరుగుతుందని డూయిష్ బ్యాంక్ అభిప్రాయపడింది. ఇండియాలో పనిచేసే వయసున్న జనాభా సైజ్ ప్రభావం పెరగడం వల్ల సమాంతర ఆర్థిక వ్యవస్థ తగ్గిపోయింది. పరిశు భ్రమైన ఇంధన వినియోగంవల్ల కూడా వ్యవస్థలో సామర్థ్యం పెరుగుతుందని డూయిష్ బ్యాంక్ అభిప్రాయపడింది. ఇండియాలో పనిచేసే వయసున్న జనాభా సైజు విస్తరించడం మరో ప్రోత్స హాకర అంశమని అన్నారు. ప్రస్తుతం ≫2

# దేశాన్ని కాపాడుకుందాం

### గిరిజన చట్టాలు, హక్కులను రక్షించుకుందాం: బహిరంగ సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు



మంగళవారం అరకులోయలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న బి.వి.రాఘవులు

**అరకులోయ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజేపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడుకుందాం అని, అలాగే గిరిజన హక్కులను చట్టాలను రక్షించుకుందామని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పిలుపునిచ్చారు. మంగళవారం అరకులోయలో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో బివి రాఘవులు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆదివాసులకు రాజ్యాంగంలో కల్పించిన అనేక చట్టాలను హక్కులకు భంగం కలిగిస్తున్నాయన్నారు. దేశంలో ఒకే మతం, ఒకే భాష, ఒకే జాతి ఉండాలంటూ బీజేపీ ప్రభుత్వం మత విధ్వంసాన్ని సృష్టించడానికే దేవుళ్ల పేరుతో జాతి ఐక్యతను దెబ్బతీస్తుందని చెప్పారు. భారత దేశంలో హిందువులు, హిందూ మతాన్ని స్వీకరిస్తారు. ముస్లింలు మక్కా మసీదును స్వీకరిస్తారు. క్రిస్టియన్లు ఏసుక్రీస్తుని నమ్ముతారన్నారు. ఈ విధంగా దేశంలో అన్ని రకాల మతాల వాళ్లు జీవించే హక్కు ఉందని, అయితే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశంలో హిందువులే ఉండాలని మతాల మధ్య ఘర్షణ పెట్టి తమ రాజకీయ స్వావలంబన కోసం మత సామరస్యాన్ని కాపాడకుండా రాజ్యాంగాన్ని విధ్వంసం చేస్తుందని మండి పడ్డారు. ఇటువంటి పాలనతో దేశ ఐక్యతను దెబ్బతీస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా కలిసొచ్చే పార్టీలన్నింటిని కలుపుకుని బీజేపీకి వ్యతిరేకంగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాడుతామని, పేదల పక్షాన కష్టజీవులు పక్షాన నిలబడతామని ఎర్రజెండా మీకు భరోసా ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. గిరిజనులు మతం మారితే రిజర్వేషన్లు తొలగిస్తామని, తమ రాజకీయ అవసరం కోసం హిందువుల పేరు చెప్పి రిజర్వేషన్ తొలగించడానికి కుట్ర చేస్తుందన్నారు. అటవీ భూములను పోస్కో వేదంతా కంపెనీలకు అమ్మేస్తుందని, గ్రామ సభ అభిప్రాయాలు లేకుండా అదానీ కంపెనీకి దేశ సంపదను కట్టబెట్టిందని చెప్పారు. దేశ సంపద అయిన రైల్వే, స్టీల్‌ప్లాంట్, ఎల్ఐసి పోస్టల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు అదాని, అంబానీలకు కట్టబెడుతుంటే ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ బీజేపీ వారి పల్లకి మోయడం సరైనదికాదన్నారు. జనసేన పవన్ కల్యాణ్ ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని మోసంచేసిన బీజేపీ పక్షాన నిలుస్తారో లేక రాష్ట్రప్రజల పక్షాన నిలుస్తారో ≫2



## పోలవరం కుడి కాల్వలో తవ్వకాలు!

### న్యాయస్థానం ఆదేశాల ఉల్లంఘన

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం కుడి కాలువలో న్యాయస్థానం ఆదేశాలకు విరుద్ధంగా తవ్వకాలు జరపడంపట్ల ఏపీ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో జలవనరులశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని హైకోర్టు ప్రధాన న్యాయమూరి జస్టిస్ ప్రశాంత్ కుమార్ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసు విచారణను జూన్ 22కు వాయిదా వేసింది. పోలవరం కుడి కాల్వలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయంటూ పిల్లి సురేంద్రబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. కుడి కాల్వ నుంచి ≫2

# ఉత్తర్వులు రద్దు

>> ఇప్పటికే కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్‌కుమార్ రెడ్డిలను అరెస్టు చేసిన సిబిఐ చివరగా అవినాష్ రెడ్డిని సైతం అరెస్టు చేసేందుకు రెడీ అవడం తెలిసిందే. అయితే దీనిపై తెలంగాణ హై కోర్టును ఆశ్రయించిన అవినాష్ రెడ్డి ఈ నెల 25వ తేదీ వరకు సిబిఐ అరెస్టు చేయకుం డా మధ్యంతర బెయిలు పొందడం విదితమే. అయితే అప్పటి వరకు సిబిఐ విచారణకు ఆయన సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వ డాన్ని వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి తప్పుపడుతూ దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సునీతా రెడ్డి పిటిషన్‌ను వారం రోజుల క్రితం విచారణకు స్వీకరించిన సుప్రీం కోర్టు దీనిపై అవినాష్ రెడ్డితో పాటు సిబిఐకి కూడా నోటీసులు జారీ చేసింది. దీనిపై సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు విచారణ చేబట్టిన చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం మొదట అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదుల వాదనలు విన్నది. అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ వివేకా నంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు అన్యాయంగా ఇరికిస్తున్నారని ఆరోపించారు. కేవలం దస్తగిరి వాంగ్మూలం మినహాయించి ఇంకా ఎలాంటి ఆధారం లేకుండానే అవినాష్ రెడ్డిని ఇందులో దోషిగా చూపేందుకు యత్నిస్తున్నారని వారు వాదించారు. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను మరిన్ని రోజులు పొడిగించాలని వారు కోరారు. అయితే సునీతా రెడ్డి తరపు న్యాయవాదులు దీంతో విభేదించారు. ఒక కేసు విచారణను సిబిఐ ఎలా చేయాలనే దానిపై అవినాష్ రెడ్డి లేదా వారి తరపు న్యాయవాదులు ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు. ఇదే సమయంలో సిబిఐ తరపు న్యాయవాది కూడా తన వాదనలు వినిపించారు. వివేకానంద రెడ్డి హత్యకేసులో సిబిఐ విచారణ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోం దని, ఇందులో ఒకరిపై ప్రేమ, మరొకరిపై ద్వేషం వుందనేది అపవాదు మాత్రమేనని సిబిఐ తరపు న్యాయ వాది వాదించారు. దీని తరువాత సుప్రీం కోర్టు దీనిపై కీలక ఆదేశాలు వెల్లడించింది.

వివేకానందరెడ్డి హత్యకేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను కొట్టివేసింది. ఇదే సమయంలో అవినాష్‌రెడ్డిని విచారించే విషయంలో ఆయనకు సిబిఐ అధికారులు ప్రశ్నావళిని అందించా లని హైకోర్టు ఎలా ఆదేశాలు ఇస్తుందని సుప్రీం కోర్టు ప్రశ్నించడంతో పాటు ఈ సూచనలను సైతం కొట్టి వేసింది. ఒక హత్యకేసులో సహ నిందితుడుగా వున్న వ్యక్తికి హైకోర్టు ఇలాంటి వెసులుబాటు ఎలా ఇస్తుందని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇలాంటి సాంప్రదాయం ఎంతమాత్రం మంచిది కాదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇక అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ విషయంలో తాము ఎంతమాత్రం జోక్యం చేసుకోబోమని, ఈ విషయమై తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులకు సుప్రీం కోర్టు సూచించింది. ఈ కేసులో సిబిఐ విచారణ పారదర్శకంగానే జరుగుతోందని సుప్రీం కోర్టు పేర్కొంది. అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయాలనుకుంటే ఈ పాటికే చేసివుండేదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈ విషయంలో తమ నిర్ణయం తెలంగాణ హైకోర్టుపై ఎలాంటి ప్రభావం చూపదని సుప్రీం కోర్టు పేర్కొంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిలు ఇవ్వాలా? వద్దా? అనేది తెలంగాణ హైకోర్టు నిర్ణయిస్తుందని, ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెనక్కు తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ సుప్రీం ఆదేశాలతో తొలగిపోయినట్లయ్యింది. ఇక వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ గడువును కూడా సుప్రీం కోర్టు పొడిగించింది. ఇంతకు ముందు విధించిన గడువు ప్రకారం ఈ నెల 30వ తేదీలోగా ఈ కేసు విచారణ పూర్తి చేయాల్సి వుండగా దర్యాప్తు ఇంకా కొలిక్కిరాలేదని సిబిఐ వినతి మేరకు ఈ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తున్నట్లు సుప్రీం కోర్టు తెలిపింది. ఈ కేసులో వివేకానందరెడ్డి హత్య జరిగిన సమ యంలో కడప ఎస్‌పిగా వున్న రాహుల్‌దేవ్ శర్మను హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండు గంటల పాటు ప్రశ్నించి నాటి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అప్పట్లో ఎపి సర్కారు ఏర్పాటు చేసిన సిట్‌లో శర్మ సభ్యుడుగా వుండడంతో ఆయనను ఢిల్లీ సిబిఐ అధికారులు విచారించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

**నేడు తెలంగాణ హైకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ**

ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనున్నది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డికి ఇంతకు ముందు ఈ నెల 25వ తేదీ వరకు మధ్యంతర బెయిలు ఇవ్వడం తెలిసిందే. అయితే ఈ మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు సోమవారం కొట్టి వేయడంతో మంగళవారం నాడు తెలం గాణ హైకోర్టులో జరగనున్న విచారణ కీలకం కానుంది. అవినాష్ రెడ్డికి బెయిల్ ఇచ్చే విషయంలో తెలంగాణ హైకోర్టుకు సుప్రీంకోర్టు పూర్తి స్వేచ్ఛను ఇవ్వడంగమనార్హం. ఒకవేళ అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వివేకా హత్య కేసులో ముందస్తు బెయిలు ఇస్తే సిబిఐ అరెస్టు నుంచి ఆయన తప్పించుకునే వీలుంది.

## 'యంత్రసేవ' పరిధిలో కిసాన్ డ్రోన్లు

>> మార్కెటింగ్, గిట్టుబాటు ధర చెల్లింపు, ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళు వంటి సదుపాయాలు అందు బాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు, ఆక్వాఫీడ్, పశు వుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనశుద్ధి కేంద్రాలు ఉం టాయన్నారు. ఇక్కడ, పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కెటింగ్ ఇంటిలిజెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధర వరులపై సమగ్రం సమాచారం లభిస్తుందన్నారు. రైతులకు సాగు, సస్యరక్షణ చర్యలతో పాటు, ఆధునీక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు. ఇంటి గ్రెటెడ్ కాల్ సెం టరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు, సూచనలు లభిస్తాయని తెలిపారు. ప్రతి వైఎస్సా ఆర్ రైతు భరోసా కేంద్రంలోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు. ఆర్‌బికెల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్, గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి, ఆ వివరాలను సీఎం జగన్ తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలద్రొక్కు నేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు. రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసా యాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానవపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్ప త్తులకు మంచిగిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నా మన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు, రైతు భరోసా కేంద్రాల. పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకున్నారు. రైతుల ఉత్పత్తులలో స్థానిక మార్కెట్లు, జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు. మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషిచేయాలన్నారు. రైతులఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయ డం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు. దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు, అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సీఎం జగన్ సూచించారు. రైతులు తమ ఉత్పత్తుల వివరా లను ఆర్‌బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుం దన్నారు. ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాలన్నారు. మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయం లో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.సిన ఆదేశాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏప్రిల్‌లో 4225 సిహెచ్‌సీలకుయంత్ర పరికరాలు, జూలైలో టార్పాలిన్లు, జూలై నుంచి డిసెంబరు వరకు మూడు విడుతలటగగా స్ప్రేయర్లు పంపిణీ చేస్తా_మన్నారు.. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు, వాటి మార్కెటిం గ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహ రిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక గిడ్డంగిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాయన్నరు. ఇప్పటికి 1005 గిడ్డంగులు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఇందులో 206 పూర్తయ్యాయ న్నారు. 96 గిడ్డంగులు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయన్నారు. జూలై కల్లా వీటిని పూర్తి చేస్తామన్నారు. వ్యవసాయ, సహకార, మార్కెటింగ్‌శాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, ఏపీ అగ్రిమిషన్ వైఎస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ఏపీవ్యవసాయశాఖ సలహాదారులు ఐ.తిరుపాల్‌రెడ్డి, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, మార్కెటింగ్, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్, అగ్రికల్చర్ మార్కెటిం గ్‌శాఖ కమిషనర్‌రాహుల్‌పాండే, హార్టికల్చర్‌కమిషనర్ ఎస్‌ఎస్ శ్రీధర్, పౌరసరఫ రాల శాఖ కమిషనర్ హెచ్, అరుణ్‌కుమార్, ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండీఅండ్ వీసీ జి,శేఖ రరెడ్డి బాబు, ఏపీస్టేట్ సివిల్ సప్లయిస్‌కార్పొరేషన్ లిమిటెడ్, వీసీ అండ్‌ఎండీ వీరపాండియ్యన్ పాల్గొన్నారు.



సోమవారం మధ్యప్రదేశ్‌లోని రేవాలో పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోడీ

## సుశీల్ మోడీ కేసులో రాహుల్‌కు ఊరట

### స్టే ఇచ్చిన పట్నా హైకోర్టు

**పట్నా, ఏప్రిల్24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పట్నా హైకోర్టులో ఊరట లభించింది. మోడీ ఇంటి పేరుపై వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు.. తదు పరి విచారణను మే 15కు వాయిదా వేసింది. మోడీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రాహుల్‌పై బీహార్ మాజీ డిప్యూటీ సీఎం సుశీల్‌కుమార్ మోడీ 2019లో పరువు నష్టం పిటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారణ జరి పిన పట్నాలోని ట్రయల్ కోర్టు రాహుల్‌ను ఏప్రి ల్ 12నకోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశిం చింది. అయితే, తాను సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ వేసే పనిలో ఉన్నానని, కోర్టుకు హాజరుకాలేనని రాహుల్ తెలిపారు. దాంతో, న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఏప్రిల్25న హాజరుకావాలని తెలిపింది. అయితే, మోడీ ఇంటిపేరుకు సంబంధించిన కేసులో ఇప్ప టికే సూరత్ కోర్టు తీర్పు ఇచ్చింది. రెండేళ్ల జైలు శిక్ష కూడా విధించింది. దాంతో, ఒకే కేసుకు సంబంధించి రెండు కోర్టుల్లో విచారణ జరపడం చట్టవిరుద్ధమని, సుశీల్‌మోడీ పిటిషన్‌ను కొట్టివే యాలని రాహుల్ పట్నా హైకోర్టును ఆశ్రయిం చారు. వాదనలు విన్న హైకోర్టు కింది కోర్టు ఆదే శాలపై మే 15 వరకూ స్టే విధించింది.



సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఆసియా పసిఫిక్ లీడర్ల మహాసభలో నీతిఆయోగ్ సభ్యుడు డా.కె.వినోద్ పాల్గొన్న దృశ్యం

## స్వల్పంగా తగ్గిన వైరస్ కేసులు

>> ఉంది. క్రియాశీలకేసులు మొత్తం కరోనా బాధితుల్లో 0.15శాతంగా ఉంది. మంత్రిత్వశాఖ వెబ్‌సైట్ కథనం ప్రకారంచూస్తే 220.66 కోట్ల వరకూ టీకాడోసులు వేసినట్లు వెల్లడి అయింది.

## తెలంగాణ ప్రజలకు అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్24:** తెలంగాణ ప్రజలకు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. చేవెళ్లసభ సాక్షిగా అమిత్ షా అసత్యాలు చెప్పా రని విమర్శించారు. సోమవారం మినిస్టర్ క్వార ్టర్స్‌లో బిఆర్‌ఎస్ నేతలు రాజారాం యాదవ్, గొట్టిముక్కుల వెంకటేశ్వర్‌రావుతో కలిసి మీడి యాతో మాట్లాడారు.

## వడివడిగా 'సాగు' ప్రాజెక్టులు

>> జిల్లాలో చేపట్టడం జరిగిందన్నారు. కాలువల్లో తుప్పలు, పిచ్చిమొక్కలు, పూడికను తొలగించే పనులు భారీ ఎత్తున జరుగుతున్నా యని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, గజపతినగరం బ్రాంచ్ కెనాల్, పెద్దగెడ్డ, ఒట్టిగెడ్డ, వెంగళరాయ సాగర్ పనులను కూడా చేపట్టాల్సి ఉందని చెప్పారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జల యజ్ఞంలో భాగంగా ప్రారం భించిన ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. తోటపల్లి, తాం కరామ తీర్థసాగర్ పనుల నిర్వహణకు నిధులను కేటాయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, సమగ్ర ప్రణాళికను రూపొందిం, పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమా వేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, ఎమ్మెల్యేలుశంబంగి వెంకట చిన ప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, బడ్డు కొండ అప్పలనాయుడు, కడుబండి శ్రీనివాస రావు, నీటిపారుదలశాఖ ఇఎన్‌సి నారాయ ణరెడ్డి, జెసిమయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రగులుతున్న రాయలసీమ!

>> తీగల వంతెన కాక నీటి ప్రాజెక్టు కావాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తే సీమవాసుల చీకటి బ్రతుకుల్లో వెలుగు నిండుతుంది అన్నారు. రాయల తెలంగాణను ఖండిస్తున్నానని ఆయన కర్తవ్య దీక్ష స్టేజిపై ప్రకటించడం నాయకుల మధ్య సఖ్యతను ఎత్తి చూపించింది. రాయలసీమ గడ్డను విడదీసే దమ్ము ధైర్యం ఎవరికీ లేదని మళ్లీ జన్మంటూ ఉంటే రాయలసీమలోని పుట్టాలని కోరుకుంటానని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాయలసీమకు నీళ్లు లేవు నిధులు లేవు అభివృద్ధి లేవని అన్నారు. తెలంగాణ కంటే కోటి రెట్లు దరిద్రంలో సీమ ఉందన్నారు. ఏది ఏమైనా సీమ అభివృద్ధి కోసం త్వరలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామని ఆయన ప్రకటించారు.

మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డి రాయల తెలంగాణ అంశంను మరోసారి తెరపైకి తెచ్చారు. కర్తవ్య దీక్షలో ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. రాయలసీమను తెలంగాణలో కలపాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడే రాయలసీమ నీటి సమస్య తీరుతుందన్నారు. రాష్ట్రాలు విడగొట్టడం సులువుకానీ కలపడం చాల కష్టం అన్నారు. రాయలసీమను కలుపుకోవాల్సిన అవసరం కేసీఆర్‌కు ఉం దన్నారు. నాడు ప్రత్యేక రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడమా? హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయడమా? లేక రాయల సీమలోని జిల్లాలను తెలంగాణలో కలిపి రాయల తెలంగాణగా ఏర్పాటు చేయడమా?అనే అంశంపై చర్చ జరిగింది. అనేక చర్చలు సంప్రదింపుల అనంతరం తెలంగాణ ప్రాంతాన్ని తెలంగాణగా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్‌గా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేసింది. ఈ ప్రక్రియ ముగిసిన తొమ్మిదేళ్ల తర్వాత త్వరలో ఎన్నికలు జరగాల్సిన వేళ రాయలసీమను తెలంగాణలో కలపాలని జేసీ దివాకర్ రెడ్డి డిమాండ్ చేయడం సంచలనంగా మారింది.

మరోవైపు, రాయలసీమ కర్తవ్య దీక్షలో పాల్గొన్న మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి.. గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం కావాలని డిమాండ్‌చేశారు. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలతో కలిపి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని అన్నారు. గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం వస్తే నిధులు, నియామకాలు వస్తాయని చెప్పారు. రాయలసీమలో కష్టపడి కాలువలు సాధించామని.. కానీ, కెనాల్స్ లో పారాల్సిన నీటి పరిస్థితి ఎంటి ? అని నిలదీశారు. రాయలసీమకు ఇప్పటి వరకు సరైన నికర జలాల పంపిణీ జరగలేదని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మీద ఆరు జిల్లాలు అధారపడి ఉన్నాయని చెప్పారు. అందులో గ్రేటర్ రాయలసీమకు విభజన ఆంధ్రప్రదేశ్ 512 టీఎంసీలు కేటాయించగా, అందులో దామాషా ప్రకారం సీమకు 300 టీఎంసీలు కేటాయించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా సీమలోని నేతలందరూ ఏకం కావలసిన అవసరం వచ్చిందని చెప్పారు. సిద్ధేశ్వరం బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవట్లేదని అన్నారు. రాయలసీమ హక్కులు సాధించుకోవాలంటే ప్రత్యేక రాష్ట్రం ఒకటే మార్గమని చెప్పారు. దేశంలో 30వ రాష్ట్రంగా రాయలసీమను ప్రకటించాలని డిమాండ్ చేశారు. 98 వేల చదరపు కిలో మీటర్ల వైశాల్యంతో దేశంలో 12వ రాష్ట్రంగా గ్రేటర్ రాయలసీమ ఉండాలని చెప్పారు. జనాభా పరంగా 2 కోట్ల 15 లక్షల మందితో దేశంలో 17వ రాష్ట్రంగా గ్రేటర్ రాయలసీమ నిలుస్తుందన్నారు. సీమకు నీళ్లు ఇస్తే బంగారం పండించి దేశానికి అన్న సీమగా రాయలసీమ మారుతుందని చెప్పుకొచ్చారు. ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలకు పుట్టినిల్లు రాయలసీమ అని తెలిపారు. సీమ విడిపోయి ప్రత్యేక రాష్ట్రం వైపు అడుగులు వేస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.

తరాలుగా సీమకు అన్యాయం జరుగుతుందని మాజీ మంత్రి శైలజానాథ్ అన్నారు. రాయలసీమకు అన్యాయం జరుగుతుంది సిఎంలు మనవాళ్ళే అన్న పేరుతో తప్ప ఉయయోగం లేదన్నారు. ఒకప్రణాళిక రూపొందిస్తే మా వంతు పనిచేస్తాం భూమి నిష్పత్తి ప్రకారం నీళ్లు ఇవ్వాలి కానీ అలా జరగడం లేదు. నీళ్లు, నిధులు, కావాలి. శ్రీశైలంలో మొత్తం నీరు మాకే ఇవ్వొచ్చు కదా..? రాజకీయాలకు అతీతంగా మాట్లాడుతునే ఉంటాం, అన్ని రాజకీయ పక్షాలు ఒక తాటిపైకి రావాలి... బ్యారెజ్ డ్యాం నిర్మించాలి... గుండ్రేవుల సిద్దేశ్వరం కేవలం మాటలకే పరిమితం అయిందన్నారు. జగన్‌కి రాయలసీమ గుర్తుకు వస్తుందా... కనీసం అప్పర్ భద్ర పూర్తయితే రాయలసీమ ఎడారే అన్న విషయం తెలుసా అని ప్రశ్నించారు. మీరు అమరావతిలో కుర్చోని బటన్ నొక్కితే అప్పర్ భద్ర ఆగిపోదన్నారు. ప్రభుత్వం అప్పర్ భద్రపైన న్యాయస్థానం ఆశ్రయించాలని డిమాండ్ చేశారు.

### వారం - వర్జ్యం

25-4-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
పంచమి ఉ.09-32; ఆరుద్ర తె.04-07
వర్జ్యం ఉ.11-16 ల 12-59
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.

**మిథునం:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు పరీక్షల్లో అపూర్వ విజయం.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. సమస్యలు పరిష్కారం.

**కన్య:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** ప్రతికూలతలు వున్నా పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుం టారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** మానసిక అశాంతి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి.

**మీనం:** ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 455742
2nd Prize Rs.7000/- 82142
3rd Prize Rs.3500/-
20501 25665 34853 35972 37089
44292 83213 90030 94445 95281
4th Prize Rs.200/-
0189 0916 1296 1440 2159 3435 5918
7182 7432 7858
5th Prize Rs.100/-
0979 1235 3366 4296 6332 6976 7240
8288 8664 9750
6th Prize Rs.50/-
0225 1557 2920 4548 5847 7245 8920
0285 1955 2985 4630 5889 7325 9175
0370 1993 3000 4773 6009 7365 9275
0415 2052 3225 4865 6139 7488 9308
0503 2071 3289 4981 6181 7679 9439
0647 2134 3290 5007 6400 7686 9565
0807 2248 3398 5010 6488 7857 9633
1008 2261 3482 5019 6489 7961 9754
1066 2264 3499 5131 6622 7979 9894
1123 2305 3505 5285 6884 8113 9914
1276 2350 3683 5356 7032 8230
1287 2411 3924 5389 7068 8231
1446 2489 4108 5445 7078 8503
1457 2790 4274 5464 7164 8524
1507 2871 4289 5531 7210 8602

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 935954
2nd Prize Rs.7000/- 98597
3rd Prize Rs.3500/-
23357 24107 25690 37980 46416
55670 67983 71711 97846 99050
4th Prize Rs.200/-
0848 1715 2855 3139 4239 4965 5804
6523 7453 9241
5th Prize Rs.100/-
2190 2236 3448 3777 6097 6690 8813
9268 9547 9799
6th Prize Rs.50/-
0318 1655 3007 3681 4861 7525 8932
0423 1773 3041 3738 5037 7650 8957
0525 1895 3212 3753 5087 7736 9105
0719 1944 3239 3888 5630 7870 9186
0828 1977 3276 3931 5713 7963 9572
0901 1979 3296 3961 5720 8119 9737
0991 2065 3487 3977 6269 8151 9744
1023 2298 3488 4018 6505 8172 9776
1127 2320 3512 4055 6530 8269 9940
1217 2326 3556 4130 6576 8379 9963
1237 2344 3605 4215 6847 8554
1397 2357 3635 4263 7128 8715
1454 2371 3642 4379 7373 8803
1503 2627 3657 4509 7480 8892
1622 2708 3665 4743 7510 8893

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 792539
2nd Prize Rs.7000/- 13636
3rd Prize Rs.3500/-
06231 15165 16476 21088 28311
43752 54159 58384 84611 93428
4th Prize Rs.200/-
0613 0698 3299 5460 6724 8155 8646
8790 8863 9465
5th Prize Rs.100/-
0146 1665 2846 3619 4803 5904 6535
7597 8226 9630
6th Prize Rs.50/-
0020 1502 2722 4715 5681 7945 9330
0050 1558 3004 4737 5731 8025 9510
0180 1609 3206 4872 5798 8081 9572
0365 1660 3265 4951 5938 8247 9595
0431 1696 3267 5002 6000 8381 9653
0716 1768 3324 5073 6607 8468 9688
0789 1914 3439 5187 6642 8665 9753
0790 1938 3568 5236 7031 8667 9791
0824 1973 3586 5265 7140 8739 9870
0829 2023 3648 5300 7435 8753 9960
0896 2070 3701 5322 7480 8819
1360 2198 3972 5333 7607 8843
1369 2311 3981 5385 7652 9105
1383 2338 4022 5504 7674 9185
1484 2552 4550 5585 7897 9213

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 392485
2nd Prize Rs.7000/- 68631
3rd Prize Rs.3500/-
00202 00254 05419 28503 36754
50184 55265 62078 91732 96757
4th Prize Rs.200/-
0955 1051 2498 5722 6412 6540 6832
7477 7825 8336
5th Prize Rs.100/-
0400 0736 3789 3907 4632 5216 5528
5804 7536 8800
6th Prize Rs.50/-
0009 1086 2551 4021 5909 8128 8943
0120 1291 2603 4189 6017 8253 8944
0123 1304 2783 4234 6104 8310 8950
0144 1496 3028 4240 6157 8452 9023
0160 1609 3056 4289 6492 8465 9105
0265 1800 3088 4431 6564 8466 9250
0292 1803 3125 4456 6811 8501 9699
0355 1904 3126 4501 6985 8574 9789
0434 1978 3492 4518 7041 8698 9842
0451 2147 3547 5051 7362 8735 9909
0502 2151 3574 5104 7580 8740
0700 2171 3616 5186 7637 8771
0850 2180 3648 5239 7949 8822
0906 2285 3756 5365 8021 8859
0944 2416 3951 5411 8056 8894

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 456576
2nd Prize Rs.7000/- 90967
3rd Prize Rs.3500/-
26044 45536 53449 56464 58715
65658 79952 81955 82777 84811
4th Prize Rs.200/-
0753 1892 3371 4862 6030 6595 8039
8225 9182 9285
5th Prize Rs.100/-
1567 2249 2286 4614 4679 5378 7426
7586 8731 9052
6th Prize Rs.50/-
0045 1205 3249 4656 5969 6761 8895
0105 1245 3288 4662 6088 6830 8933
0399 1351 3299 4773 6204 7273 9033
0412 1608 3306 4806 6267 7329 9318
0485 1651 3322 4895 6298 7544 9396
0536 1791 3354 5065 6320 7695 9606
0748 1917 3406 5087 6401 7742 9672
0771 2182 3435 5117 6448 8192 9777
0817 2300 3541 5120 6452 8412 9799
0902 2317 3586 5279 6467 8529 9908
0939 2469 3704 5400 6662 8562
0969 2662 3907 5460 6669 8594
1075 2753 3940 5714 6681 8658
1139 3088 4301 5841 6687 8783
1162 3194 4487 5956 6690 8819

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 625318
2nd Prize Rs.7000/- 96854
3rd Prize Rs.3500/-
05472 09985 10467 44296 49323
56554 63296 68085 71107 85926
4th Prize Rs.200/-
0565 1806 3148 3324 5465 6234 7128
7188 7441 8250
5th Prize Rs.100/-
0452 1542 2242 2954 3775 5273 6301
7066 8660 9917
6th Prize Rs.50/-
0004 1400 2706 4563 6437 8022 9145
0016 1503 2757 4661 6455 8101 9178
0190 1511 2874 4776 6506 8306 9279
0379 1557 2899 4819 6680 8412 9529
0464 1688 2914 5000 6754 8436 9543
0492 1726 2919 5024 7161 8474 9608
0503 1866 3073 5050 7254 8574 9628
0523 2073 3114 5313 7350 8743 9758
0682 2105 3456 5325 7428 8770 9762
0746 2161 3490 5353 7440 8887 9940
0801 2278 3534 5747 7455 8942
0878 2296 3540 5801 7479 8950
0996 2481 3658 6057 7644 9031
1215 2681 4153 6099 7711 9034
1272 2698 4383 6266 7796 9123

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 673756
2nd Prize Rs.7000/- 33739
3rd Prize Rs.3500/-
24866 30398 30666 33298 51287
57706 78156 88880 90696 98505
4th Prize Rs.200/-
0221 0605 1898 5252 5272 5349 6817
7623 9666 9994
5th Prize Rs.100/-
3729 3912 4534 4664 4839 5771 6527
6871 7812 8615
6th Prize Rs.50/-
0099 1276 2484 3791 5514 7523 9340
0111 1344 2598 3868 5550 7541 9350
0134 1375 2651 3916 5869 7547 9365
0165 1395 2762 3926 5958 7681 9610
0239 1410 2780 3959 6034 7769 9645
0292 1527 2808 4177 6066 7922 9842
0373 1538 2870 4286 6083 8028 9846
0381 1567 2903 4372 6457 8110 9943
0599 1582 2942 4565 6503 8122 9973
0874 2027 3085 4588 6773 8282 9996
0899 2052 3236 4812 6791 8626
0908 2154 3287 4974 7150 8810
1040 2219 3336 5067 7183 9016
1140 2371 3548 5075 7390 9100
1235 2388 3700 5408 7394 9221

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 354955
2nd Prize Rs.7000/- 17202
3rd Prize Rs.3500/-
04390 05345 05967 37283 66964
71583 74648 93958 95930 99907
4th Prize Rs.200/-
0875 2095 2818 2966 5192 5270 7230
7926 8065 8166
5th Prize Rs.100/-
0861 0877 3550 6891 8405 8718 8747
9608 9848 9914
6th Prize Rs.50/-
0070 1839 3133 3951 5729 7265 9251
0096 1941 3178 4015 5760 7296 9327
0287 2000 3247 4127 5786 7303 9391
0319 2021 3290 4248 5850 7324 9447
0390 2137 3324 4254 6034 7345 9450
0418 2246 3340 4277 6143 7425 9697
0465 2380 3520 4317 6153 7727 9702
0565 2435 3575 4559 6256 7906 9738
0577 2464 3629 4795 6301 8108 9800
0864 2466 3757 4957 6342 8427 9971
0973 2588 3803 5035 6780 8666
1254 2658 3841 5373 6800 8736
1280 2838 3911 5441 6977 8767
1594 2886 3945 5615 7063 8879
1607 2994 3949 5683 7116 9038

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 437125
2nd Prize Rs.7000/- 26885
3rd Prize Rs.3500/-
08167 12811 13736 25943 30225
61424 73887 73986 86549 89400
4th Prize Rs.200/-
0572 0675 0997 1568 2276 2688 3393
4757 6817 7295
5th Prize Rs.100/-
0483 0780 1737 2592 3696 3710 4361
4375 8267 8996
6th Prize Rs.50/-
0111 2229 3833 4699 6474 7788 9091
0128 2460 3919 4785 6481 7814 9116
0274 2581 4080 4858 6509 7871 9222
0331 2622 4158 4916 6538 8013 9233
0575 2692 4218 5217 6550 8054 9253
0608 2794 4303 5463 6755 8104 9707
0685 2898 4325 5525 6986 8210 9757
0708 3072 4373 5615 7183 8221 9842
0742 3142 4380 5623 7200 8231 9908
0904 3392 4396 5656 7244 8243 9923
1576 3513 4446 5811 7301 8388
1579 3574 4465 6011 7522 8518
1622 3659 4581 6080 7663 8591
1697 3769 4634 6301 7673 8684
1834 3829 4646 6343 7703 8851

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 943207
2nd Prize Rs.7000/- 35337
3rd Prize Rs.3500/-
08545 10537 25164 29761 30250
47909 84635 86359 91471 96926
4th Prize Rs.200/-
2103 2192 4089 4153 5684 6026 6076
6531 7399 9175
5th Prize Rs.100/-
0111 0563 0845 2277 2811 3030 4109
6788 7615 8599
6th Prize Rs.50/-
0048 2183 3931 5795 7100 8589 9620
0110 2203 3945 5987 7153 8605 9644
0255 2673 4022 6021 7226 8655 9736
0342 2703 4410 6429 7334 8778 9739
0484 2726 4584 6526 7388 8801 9781
0801 2848 4660 6536 7600 8821 9864
1079 2867 4696 6571 7622 8841 9875
1153 2943 4788 6643 7662 8969 9890
1369 3008 4840 6727 7817 8983 9940
1418 3164 4883 6805 7961 9042 9994
1545 3323 5266 6859 8013 9083
1696 3332 5288 6865 8247 9137
1983 3362 5314 6966 8268 9164
2012 3524 5547 7027 8324 9338
2032 3916 5676 7094 8403 9450

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 728876
2nd Prize Rs.7000/- 41907
3rd Prize Rs.3500/-
17308 28102 39319 41434 52629
63138 63507 74135 85202 96709
4th Prize Rs.200/-
0890 3761 3815 4893 5589 5830 6477
6860 7757 7804
5th Prize Rs.100/-
0395 5522 6229 6577 8216 8328 8433
8891 9927 9936
6th Prize Rs.50/-
0276 1787 2814 3589 5283 7299 9083
0884 1879 2867 3632 5369 7640 9115
0889 2002 2875 3780 5376 7738 9533
1096 2021 2893 3828 5412 7791 9536
1161 2115 2957 3872 5658 7993 9633
1166 2216 3048 4110 5671 8133 9643
1199 2217 3101 4297 6001 8362 9791
1209 2218 3129 4608 6017 8518 9802
1336 2283 3283 4626 6029 8551 9840
1410 2294 3286 4635 6127 8641 9998
1439 2368 3298 4771 6162 8690
1490 2372 3314 5007 6258 8719
1633 2602 3416 5057 6843 8815
1638 2669 3428 5158 7099 8884
1656 2672 3457 5184 7121 9040

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 262292
2nd Prize Rs.7000/- 38967
3rd Prize Rs.3500/-
16639 27472 38212 49544 51854
62424 73269 84556 95281 95610
4th Prize Rs.200/-
0499 0745 0787 1882 2474 3266 5273
5650 9059 9233
5th Prize Rs.100/-
1242 2923 4462 4583 4630 5037 5781
6702 7363 7496
6th Prize Rs.50/-
0049 1484 3041 4092 5569 7406 8625
0123 1532 3190 4193 5575 7456 8738
0210 1557 3225 4237 5636 7468 8900
0278 1639 3284 4248 5668 7530 8957
0718 1767 3419 4272 6080 7549 9337
0728 1779 3518 4296 6299 7637 9441
0758 1928 3536 4328 6383 7650 9495
0783 2174 3545 4361 6561 7661 9576
0798 2461 3582 4402 6572 7675 9826
0833 2520 3683 4482 6809 7893 9930
1134 2710 3698 4666 6822 7973
1163 2790 3834 5059 6825 8359
1175 2794 3840 5140 7117 8387
1226 2803 3949 5363 7137 8496
1425 2934 3989 5379 7386 8519

# నాయీబ్రాహ్మణులకు త్వరలో ఎంఎల్‌సిగా అవకాశం

## ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీలకు నిజమైన న్యాయం వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాతే జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.నాయీ బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని నిలిపిన ఘనత ఆయనదేన్నారు.దేవాలయాల పాలకమండళ్ళలో వారికి అవకాశం కల్పించారన్నారు.త్వరలోనే వారికి చట్టసభల్లో అవకాశం దక్కుతుందన్నారు.నాయీ బ్రాహ్మణులకు అతి త్వరలో శాసనమండలిలో స్ధానం లభిస్తోందన్నారు.మంగళవారం నాయీ బ్రాహ్మణుల కృతజ్ఞతా సభలో సజ్జల మాట్లాడుతూ చంద్రబాబు హయంలో జరిగిందంతా నీచ రాజకీయమన్నారు.సీఎం జగన్ నిరంతరం బిసిల సంక్షేమం గురించే ఆలోచిస్తారన్నారు.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తెచ్చి అందరికి న్యాయం చేసారన్నారు. తరువాత వచ్చిన చంద్రబాబు ఆ పథకాలను నిర్వీర్యం చేసారన్నారు.మళ్ళీ వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఆ పథకాలన్ని అందుబాటులోకి వచ్చాయన్నారు.బీసీల కులాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసారన్నారు.సామాజికంగా వారికి తగిన గుర్తింపును కలిగించారన్నారు. ప్రభుత్వంలో బీసీలకే అత్యధిక మంత్రుల స్ధానాలు కల్పించారన్నారు.బీసీల వర్గాలను దృష్టిలో ఉంచుకునే సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.ఆలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు సముచిత స్ధానం కల్పించారన్నారు.వారి సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.ఈ సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణలు మాట్లాడుతూ బిసి డిక్లరేషన్‌ను ప్రకటించి, అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌దన్నారు.ఆయన బీసీల కోసం ఏ సంక్షేమ పథకాలను అమలు చేస్తానని ప్రకటించారో అవి చేసారన్నారు. కులవృత్తికారుల సంక్షేమానికి అండగా నిలిచన ఘనత జగన్‌దన్నారు. జగనన్న చేదోడు కింద ప్రతి ఏటా వృత్తికార్మికులు రూ.10వేలచొప్పున సాయం అందించడం, ఆలయాల్లో పని చేసే వారికి రూ.20వేల వేతనర ఇవ్వడం జరిగిందన్నారు.చంద్రబాబు బీసీల ద్రోహి అని వారన్నారు. బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు మాట్లాడారన్నారు.ఇప్పుడుబీసీలపై కపట ప్రేమను ఒలకబోయాలని ప్రయత్నిస్తున్నారన్నారు.ఆయనకు బీసీలంటే ఇప్పటికీ గౌరవంలేని స్థితి ఉందన్నారు.సీఎం జగన్ బీసీలకు ఉపముఖ్యమంత్రి పదవితో పాటు మంత్రివర్గంలో మెజార్టీ అవకాశం కల్పించారన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ బీసీలతో సహా అన్ని వర్గాల సంక్షేమానికి అమలుచేస్తున్న పథకాలుప్రజాదరణ పొందాయన్నారు. అర్హత పొంది లబ్దిపొందిన వారిని గుర్తించేందుకు నేరుగా గడప,గడపకు కార్యక్రమం ద్వారా మంత్రులను, ఎంఎల్ఎలను పంపుతున్న ఘనత సీఎంకే దక్కిందన్నారు.నిరంతరం ప్రజాభ్యున్నతి సీఎం జగన్ తపిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అనంతబాబు కేసును సిబిఐకి అప్పగించండి

### హైకోర్టులో హతుడి తరపు న్యాయవాది పిటిషన్

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ అనంత్‌బాబుపై హత్యకేసు విచారణ మంగళవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంలో ఈ కేసును సీబీఐకి అప్పగించాలని హతుడు సుబ్రహ్మణ్యం తరపు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్‌పై పిటిషన్ దాఖలు చేశారు.ఈ కేసులో తన విచారణ శాలను పరిశీలించినప్పుడు కేసును పక్కదోవ పట్టించేందుకు ప్రభుత్వం ప్రభావం చూపుతుందనే అభియోగాన్ని జడ శ్రావణ్‌కుమార్ చేసారు.జడ శ్రావణ్‌కు పిటిషన్‌కు ప్రభుత్వం కౌంటర్‌దాఖలు చేసింది. సీబీఐ విచారణకు ఇవ్వే అంశంలో తన వాదనలు వినాలంటూ ఎమ్మెల్సీ అనంత్‌బాబు ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసారు.తెలుపు అనంతబాబు తరఫున కేసులో వాదనలు వింటామని హైకోర్టు స్పష్టంచేసింది.ఎమ్మెల్సీ అనంతబాబు తన కారుడ్రైవర్ సుబ్రహ్మణ్యం నిర్మానుష్య ప్రాంతంలో హత్య చేసి, ఆకాన్ని ఆయనే కారులో తీసుకుని వచ్చి ఇంటి దగ్గర పారేసొని వారిని తన భార్య,కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకుపోలీసులు కేసు నమోదు చేసారు.ఈ కేసు విచారణ ప్రస్తుతం హైకోర్టులో జరుగుతోంది.




సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి

## మహిళా సంఘాల లావాదేవీలు పారదర్శకంగా ఉండాలి

### డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎడి జ్యోతి

**శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** సమాజంలో ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న మహిళా సంఘాల లావాదేవిలు,రుణ సదుపాయాలు పారదర్శకంగా ఉండాలని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎడి జ్యోతి అన్నారు. మంగళవారం తిరుపతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సారథ్యంలో మండలంలోని వైయస్ఆర్ క్రాంతిపథకం-స్త్రీశక్తి భవనంలో 11 మండలాలకు చెందిన ఎపియంలు,సిసిలు,విఓలకు లోకోస్ యాప్‌పై మూడు రోజుల శిక్షణా శిబిరానికి ఆమె ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మహిళా సంఘ సభ్యులకు దిశ నిర్దేశం చేసారు.మహిళా సంఘాల ఆర్థిక లావాదేవిలు ఇన్నాళ్ళు బుక్‌ల ద్వారా నిర్వహించారని అయితే రాబోవురోజుల్లో ఆర్థిక లావాదేవిలన్ని ఆన్‌లైన్ పద్ధతిలో మొబైల్ బుక్ కిపింగ్ యాప్ నందు నమోదు చేయటంలో దేశంలో మన రాష్ట్రం ఆదర్శంగా ఉన్నామని వివరించారు. ఈ మంచి పేరును ఇంకా విస్తృతపరచుకొని ప్రపంచ చరిత్రలో నిలవాలని పిలుపు నిచ్చారు.లోకోస్ యాప్ ద్వారా దేశం మొత్తం మీద ఒకేవిధానం అవలంభించటం జరుగుతుందన్నారు.దీనిని ప్రతి మండలం నుంచిశిక్షణకు హాజరైన ఇద్దరువిఓలు మీ మండలంలోని అందరు విఓఏలకు లోకోస్ యాప్ పై సమర్థవంతంగా శిక్షణ ఇచ్చి ఇందులో లావాదేవిలు నమోదు చేయటంలో మన జిల్లా దేశంలోనే మొదటిస్థానం నిలిచేలా చేయాలని సూచించారు.

**సబ్సీడీ స్కీంలు ఎక్కువ మందికి అందేటట్లు చూడాలి:** నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్దిదారులకు రక రకాల పథకాలు సబ్సీడీ స్కీములు అందజేస్తున్నారని వాటి మీద అవగాహన కలిగి ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసేందుకు అవగాహనకల్పించాలని జ్యోతి సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఐబిడిపిఎం మాధవి, చేయూత డిపివం వనజాక్షి, ఏరియా కో ఆర్డినేటర్ డాక్టర్ పి.డాంగేయాదవ్, ఎపియం మునెయ్య 11 మండలాల ఎపిఎంలు, సిసిలు, యస్‌సిసిసిలు విఓఏలు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని నిలదీయలేని స్థితిలో ఎంపిలు



## కాంగ్రెస్ నాయకుడు కెవిపి రామచంద్రరావు

### జగన్, చంద్రబాబు, పవన్ ఎందుకు తమ పార్టీలను బిజెపిలో విలీనం చేయడంలేదు

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పార్లమెంటు సభ్యులు ఒక అన్యాయాన్ని నిలదీయలేని స్దితిలో ఉండటాన్ని గమనించి తెలుగువాడిగా సిగ్గుపడుతున్నానని మాజీ ఎంపీ,కాంగ్రెస్ సీనియర నాయకుడు డాక్టర్ కెవిపి రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేసారు.జగన్,పవన్, చంద్రబాబులు ఎందుకు తమ,తమ పార్టీలను బీజేపీలోవ విలీనం చేయడం లేదో అర్దం కావడంలేదన్నారు.విజయవాడలో ఏపీపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అధ్యక్షతన జైభారత్ సత్యాగ్రహ్ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా విజయవాడలో కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి రాజకీయ దుస్దితి ఉంటుందని ఊహించలేదన్నారు.రాష్ట్రంలో ఎన్నికబుర్లు చెప్పినా వైకాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం,జనసేనలు బిజెపీ గూటి పక్షులన్నారు.అందుకే పార్లమెంటు ఉభయ సభల్లో 36మంది సభ్యుల బలం ఉన్న వైకాంగ్రెస్ పార్టీ,టీడీపీలు మోడీ,అమిత్‌షాల అప్రజాస్వామిక విధానాలపై నోరు మెదపని దుస్దితి ఉందన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనుకున్నారన్నారు.ఆయన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రులుగా,ఇతర పదవుల్లో ఉంటే ఆత్మసంతోషించదని,రాహుల్ ప్రధానిగా బాధ్యతలు చేపడితేనే ఆనందపడుతుందన్నారు.రాజ్యసభలో రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం పనిచేసానని గుర్తుకు చేసుకున్నారు.రాహుల్ పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాల్లో ఎలాంటి వివాదాలు ఇప్పటివరకు లేవన్నారు.రాహుల్‌పై ఇప్పుడు కక్షకు ప్రసంగంలో ఆదాని ఆస్తులమీద చేసిన వ్యాఖ్యలే కారణం అన్నారు.ఆదానీపై రాహుల్ ప్రసంగాలను తొలిగించడం చీకటి రోజుగా కెవిపి వ్యాఖ్యానించారు.మమత బెనర్జీ, స్టాలిన్, కేసీఆర్‌వంటి సీఎంలు తలుచుకుంటే ప్రధాని నరేంద్రమోడీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయగలరన్నారు.రాహుల్ సభ్యత్వాన్ని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## 27న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

### పారదర్శకత కోసం అభివృద్ధి కమిటీ నియామకం



అభివృద్ధి కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందిస్తున్న ఎంఎల్‌ఏ బియ్యపు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్నప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాల భూమి పూజలను వైష్ణవ ఆగమ సిద్దాంతం ప్రకారం ఈ నెల 27న నిర్వ హించుటకు నిర్ణయించినట్లు ఆలయాధికారి వికెసాగర్‌బాబు ప్రకటించారు. పురాతనమైన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం శిధిలమైంది. రాళ్ళు,కట్టడాలు కాలం చెల్లినట్లు గుర్తించిన దేవాదాయశాఖ స్థపతి కొత్త ఆలయంనిర్మించాలని సూచించారు.ఈ మేరకు రూ.4.కోట్లతో నిర్మించుటకు దేవస్థానం నిర్ణయించిందని వివరించారు.ఈ పనులకు సంబంధించి పలు వివాదాలు చోటు చేసుకోవటంతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి జీర్ణోద్దారణ పనులు పర్యవేక్షించుటకు ప్రత్యేకంగా అభివృద్ధి కమిటిని నియమించారు. ఈ కమిటి పరిపాలనా బాధ్యతలను ఆర్యవైశ్యులు,వ్యాపార రంగంలో నిష్ణాతులైన యువకులకు అప్పగించారు.

**వరదరాస్వామి అభివృద్ధి కమిటి ఇదే:** సోమవారం ప్రసన్న వరదరాజస్వామి ఆలయానికి నూతనంగా అభివృద్ధి కమిటిని నియమించారు.అభివృద్ధి కమిటి చైర్మెన్‌గా సుబ్బరామగుప్తా (అరుణామెడికల్స్ రాము) వైస్‌చైర్మెన్‌గా సురేంద్రబాబు అనే చిట్టి (హిందూస్థాన్ లివర్ లి.డీలర్) కమిటి సభ్యులుగా లీలా కుమార్, డిష్ ధర్మయ్య, కోళ్ళూరు జయ, ఇందిరా, మాతయ్య,కరుణాకర్, అంజూరు వెంకటేష్‌బాబు, బాలసుబ్రమణ్యం యాదవ్, దామోదర్‌రెడ్డిలను ఖరారు చేసినట్లు ఎంఎల్‌ఏ కార్యాలయం ప్రకటించింది.

# అట్టహాసంగా ఉగాది పురస్కారాలు

## తెలుగు, సంస్కృత అకాడెమీ ఆధ్వర్యంలో నిర్వహణ

### ఏడుగురు ప్రముఖులకు ప్రదానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్25, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమి నిర్వహించిన 2023 ఉగాది పురస్కారాల వేడుక అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖా మంత్రి తానేటి వనిత పాల్గొన్నారు. జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు, సంస్కృత అకాడమీ నిర్వ హిస్తున్న ఈ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకాడమీకి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యతిస్తున్నారని పేర్కొన్నారు. వెయ్యి రూపాయలు దాటిన వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చి వైద్యానికి అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వం చెల్లించే చట్టాని తీసుకొచ్చారని అన్నారు. ఇది ఎంతో ఆహ్వానించదగిన విషయమని రాష్ట్ర అభ్యున్నతికి సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా జరిగిన ఈ పురస్కారాల వేడుకకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. తెలుగు, సంస్కృత అకాడమీ చేపట్టిన కార్యక్రమాల నిర్వహణకు వర్సిటీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. వర్సిటీలోని తెలుగు, సంస్కృత విభాగాలను కూడా అకాడమీలో భాగస్వామలును చేయాలని కోరారు. అకాడమీ అధ్యక్షురాలు డా॥నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమికి చెందిన నిధులను సాధించుకోవడంలో అధికారుల కృషి అభినందనీయం అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డివిద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అన్నారు. వైద్యంలో ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు ఉత్తమసేవలు అందిస్తుందన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో ఇటువంటి ఎన్నో పురస్కార కార్యక్రమాలను నిర్వమించి వివిధ రంగాలలోని ప్రముఖులను సత్కరిస్తున్నామన్నారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. ఈ సమయంలో అకాడమీ కూడా శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందాలని అభిలషించారు. రానున్న రోజుల్లో సైన్స్‌పై అవగాహన కార్యక్రమాలను అకాడమి నుంచి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది ఏడు ప్రత్యేక రంగాలకు చెందిన ప్రముఖులను గుర్తించి, వారి సేవలను కొని యాడుతూ ఉగాది పుర స్కారాలు అందజేస్తున్నామన్నారు. అకాడమీ డైరెక్టర్ వి.రామ కృష్ణ మాట్లాడుతూ విజభన తర్వాత పూర్తి స్థాయిలో కార్యక లాపాలు ప్రారంభించి, పోటీ పరీక్షలకు, టెట్, బి.ఎడ్, డిగ్రీ విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను సకాలంలో ముద్రించి విడుదల చేస్తోందన్నారు. త్వరలో ఈ పుస్తకాలను ఆన్‌లైన్‌లో విక్రయించడం ప్రారంభిస్తామని తద్వారా మారు మూల ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు సైతం పుస్తకాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనంతరం పురస్కార గ్రహీతల సన్మానించి పురస్కారాలు అందజేశారు.



పురస్కార గ్రహీతలతో హోంమంత్రి తానేటి వనిత, లక్ష్మీపార్వతి, ఎఎన్‌యు విసి రాజశేఖర్

**పురస్కార గ్రహీతలు:** విద్యా,శాస్త్ర సాంకేతిక రంగం- పి.గోపీకృష్ణ, వైద్య రంగం- డా॥ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే, లలిత కళలు- పసుమర్తి పావని, జానపద, నాటకరంగం- కురటి సత్యంనాయుడు, వ్యవసాయ రంగం- వి.గోపీచంద్, సేవారంగం- మాదిరెడ్డి కొండారెడ్డి, ప్రత్యేక విభాగం (చిత్రకళ)- ఆర్.సుభాష్‌బాబు.



## 30నుంచి పద్మావతి పరిణయోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగాఆవిర్భవించారని, భూలోకంలోకి వచ్చిన తరువాత వేటాడుతూ నారాయణపురంలోని పద్మావతిని చూడటం,ఆమెను వరించడం వంటి ఘట్టాలు తెలియజేస్తూ ఏడుకొండలపై పద్మావతి పరిణయోత్సవాలను వైశాఖ మాసంలో నవమి,దశమి, ఏకాదశి ఘడియల్లో మూడురోజులు వైభవంగా జరిపిస్తారు. వైశాఖామాసంలో ఏప్రిల్ 30వతేదీ నుంచి మే 1వతేదీవరకు పద్మావతిపరిణయోత్సవాలు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికపై జరిపిస్తారు.తొలిరోజు స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఉద్యానవనంలోని కల్యాణవేదికకు చేరుకుంటారు. మలయప్పస్వామివారు గజవాహనంపై, అమ్మవార్లుపల్లకీలో, రెండవరోజు అశ్వవాహనంపై,మూడవ రోజు గరుడవాహనంపై కల్యాణానికి వేంచేస్తారు.ఇక్కడ ఆలయఅర్చకులు, అధికారులు స్వామి అమ్మవార్లకు ఎదుర్కోలు,పూలబంతులాటలు, కల్యాణ ఘట్టం, ప్రసాద నివేదన చేస్తారు.అనంతరం అక్కడనుంచి తిరిగిస్వామివారు ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా మూడరోజులు ఆలయంలో ఆర్జిత సేవలు రద్దుచేశారు.

# జగన్ జైత్రయాత్రను ఎవరూ అడ్డుకోలేరు

## వైఎస్సార్సీ ఎంపి గోరంట్ల మాధవ్

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమపథకాలు అందుతున్నాయని, గత నాలుగేళ్ళలో ఈ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని వైసిపి ఎంపి గోరంట్ల మాధవ్ తెలిపారు.రాష్ట్రంలో ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులు లోకేష్ పాదయాత్రచేసినా, చంద్రబాబు బస్సుయాత్ర చేసినా సిఎం జగన్ జైత్రయాత్రను ఎవరూ అడ్డుకోలేరన్నారు. అవినీతికి కేరాఫ్ చంద్రబాబు అని, 2024 తరువాత టిడిపి ఉండదన్నారు. టిడిపిలో లోకేష్ ఎక్స్‌ట్రా ప్లేయర్‌అని, సర్పంచ్‌గా కూడా గెలవకుండానే మంత్రి అయ్యాడని విమర్శించారు.2019లోనే జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు దీవించారని, 151 సీట్లిచ్చి తమ నాయకుడుగా గెలిపించారన్నారు. మళ్ళీ చరిత్ర తిరిగరాస్తామన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఎంపి గోరంట్ల మాధవ్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## అక్షయక్షేత్రానికి యేటా రూ.15లక్షలు టిటిడి ఆర్థిక సహాయం

### మానసిక వికలాంగులు, ప్రత్యేక అవసరాలున్నవారికి మెరుగైన సేవలు

**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తరపున తిరుపతికి సమీపంలోని రేణిగుంటలో ఉన్న అక్షయక్షేత్రం మానసిక వికలాంగుల,ప్రత్యేక అవసరాలున్న పునరావాస కేంద్రానికి 15లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం పునరుద్దరించేందుకు కృషి చేస్తామని టిటిడి జెఇఓ సదాభార్గవి తెలిపారు. రేణిగుంట వద్ద ఉన్న అక్షయక్షేత్రానికి టిటిడి తమవంతు సహాయంగా ఏటా 15లక్షలు ఆర్థికంగా ఆదుకునేది. కరోనా ప్రబలినప్పటి నుంచి ఈ సహాయాన్ని ఆపివేసింది. మళ్ళీ ఈ క్షేత్రంలో పరిస్థితులను పరిశీలించి టిటిడి ఇఒకు నివేదిక అందిస్తామని, ఆర్థిక సహాయం పునరుద్దరణకు సంబంధించి ఇఒ నిర్ణయం తీసుకుంటారని వివరించారు. రామచంద్రాపురం మండలంలోని దుర్గసముద్రం, రేణిగుంటలో ఉన్న అక్షయక్షేత్రాల మానసిక వికలాంగుల పునరావాసకేంద్రం, ప్రత్యేక అవసరాలు కల వారి సేవా కేంద్రాలను మంగళవారం టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, బాలమందిరం ఎఇఒ అమ్ములుతో కలసి జెఇఒ సదాభార్గవి సందర్శించారు. సేవలు పొందుతున్న వారిని చూశారు. కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తిరుమల,తిరుపతిలోని మానసిక వికలాంగులు, ప్రత్యేక అవసరాలున్నవారిని ఈ కేంద్రాలకు తరలించి అవసరమైన సాయం అందిస్తున్నామన్నారు.

# 28,29న తిరుమలకు రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రాల సందర్శనతోబాటు తిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ఛాన్సెలర్ హోదాలో హాజరుకావడానికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్‌నజీర్ తొలి సారిగా 27వ తేదీ సాయంత్రం తిరుపతికి చేరుకుంటారు. 28,29తేదీల్లో రెండురోజులు తిరుపతి, తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగే స్నాతకోత్సవంలో పాల్గొని గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేస్తారు. 27వతేదీ మధ్యాహ్నం 3గంటలకు కడప జిల్లా ఒంటిమిట్ట టిటిడి గెస్టుహౌస్‌నుంచి రోడ్డు మార్గంలో 5గంటలకు తిరుపతికి చేరుకుంటారు. 28వతేదీ ఉదయం తిరుపతి పద్మావతి అతిధిగృహం నుంచి మహతి ఆడిటోరియంకు వెళతారు. స్నాతకోత్సవం అనంతరం మధ్యాహ్నం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. సాయంత్రం 4.30గంటలకు తిరుపతి నుంచి తిరుమలకు విచ్చేస్తారు. రాత్రికి తిరుమలలో బసచేయనున్న గవర్నర్ జస్టిస్ నజీర్ 29వతేదీ ఉదయం 7గంటలకు ఆలయం వద్దకు చేరుకుని శ్రీవేంకటేశ్వరుని దర్శించుకుంటారు. తిరిగి పద్మావతి అతిధిగృహం చేరుకుని అల్పాహారం స్వీకరించి రోడ్డు మార్గంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకుని ఉదయం 10.25గంటలకు విజయవాడకు బయలుదేరి వెళతారు. రాష్ట్రగవర్నర్ తొలిసారి తిరుపతి, తిరుమల పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం, టిటిడి అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.



## వెంకన్న బ్రహ్మోత్సవాల తరహాలో

## తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర

**తిరుపతి,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అంగరంగవైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాల తరహాలో స్వామివారి చెల్లెలు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలను (వారంరోజులు)జరిపించేందుకు తిరుపతి నగరం సిద్ధమైంది. ఇందుకు స్వయంగా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలక మేయర్ డాక్టర్ ఆర్.శిరీష,ఉపమేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి, కమిషనర్ హరిత స్వయంగా అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు. మహా కుంబాభిషేకం పనులు, జాతర ఉత్సవాలు జరిపించేందుకు కార్యాచరణ సిద్ధంచేశారు. అమ్మవారి జాతర, మహాకుంబాభిషేక ఉత్సవాలకు సంబంధించి మంగళవారం గంగజాతర పోస్టర్లు ఆవిష్కరించారు. రాయలసీమ జిల్లాల్లోనే తిరుపతి తాతయ్యగుంట గంగమ్మజాతరను ఎంతో వేడుకగా జరిపించేందుకు తిరుపతి వాసులు కదలిరావాలని, భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గత ఏడాది గంగమ్మజాతరను ప్రత్యేకంగా నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ ఏడాది రాష్ట్రప్రభుత్వం కూడా రాష్ట్రపండుగగా నిర్వహించేందుకు సమాయత్తమైంది. సహకారం అందించింది. తిరుపతి నగరానికి ముందుగానే జాతర కళ సంతరించుకుంది.

# హృదయనేత్రంతో వెంకన్న దర్శనం

## టిటిడి ఏర్పాట్లపై అంధులు,దివ్యాంగులు ఆనందం



**తిరుమల,ఏప్రిల్ 25ప్రభాతవార్తప్రతినిధి:** చూపులేకపోయినా మనోకాంక్షతో పవిత్ర హృదయ నేత్రాలతో ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించుకున్నారు 160మంది అంధులు. అంతేగాక వివిధ రకాలుగా దివ్యాంగులుగా ఉన్న వాళ్ళు తమలోని లోపాన్ని మరచిపోయి ఏకంగా ఆలయంలోనికి చేరుకుని తిరుమలేశుని వీక్షించారు. మంగళవారం ఉదయం చెన్నై స్థానిక ఆలయ సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి సహకారంతో రాజస్థాన్ యూత్ అసోసియేషన్ , చెన్నై ఫుడ్‌బ్యాంకు ఆధ్వర్యంలో 1008మంది అనాధలు, అంధులు,దివ్యాంగులు తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించు కున్నారు.వీరిలో 160మంది అంధులు,100మంది దివ్యాంగులు, 108 మంది వృద్ధులు, 50మంది మానసిక వికలాంగులు,అనాధలు ఉన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచనలతో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం ,విజిఒ బాలిరెడ్డి స్వామివారి దర్శనం చేయించి సకలసౌకర్యాలు కల్పించారు. వీరిలోఎక్కువమంది మొదటిసారిగా ఏడుకొండలస్వామిని దర్శించుకునిపులకించారు. చక్కటిదర్శనం కల్పించినందుకు టిటిడికి కృతజ్ఞతలు తెలిపారు.

## పొగాకు చెక్కుల లారీ బోల్తా: ఆరుగురికి గాయాలు

**అద్దంకి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** అద్దంకి మండలంలోని శ్రీనివాసనగర్ సమీపంలో మంగళవారం తెల్లవారజామున జరిగిన ప్రమాదంలో 6గురు రైతులకు గాయాలయ్యాయి. అందిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా బోల్లాపల్లి మండలం కనమలచెరువు గ్రామానికి చెందిన 6గురు రైతులు పొగాకు చెక్కులను వేసుకొని అద్దంకి వైపు వస్తుండగా నార్కెట్ పల్లి - మేదరమెట్ల రహదారిపై అద్దంకి మండలంలోని శ్రీనివాసనగర్ వద్ద వాహన టైరు పంచరైయి అదుపు తప్పి డివైండర్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో వాహనం రోడ్డుపై అడ్డంగా పడిపోయి ఆరుగురికి గాయాలు అయ్యాయి. వీరిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగ, మరో ఐదుగురికి కూడ గాయాలయ్యాయి. 108 వాహనంలో క్షతగాత్రులను అద్దంకి వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం పల్నాడు జిల్లా నరసరావు పేటలోని ఒక ప్రవేటు వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారిలో కుంభా చినపోలయ్య, కొండమీద అంజయ్య, మర్రి చెంచయ్య, కంభంపాటి మోషే, వున్నారు. మరో ఇరువురు రైతుల పేర్లు తెలియాల్సి వుంది.

# కోటి కుటుంబాలను కలిసిన గృహసారధులు



**ద్వారకా తిరుమల - ప్రభాతవార్త :** గతంలో రాజకీయాలు ఓ లెక్క. ఇప్పటి రాజకీయాలు ఓలెక్క. ఎమ్మెల్యే గానీ, ఎంపిపి గానీ ఎన్నికయ్యాక ప్రజలను కలవాలంటే బహుశా మళ్లీ ఏదో ఓ ఎన్నికలు రావాల్సిందే కానీ ఇప్పటి పరిస్థితివేరు. నిత్యం ఏదోఒక కార్యక్రమంతో మంత్రైనా శాసన సభ్యుడైనా ప్రజల ముంగిట ఉండాల్సిందే. ఇంతవరకు మా నమ్మకం జగనన్నే కార్యక్రమంలో భాగం గా 15 రోజుల్లో కోటి కుటుంబాలను కలవడం జరిగిందని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ద్వారకా తిరుమలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలోని మంగళవారం బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీలో రైతు భరోసా కార్యక్రమం నారాయణపురం గ్రామ పంచాయితీలో సచివాలయ భవనం, గొల్లపాడులో మినరల్ వాటర్ ప్లాంట్ పనులకు ఆయన ప్రారంభోత్సవాలు జరిపారు. కొన్ని పనులకు పునాదిరాయి వేసారు. రాష్ట్రంలో ఇంతవరకు 79 లక్షల మంది జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విధానాలు సంక్షేమ కార్యక్రమాలపై సంతృప్తి వక్తంచేస్తూ మిస్డ్‌కాల్స్ చేసారన్నారు. వాలంటీర్లు గృహసారధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరైనా సరే ప్రజలను కలిసి ఈ కార్యక్రమం కింద వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు.


వార్త

ప్రతి వ్యక్తి కన్నీటిని తుడవటమే ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమం.
-వివేకానంద

# మాటలు కాదు.. చేతలు కావాలి!

'ఇందుగలడందులేడని సందేహం వలదు చక్రి... సర్వోపగతుండెందెందు వెతికి చూసినా అందెందే గలడు'..అన్నట్టు సర్వాంతర్యామిగా ఉన్నాడో లేదో కానీ అవినీతి మాత్రం సర్వత్రా వ్యాపించింది, వ్యాపిస్తున్నది. దేశ వ్యాప్తంగా తెలుగురాష్ట్రాలతోసహా అనేకరాష్ట్రాలు పోటీపడి అభివృద్ధి కార్యక్రమాలవైపు నడుస్తూ లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ అభివృద్ధివైపు ముందుకు అడుగులు వేస్తున్న తరుణంలో అవినీతి కూడా అంతకు రెట్టింపుస్థాయిలో పెరుగుతున్నదేమోననే అనుమానం కలుగుతున్నది. దేశవ్యాప్తంగా పురోగాభివృద్ధికి పేద, బలహీనవర్గాల అభ్యున్నతికి ఇప్పటివరకు ప్రభుత్వాలు వెచ్చించిన లక్షలాది కోట్ల రూపాయల్లో దళారులు, అవినీతిపరులైన కొందరు అధికారులు, మరికొందరు రాజకీయనేతల ఖాతాల్లోకి చేరుకున్నాయని తెలుసుకోవచ్చు. అవినీతి భరతం పడతాం, ఉక్కుపాదంతో అణచివేస్తాం, కూకటివేళ్లతో పెకిలించేస్తామని పాలకులు ఎంతఅరుస్తున్నా మాటలు తప్ప చేతలు లేవని, చేతకానితనాన్ని చాటి చెబుతూ అవినీతి ప్రబలిపోతున్నది. అప్పు తెచ్చుకుంటున్న లక్షలాది కోట్ల రూపాయలతోపాటు ప్రజల నుండి పన్నుల రూపేణ వసూలు చేస్తున్న ధనరాశులు సైతం ఏమేరకు ప్రజలకు ఉపయోగపడుతున్నాయోనన్నది భేతాళప్రశ్నగా మిగిలిపోతున్నది. అవినీతి విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని నాయకులు పదేపదే హెచ్చరిస్తూనే ఉంటారు. మాటలలైతే కోటలు దాటుతున్నాయి. పరిస్థితుల్లో అంతగా మార్పులు కన్పించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో అయితే అవినీతి ఊహించని స్థాయిలో పెరిగిపోతున్నది. అసలు కష్టపడకుండా విలాసవంత జీవనం లక్ష్యంగా దురాశ ఇటీవల విపరీతంగా పెరిగిపోవడం కూడా ఇందుకు కారణమవుతున్నది. ముఖ్యంగా కొందరు రాజకీయ నాయకుల్లోనూ, మరికొందరు అధికారుల్లోనూ ఇది మితిమీరడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన కీలక పదవుల్లో ఉన్న కొందరు అధికారులు, మరికొందరు రాజకీయ నాయకులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవ మర్యాదల గూర్చి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. రాబోయే ఎన్నికల కోసం రాజకీయ నాయకులు తపన పడుతుంటే వచ్చే ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారో, తమకు అనుకూలమైన వాతావరణంగా ఉండే పోస్టింగులు వస్తాయోలేదోనని ఆలోచనలో కొందరు అధికారులు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సిద్ధాంతంతో రెండు చేతుల ఆర్జనకు దిగుతున్నారు. ఇలాంటి ఆలోచనే వారికి అడ్డమైన గడ్డి తినేందుకు ప్రోత్సహిస్తున్నాయి. దిగజారుతున్న మానవతా విలువలు, పరిస్థితుల పట్ల నిజాయితీపరులైన అధికారుల ఆవేదన మౌనరోదనగా మిగిలిపోతున్నది. నిఘా విభాగాలతోపాటు అవినీతిని నిరోధించేందుకు ఎన్ని శాఖలను ఏర్పాటు చేసినా అక్కడ కూడా నిజాయితీ, సమర్థత, అంకిత భావంతో పనిచేయగలిగిన అధికారులు కరవైపోతున్నారనే మోనవిస్తున్నది. అధికార పార్టీ నేతల పెదవుల కదలికలను బట్టే వారు పనిచేస్తున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. కీలకపదవుల్లో ఉన్న కొందరు అధికారుల అక్రమార్జనపై ప్రాథమిక దర్యాప్తు జరిపి ఆధారాలు లభించినా మరింత ముందుకు వెళ్లేందుకు అనుమతులు అంత సులభంగా రావడం లేదు. ఇలాంటి ప్రభుత్వ చర్యలు అవినీతిపరుల మనోధైర్యాన్ని మరింతగా పెంచుతున్నాయి. ఇందుకు రాజకీయనాయకులు కూడా కొంత కారణం కావొచ్చు. తమ ఉనికిని కాపాడుకునేందుకు రాబోయే ఎన్నికల్లో అవసరమైన ఖర్చుల కోసం అవినీతిపరులైన కొందరు అధికారులను కొందరు రాజకీయ నాయకులు లాభసాటిగా ఉండే పదవుల్లో నియమించుకొని కాపాడుకుంటున్నారు. ఇటీవల రాజకీయ నాయకుల మధ్య కూడా అవినీతి ఆరోపణలు పరాకాష్టకు చేరుకున్నాయని చెప్పొచ్చు. అయినా రాజకీయ నాయకుల అండదండలు కోని ఈ అవినీతి అధికారులు బరితెగించిపోతున్నారు. రాజకీయ నాయకులపైనా ఆరోపణలు వస్తే రుజువు చేయండి, ఉన్న పదవులకు రాజీనామా చేస్తాం, రాజకీయ సన్యాసం చేస్తామంటున్నారు. కానీ అవినీతి రకరకాలుగా ఉంది. అందులో ఒక రకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఈ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత,ప్రస్తుత స్థితిగతులను బట్టి వదరుల తాపాతలను బట్టి ఎవరికి వారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకానీ ఫొటోలతోనో, సాక్ష్యాలతోనో రుజువు చేయడం సాధ్యమయ్యే పనికాదు. ముడుపులు ఇచ్చిన వారు తాము ఇచ్చినట్లు, తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి అధికారులు కొంత కష్టపడాల్సి వస్తుంది. కానీ మరొక రకం అవినీతి ప్రజలందరి ముందు విశ్వరూపం ధరించి నాట్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఏదిఏమైనా అప్పులతోపాటు పాలకులు ఒప్పి అప్పులు తెచ్చుకుంటున్న లక్షలాది కోట్ల రూపాయలు వడ్డీతోసహా భవిష్యత్తులో ప్రజలే చెల్లించాల్సి ఉంటుంది. అప్పులు తెచ్చుకుంటున్న ఈ నిధులు, ప్రజల ముక్కుపిండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న డబ్బు దుర్వినియోగం అయితే భావితరాలు క్షమించవనే విషయం గుర్తుంచుకోవాలి.

> చారిత్రాత్మక, విప్లవాత్మక సంఘటనలు ఏవీ రాతల వల్ల సంభవించలేదు. నోటి మాట ద్వారానే అవి సాధ్యం.



హిట్లర్

> ఎల్లప్పుడూ ప్రశాంతత లభించాలంటే అన్నివేళలా మనస్సును అదుపులో పెట్టాలి.



బార్టదోస్ అడ్వకేట్

# అమెరికా, చైనా మధ్య నలిగిపోతున్న పేద దేశాలు!

**నూతన సాంకేతికతను అందుకోలేని దేశాలు వెనుకబడి పేదరికంలో మగ్గుతున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా వాటిని ఆదుకోవాలి. చైనా క్రోని కేపిటలిస్టు పెట్టుబడులతో విస్తరణ విధానాన్ని అవలబించుతూ పేద దేశాలను దోచుకుంటుంది. చైనాపై నియంత్రణ లేకుండాపోయింది. రష్యా యుద్ధానికి దిగడంవల్ల ఎగుమతులు ఆగిపోయి పేదలు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇందుకు పరిష్కారం తృతీయ ప్రపంచ దేశాలు పర్యావరణ సమతౌల్యతను చాటుకొంటూ ఉత్పత్తులను పెంచుకొని కొరతలను తీర్చుకోవలసిన అవశ్యకత ఉంది. జి-20, జి-5 దేశాలు కూడా ఆహారోత్పత్తులను పేద దేశాలకు ఎగుమతిచేసి ఆదుకోవాలి. డ్రగ్ మాఫియా, ఆయుధ మాఫియాలను అంతర్జాతీయంగా కంట్రోల్‌చేసి పేద దేశాలను ఆదుకోవాలి. అందుకు ఐక్యరాజ్యసమితిని అమెరికా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది.**

**డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్**

ప్రపంచ దేశాలు బహుళత్వం పరిధిలో నడుస్తున్నాయి. ఒకవైపు ఏకైక అగ్రరాజ్యం, మరోపక్క ఐక్యరాజ్య సమితి, ఇంకొకపక్క రష్యా,చైనాలు, తృతీయ పేద దేశాలు బహుళత్వం పరిధిలో నడుస్తున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా ప్రపంచ దేశాలను అదుపు చేయలేకపోతుంది. దానితో ప్రపంచ దేశాలను ముఖ్యంగా పేద దేశాలను ఆదుకొనే వారులేకుండా పోయారు. దీంతో కొన్ని దేశాలు తమ ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి ఆర్థిక, ప్రాజెక్టుల రూపంలో సహాయాన్ని అందించేందుకు ముందుకొస్తున్నాయి. అదే సమయంలో మొత్తం ప్రపంచ దేశాలను కొవిడ్ -19 ఆవహించడంతో కోట్లాది మంది జనం 2020 నుంచి2022 వరకు ప్రాణాలుకోల్పోయారు. అనంతరం ఆయా దేశాలు పలు కొరతలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో చైనా దాదాపు 15 ఆఫ్రికా,ఆసియా దేశాలకు ఆర్థిక సహాయం అందించింది. ప్రస్తుతం కూడా అందిస్తున్నది.ఐదు సంవత్సరాల తర్వాత చైనా తన అప్పులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తుంది. పేద దేశాలు తీసుకొన్న అప్పులు చెల్లించలేని నిస్సహాయక స్థితిలో ఉన్న దేశంలో భూమిని, ఆయా ప్రాంతాలను చైనా సహాయానికి బదులుగా ఆక్రమించుకొంటుంది. అలాంటి దేశాలలో ఆఫ్రికాలో కెన్యా, రువాండ, ఇతియోపియా లాంటి దేశాలు, ఆసియాలో శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, బర్మా లాంటి దేశాలలో చైనా తిష్టవేసి తమ యుద్ధ స్థావరాలను ఏర్పచటం, శిక్షణ పేరుతో చైనా శిబిరాలను నెలకొల్పడం చేస్తూ పేద దేశాలను పట్టిపీడిస్తుంది. గతంలో వలసవాదం, ప్రచ్ఛన్న యుద్ధాలు, ఆర్థికదోపిడీకి పాల్పడిన దేశాలు ఇప్పుడు చైనా క్రోనికేపిటలిజం విస్తరణ వాదానికి బలవుతున్నాయి.అమెరికా కూడా తన ఆధీనంలో ఉన్న దేశాలను పెంచి పోషించవలసింది పోయి ఆయా దేశాలను మధ్యలో వదిలేసి తనపని తాను చేసుకొంటూపోతున్నది. ఏకైక అగ్రరాజ్యం తృతీయ ప్రపంచ దేశాలను పోషించే స్థితిలో లేదు. అందుకే అఫ్ఘానిస్థాన్ నుండి అమెరికా వైదొలగింది. హాంకాంగ్ నుండి మధ్య ఆఫ్రికా దేశాల నుండి వైదొలగి ఆదేశాలను కష్టాలకడలిలో వదలి వేసింది.దానితో నియో-రిచ్ దేశాలు చేసే ఉగ్రవాదాన్ని, స్మగ్లింగ్‌ను, ఆయుధాల అమ్మకాలను ఆపలేకపోతూ వాటి మానాన వాటిని వదలివేయడంతో ఉగ్రవాద సంస్థల పరిపాలనలోకి అఫ్ఘానిస్థాన్ జారుకుంది. పాకిస్థాన్ దేశం డెన్ ఆఫ్ టెర్రరిజమ్‌గా మారి అన్నీ ఉగ్రవాద సంస్థలకుకేంద్రంగా మారింది. ఆఫ్రికా దేశాలలో ఉగ్రవాద వ్యవస్థలు ఐఎస్ఐఎస్‌ఐలు రాజ్యమేలుతూ పీడించి వేస్తున్నాయి. మయన్మార్ వంటి దేశంలో చైనా మిలటరీ నియంత పాలన సాగిస్తూ సూకీని ప్రజాస్వామ్యయుత ప్రభుత్వాన్ని స్థాపించకుండా గత దశాబ్దకాలం పాటు నిరోధిస్తుంది. మారిషస్ లాంటి బలహీన దేశాలలోను, వియత్నాం లాంటి అమెరికా దెబ్బతిన్న దేశాలలో చైనా పెట్టుబడులు పెట్టి ప్రాబల్యాన్ని పెంచుకొంటుంది. చివరకు చైనా, రష్యాలు సౌదీ అరేబియా, ఇరాన్ లాంటి దేశాలకు ఆర్థిక, ఆయుధాల తయారీకి పెట్టుబడులు పెట్టి అదుపు చేస్తున్నాయి. అదే రీతిలో రష్యా తన ఆయుధ ఆధిక్య ప్రాబల్యంతో ఆయిల్ ఉత్పత్తిచేసే రష్యా ఫెడరేషన్ దేశాలను అదుపు చేయడానికి యుద్ధాలు చేసింది, చేస్తుంది. మరోవైపు అమెరికా బహుళత్వం పేరుతో ఉత్తర అట్లాంటిక్ దేశాలను కూడగట్టి తన ఆధిక్యతను చూపిస్తుంది. మరోవైపు ఇజ్రాయిలు అమెరికా మద్దతుతో సిరియా, లెబనాన్, ఈజిప్టుల మీద దాడులు చేస్తూ ఇజ్రాయిల్ తన సాంకేతికను చాటుకొంటూ ఇజ్రాయిల్ క్రైస్తవ, ఇస్లాంమత కేంద్రంగా నున్న జెరూసలేమ్ ఆధిపత్యం కొరకు ప్రయత్నిస్తుంది. ఈ నేపథ్యంలో అమెరికా ఏకైక రాజ్యాంగా కొనసాగుతున్న మరో దేశాన్ని రెండో అగ్రరాజ్యంగా ఎదగనీయడం లేదు. అమెరికా ఆధిపత్యాన్ని చైనా అదుపు చేస్తూ రెండో అగ్రరాజ్యంగా ఎదిగేందుకు ప్రయత్నం చేస్తున్నది. ప్రపంచ దేశాల మధ్యశక్తి సమతౌల్యం ఏ ఒకవర్గ దేశాల చేతుల్లో లేకుండా బహుళత్వంతో నడుస్తుంది. ఈస్థితి వలన పేద తృతీయ ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందులు, ఇరుకులను ఎదుర్కొంటున్నాయి.



వాటిలో అధిక ధరలు, ద్రవ్యోల్బణం, ఆయిల్ సరఫరా కొరత, ఆహారపదార్థాల కొరత, నిరుద్యోగిత, తలసరి ఆదాయం తరుగుదల, క్రోనికేపిటలిస్టు టెండెన్సీ, ఆయుధ పరికరాలు, స్మగ్లింగ్, సాంకేతికతలోపాలను ఎదుర్కొంటున్నాయి. ఇవి అన్నీ కూడా రష్యా, ఉక్రెయిన్‌పై గత సంవత్సర కాల యుద్ధం సాగించుట, అమెరికా, రష్యాపై ఆర్థిక ఆంక్షలు విధించి అష్ట దిగ్బంధనం చేయడంతో తృతీయ ప్రపంచ దేశాలు కష్టాలను ఎదుర్కొంటున్నాయి. అమెరికా, రష్యాతో ఉక్రెయిన్ పేరుతో యుద్ధం చేయడం వలన ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం రాకుండా ఆపగలిగింది. ఎప్పుడైతే ఐక్యరాజ్యసమితి అమెరికా ఆధీనం నుండి సడలిపోయిందో 31 దేశాల కూటమిని బలపరిచి అమెరికా తనకు రక్షణకవచంగా చేసుకొంటుంది. రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధం వలన ఆయుధపరంగా న్యూక్లియర్ ఆయుధాలు వాడుతానని పుతిన్ బెదిరిస్తున్నాడు.రష్యా చివరకు చైనాపై ఆయుధ దిగుమతుల కోసం ఆధారపడవలసి వచ్చింది. మరోవైపు ఉత్తర కొరియా న్యూక్లియర్ బాంబును ఉపయోగిస్తానని బెదిరిస్తుంది. తైవాన్ అమెరికా రక్షణలో కొనసాగుతుంటే తైవాన్‌ను ఆక్రమించుకోవాలని సైనిక విన్యాసాలు చేస్తుంది చైనా. తృతీయ ప్రపంచ దేశాలలో నిరుద్యోగం రోజురోజుకు అధికమవుతుంది. మైగ్రేషన్‌లు జోరుగా సాగుతున్నాయి. అదే విధంగా ఆహార కొరతతో అధిక జనాభా ఆకలి చావులను ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలో ఆకలి చావులు అధికంగా ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు తృతీయ ప్రపంచ దేశాలలోని వనరులను కొల్లగొట్టి వాటిని వదిలివేయడంతో ఆదేశాలను ఆదుకొనేవారు కరవైనారు. దానితో తృతీయ ప్రపంచ దేశాలలో ప్రజలు పాలకులపై తిరుగుబాటు చేస్తూ తమ కడుపు మంటను చల్లార్చుకుంటున్నారు. అగ్రరాజ్యమైన అమెరికా పేద దేశాల నుండి వనరులు వాడుకొని సహాయం అందించేది కానీ అధ్యక్షుడు ట్రంప్ కాలంలో చాలా దేశాల నుండి తన సైన్యాన్ని ఉపసంహరించుకోవడంతో అక్కడ పాలనాపరమైన సమస్యలు తీర్చేవారు లేరు. రష్యా అగ్రరాజ్యహోదా కోల్పోయిన అనంతరం ఇతర తృతీయ ప్రపంచదేశాలకు సహాయాన్ని అందించడం లేదు. దానితో పేద దేశాలు ఆయిల్ కొరతను ఎదుర్కొంటూ దిగుమతులకు తగిన విదేశీ మారకద్రవ్యం లేక ఎన్నో విధాలుగా ఇబ్బందులు పడుతున్నాయి. అగ్రరాజ్య సేనలను భరించలేక వాటిని ఆశ్రయించడం వదలుకున్నాయి. ఇలాంటి గడ్డు స్థితి డబ్ల్యూహెచ్‌ఓ, ఎఫ్ఎఓలు సహాయానికి ముందుకు వచ్చినా వాటికి నిధులు కొరత ఏర్పడడంతో ఏమీ చేయలేకపోతున్నాయి. నేడు పెద్ద రాజ్యాల మధ్య పోటీతత్వం కొరవడి ఆ దేశాలు పేద దేశాలకు సహాయాన్ని అందించడానికి వెనుకాడుతున్నాయి. ఇలాంటి బహుళత్వం గల ప్రపంచంలో తృతీయ ప్రపంచదేశాల స్థితి అగమ్యగోచరంగాఉంది. నూతన సాంకేతికతను అందుకోలేని దేశాలు వెనుకబడి పేదరికంలో మగ్గుతున్నాయి. ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా వాటిని ఆదుకోవాలి. చైనా క్రోనికేపిటలిస్టు పెట్టుబడులతో విస్తరణ విధానాన్ని అవలబించుతూ పేద దేశాలను దోచుకుంటుంది. చైనాపై నియంత్రణ లేకుండాపోయింది. రష్యా యుద్ధానికి దిగడం వల్ల ఎగుమతులు ఆగిపోయి పేదలు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇందుకు పరిష్కారం తృతీయ ప్రపంచ దేశాలు పర్యావరణ సమతౌల్యతను చాటుకొంటూ ఉత్పత్తులను పెంచుకొని కొరతలను తీర్చుకోవలసిన అవశ్యకత ఉంది. జి-20, జి-5 దేశాలు కూడా ఆహారోత్పత్తులను పేద దేశాలకు ఎగుమతి చేసి ఆదుకోవాలి. డ్రగ్ మాఫియా, ఆయుధ మాఫియాలను అంతర్జాతీయంగా కంట్రోల్ చేసి పేద దేశాలను ఆదుకోవాలి. అందుకు ఐక్యరాజ్యసమితిని అమెరికా ప్రోత్సహించవలసిన అవసరంఉంది.ఏదిఏమైనా తృతీయ పేదల దేశాలను సంక్షోభం నుండి బయటపడవేయాలి. ●

# జనావాసాల్లో సెల్‌టవర్లు అత్యంత ప్రమాదకరమా?

**బి. మధుసూదన్‌రెడ్డి**

శాస్త్ర సాంకేతిక ప్రగతి రథయాత్రలో నవ్య మానవుడు డిజిటల్ వలలో చిక్కి ఆధునిక జీవనశైలిలో మునిగి తేలుగుతున్నాడు. చరవాణి శరీరంలో మరో భాగమైంది. మొబైల్ లేకుండా క్షణమైనా గడవని దుస్థితికి చేరుకున్నాడు ఆధునిక నరుడు. సెల్‌ఫోన్ల వాడకం గ్రామీణ భారతావనికి కూడా పాకడంతో జనావాసాల నడుమ సెల్ టవర్లు వెలవడం సర్వ సాధారణమైంది. ఇండియాలో వాడబడే 1.2 బిలియన్ మొబైల్ వాడే వారు (ప్రపంచవ్యాప్తంగా 7.26 బిలియన్) 7.73 లక్షల మొబైల్ టవర్స్, 23.7 లక్షల బేస్ స్టేషన్లు ఉన్నట్లు అంచనా వేశారు. మొబైల్ వాడకం విపరీతంగా పెరగడంతో మరో లక్ష టవర్లు రాబోయే రోజుల్లో రానున్నాయని తేల్చారు. రేడియేషన్‌లలో ఎక్స్-రే లాంటి అయనైజింగ్ వికిరణాలే కాకుండా సెల్‌టవర్స్ విడుదల చేసే రేడియో తరంగాలు లాంటి నాన్-అయొనైజింగ్ వికిరణాలు కూడా ఉంటాయి. సమీపాల్లో నివసించే ప్రజలకు సెల్ టవర్లు ప్రమాదకరంగా మారుతున్నాయని హెచ్చరిస్తున్నారు. పిల్లలు, పెద్దల శరీరాలకు సెల్‌టవర్ వికిరణాలు ప్రమాదమని, కణజాలంపై దుష్ప్రభావ కారణం అవుతున్నాయని తేలింది. సెల్‌టవర్ విడుదల చేసే రేడియేషన్ అధికంగా సోకిన ప్రజలకు పలు అనారోగ్యాలతోపాటు గ్లియోమా (నాళపు జీవకణాల కంతి) వ్యాధితో మెదడు కేన్సర్ కూడా వచ్చే అవకాశం అధికమని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్యసంస్థ పరిశోధనా విభాగం నిర్ధారించింది. టవర్‌కు 50 మీటర్లలోపు ఆవాసాలు కలిగిన వారి ఆరోగ్యం అతి ప్రమాదంలో పడుతున్నదని అంటున్నారు. సెల్ టవర్‌కు 50 మీటర్ల దూరంలో నివసించే ప్రజలు మైక్రోవేవ్ ఓవెన్‌లో 24 గంటలు ఉన్న దానితో సమానంగా రేడియేషన్ దుష్ప్రభావానికి లోనవుతారని నిర్ధారించారు. సెల్‌టవర్ల స్థాపనకు సంబంధించిన విషయాల్లో అభివృద్ధి



చెందిన దేశాలు పలు జాగ్రత్తలు తీసుకుంటూ జనావాసాలకు దూరంగా నెలకొల్పుటకు అనుమతులు ఇస్తున్నారు. సెల్‌టవర్లు విడుదల చేసే రేడియో తరంగాల తీవ్రతతో సమీప ప్రజల మెదడుతోపాటు ఇతర సున్నిత కణజాలం దెబ్బతింటుందని వివరించారు. మెదడు, కేన్సర్‌తోపాటుగా నిద్రలేమి, ఏకాగ్రత లోపం, చికాకు, చెవుల్లో శబ్దాలు, మతిమరుపు, తలనొప్పి, అజీర్ణం, తీవ్రమైన దురద, వేగంగా గుండె కొట్టుకోవడం, మైకం కమ్మడం, అలసట, తలపై జలదరింపు, శరీర ప్రతిచర్య మందగించడం, శారీరక బలహీనత, స్పెర్మ్‌కౌంట్, చలనశీలతలు పడిపోవడం లాంటి దుష్ప్రభావాలు కలుగుతాయని పరిశోధనా ఫలితాలు తెలుపుతున్నాయి. సెల్‌ఫోన్ వాడకం పెరిగినా మెదడువాపు, తలనొప్పి, వినికిడి సమస్య అనవసర ఆందోళన రుగ్మతలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు. బాలల్లో చిన్న సైజులో పుర్రె(స్కల్), మృదుకణజాలం ఉండడంతో రేడియేషన్ దుష్ప్రభావం అధికమని తెలుపుతున్నారు. టవర్ల రేడియేషన్ల కారణంగా చర్మ సమస్యలు కూడా వస్తాయి. విద్యాలయాలు, ఆస్పత్రులు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలు, క్రీడా మైదానాలకు అతి సమీపంగా సెల్‌టవర్లు ఉండడం శాశ్వతంగా అనారోగ్యకరం, అతిప్రమాదకరం, అతి ప్రమాదకర రసాయనాలైన సీసం, డిడిటీ, క్లోరోఫామ్, పెట్రోల్ వాయువాసనలతో కలిగి అనారోగ్యాలకు సమానంగా సెల్‌టవర్ రేడియేషన్ హానిని కలిగిస్తుందన్న విషయాలు భయాన్ని కలిగిస్తున్నాయి. సెల్‌టవర్లను జనావాసాలకు దూరంగా నెలకొల్పడం, సెల్‌ఫోన్ మాట్లాడే సమయంలో బ్లూటూత్ లేదా ఇయర్‌ఫోన్లు వాడాలని సూచిస్తున్నారు. నిద్రించే సమయంలో సెల్‌ఫోన్లను దూరంగా ఉంచడం సదా ఆరోగ్యదాయకం. సెల్‌ఫోన్‌ను మాట్లాడడం కంటే కూడా ఎక్కువగా ఛానళ్లలో వచ్చే కార్యక్రమాలను చూడడానికి వినియోగిస్తున్నారు. మాట్లాడడం తక్కువ, చూడడం ఎక్కువైపోయింది. మన జీవనశైలి సరళతకు దోహదపడుతున్న చరవాణి వినియోగాన్ని తగ్గించుకోవాలి. జనావాసాల మధ్య టవర్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వకూడదు. ఆవాసాలు దూరంగా టవర్లను ఏర్పర్చుకోవడం కనీస అవసరం అవుతున్నదని గుర్తుంచుకుందాం.●

# వారసత్వ కట్టడాల పరిరక్షణపై శ్రద్ధ ఏదీ?

**డాక్టర్ గోవిందు సురేంద్ర**

భారతదేశంలో వారసత్వ చారిత్రక కట్టడాలకు, ప్రాముఖ్యమైన స్థలాలకు కొదవలేదు. ప్రాచీన కాలంలోని చైనా, బౌద్ధ, హిందూ మతాలకు చెందిన వారసత్వ కట్టడాలు మధ్యయుగంలోని హిందూ ముస్లిం క్రైస్తవ మత కట్టాలను వైజ్ఞానిక, సాంస్కృతిక కోణంలో వారసత్వ సంపదగా గుర్తిస్తూ విశ్వ మానవీయతను చాటిన ఈ ప్రదేశాలను, వీటిలోని చారిత్రక విలువలను భావితరాలకు అందేలా చూడాలి. ప్రాచీన కాలానికి చెందిన ఎన్నో జైన, బౌద్ధ నిర్మాణాలు తమ ఉనికి కోల్పోయి అస్తవ్యస్తమైన చారిత్రక ఆనవాళ్లుగా ఇతర మతాలకు చెందిన నిర్మాణాలుగా గుర్తింపు పొందిన విధానం చరిత్ర సంస్కృతి పట్ల అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే.ఎన్నో చారిత్రక నిర్మాణాలు వివిధ కారణాలతో వివిధ రూపాలలో నేలమట్టం అయ్యాయని చరిత్ర ద్వారా తెలుస్తుంది. ప్రాచీన చరిత్ర పట్ల అవగాహన లేక ఎంతో ప్రాధాన్యం పొందిన కట్టడాలు, కళాఖండాలు కూడా కాల గర్భంలో కలిసిపోయాయి. విదేశీ దాడులలోని కొన్ని అన్యమతస్తుల పైశాచిక ఆనందంతో కొన్ని,వలస పాలనలో మన సంస్కృతి పట్ల గల నిర్లక్ష్యం వలన అనేక చారిత్రక కళాఖండాల రూపురేఖలు అస్తవ్యస్తమైనాయి. లార్డ్‌కర్జన్, విలియం బెంటింక్, చార్లెస్ విల్కిన్స్, విలియం జోన్స్, జేమ్స్ ప్రిన్సిప్, సి.పి.బ్రౌన్ మొదలగు ఐరోపా వారు కొంతవరకు భారత చారిత్రక సంపదను కాపాడుటకు కృషి చేశారు.అయితే మధ్యయుగంలో భారతదేశంలో ఇస్లాం మతం ప్రవేశించి వ్యాప్తి చెందిన ఫలితంగా ముస్లిం చక్రవర్తులు, అధికారులు నిర్మించిన అనేక కట్టడాలు నేడు మనకు కనబడుతున్నాయి. అయితే ఈ నిర్మాణాల్లో కొంత హైందవ సాంప్రదాయం ప్రభావం కూడా కనిపిస్తున్నది. అందుకే ఈ శైలిని ఇండో-ఇస్లామిక్ వాస్తుకళ అని పేర్కొన్నారు. ఈ నిర్మాణాలను మతపరమైన కట్టడాలుగానే కాకుండా మౌలిక నిర్మాణాల దృష్టితో కూడా చూడాలి. మధ్యయుగ భారతదేశంలో వాస్తుశిల్ప కళలు ప్రాచీన భారతదేశ వాస్తుశిల్ప కళలను అనుసరించి నిర్మించినవి. అయితే 12వ శతాబ్దంలో మనదేశంలోకి వచ్చిన టర్కీలు నూతన పంథాలో నిర్మాణాలను మొదలు పెట్టారు. వీరు పర్షియా, అరేబియా, మధ్య ఆసియా శైలులను అనుకరించాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వీరి ముఖ్య నిర్మాణాలైన భవనాలలో, మసీదులలో, సమాధులలో డోమ్‌లు, కమానులు, మీనార్‌లను ఒక ప్రత్యేకతతో నిర్మించారు. ఈ నిర్మాణాలకు భారతీయత కూడా తోడుఅవడంతో నిర్మాణరంగ నిపుణులు, శిల్పుల, లేఖకుల మధ్య సాంస్కృతిక మార్పిడి జరిగి గొప్ప నిర్మాణాలకు అంకురార్పణ జరిగింది. ఢిల్లీ పాలకులు ఇక్కడ లభించే భారతీయ కళాకారులను, కూలీలను కట్టడాలకు విరివిగా ఉపయోగించుకొని ముస్లిం నిర్మాణాలలో వారి



సొంత శైలిని ప్రతిబింబింప చేశారు. ప్రాచీన భారతీయ జైన, బౌద్ధ, హిందూ కట్టడాల శిథిలాలను కూడా ఈ నిర్మాణాల కొరకు వాడుకొని ఉండవచ్చు. వీరితొలి నిర్మాణాల్లో ఢిల్లీలోని కువ్వత్, ఉల్ ఇస్లాం, కుతుబ్‌మీనార్ ముఖ్యమైనవి. అలాగే అజ్మీర్‌లోని అర్హై -దిన్-కా-జోన్ ప్రా మసీదు ముఖ్యమైనది. కుతుబ్‌మీనార్ సుమారు 72.5 మీటర్ల పొడవుతో ప్రారంభంలో 14 మీటర్ల వెడల్పుతో ఐదు అంతస్తుల ఎత్తైన భారీ నిర్మాణం. కుతుబ్ మీనార్ నిర్మాణానికి కుతుబుద్దీన్ 1200 సంవత్సరంలో ప్రారంభించి మొదటి అంతస్తును మాత్రం పూర్తి చేశాడు. ఈనిర్మాణాన్ని ఇల్ టుట్‌మిష్ 1230లో పూర్తి చేశాడు. ప్రపంచ వారసత్వ కట్టడాలలో చోటు సంపాదించుకొని భారతీయ కీర్తిని ప్రపంచం నలుదిశలా చాటుతున్న మన వారసత్వ సంపదను కాపాడుకోవడం మన ముందున్న పెద్ద సవాలు. భారతీయ వాస్తుకళా రంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వారసత్వసంపద పరిరక్షకులు, చరిత్రకారులు, సాంప్రదాయ నిర్మాణరంగ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఎంతో చారిత్రక ప్రసిద్ధి, విశిష్టత కలిగిన మనదేశ నిర్మాణాలు యునెస్కోద్వారా ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు కొరకు, గుర్తింపు కొరకు కృషి చేయడం ప్రభుత్వాల నైతిక విధి. వారసత్వ చారిత్రక కట్టడాలను కూడా వివాదాస్పదం చేయడం దేశ సమగ్రతకు ఐక్యతకు చాలా ప్రమాదకరం. పాఠశాల, కళాశాల స్థాయిల నుంచే భారతదేశం వారసత్వం దాని విశిష్టత గురించి, ప్రాచీన కట్టడాల పరిరక్షణ కొరకు ఏర్పడిన సంస్థల గురించి, వాటి చట్టాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం ప్రభుత్వాల నైతిక బాధ్యతను విస్మరించకూడదు. విశ్వవిద్యాలయాల స్థాయిలో పరిశోధనలకు నిధులు మంజూరు చేసి సామాజిక శాస్త్రాల అధ్యయన ప్రాధాన్యతను గుర్తించి, కళాశాల స్థాయిలో వివిధ చారిత్రక కట్టడాలను, స్థలాలను సందర్శించే విధంగా సిలబస్ కరిక్యులంలో పొందుపర్చి అమలు చేయగలిగితే నేటి విద్యార్థులకు మన వారసత్వం మీద అవగాహనను కలిగించి వారిలో మానసిక వైజ్ఞానిక ఆలోచనలను పెంపొందించగలం. చరిత్రను ఊహాజనితమైన శాస్త్రంగా భావించి ఖచ్చితమైన సమగ్రమైన భారత దేశచరిత్రను అభ్యసించకపోవడం వలన మన మూలాలను మనం మరచి మత మౌఢ్యం తలకెక్కించుకొని దేశ సమగ్రతకు ఆటంకం కలిగించడానికి అవకాశం ఏర్పడుతుంది. ఎంతో ప్రకృతి సహజ వైవిధ్యభరితమైన మనదేశ వారసత్వ స్థలాలను, పార్కులను, జంతుసంరక్షణ ప్రదేశాలను, పర్వతశ్రేణులను సంరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలి. దేశంలోని కొన్ని వారసత్వ నగరాలు, కాలుష్య కోరలలో చిక్కుకొని జనజీవనం ఆరోగ్యంపై దుష్ప్రభావం కలిగి ఆరోగ్యకరమైన జాతి నశించిపోయే ప్రమాదం ఉన్నది. భారతదేశంలోని చారిత్రక కట్టడాలు, సందర్శన స్థలాలను, వాటి ప్రాముఖ్యతను వివిధ రూపాలలో ప్రజలకు చేరువేసే స్వచ్ఛంద సంస్థలకు, చరిత్ర సాంస్కృతిక ప్రేమికులకు వారసత్వ కళాకారులకు మరింత ప్రోత్సాహం కలిగించేలా ప్రభుత్వాలు నిధులు మంజూరుచేయాలి. అలాగే వారికి వివిధ మార్గాల ద్వారా ఉపాధి మార్గాలను కల్పించాలి. మన పూర్వీకులు మనకు ఎంతో ఘనమైన చారిత్రక, సహజ వారసత్వ సంపదను మనకు అందించారు. మనం కూడా మన భావితరాలకు వాటిని అందించాల్సిన అవసరం ఉన్నది. ●

# ప్రజావాక్కు



## పార్కులు ఏర్పాటు చేయాలి

గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడానికి నలుమూలల పచ్చదనం నింపుతూ ఎన్నో పార్కులు నిర్మించడం శుభపరిణామం. మరోవైపు హరితహారం ద్వారా కాలనీలు, బస్తీలలో పార్కులు అభివృద్ధి చేస్తున్నారు. పిల్లలకు కాలక్షేపానికైనా, ఉపశమానికైనా పార్కులే శరణ్యం. పిల్లలతో కలిసి పార్కులకు వెళ్లడం పెద్దలకు సరదానే. వృద్ధులు సేద తీరడానికి, ప్రశాంతమైన వాతావరణంలో గడపడానికి వీలవుతుంది. హైదరాబాద్ మహానగరంలో పార్కులను వివిధ పేర్లతో ఏర్పాటు చేసి, అన్నిరకాల సౌకర్యాలు, వసతులు కల్పించినట్లే మేడ్చెల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీలోని అన్నరాయిని చెరువు గట్టును ఆధునీకరించి, చుట్టూ పచ్చదనం నింపితే నాగారం ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించినట్లు అవుతుంది. ఈ దిశగా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

-కాయల నాగేంద్ర, నాగారం

## ప్రజాధనం దుర్వినియోగం

**అధికారంలోకి** వచ్చిన నాటినుంచి రాష్ట్ర ప్రభుత్వం లెక్కలేనంతమంది సలహాదారులను నియమించి వారికి కేబినెట్ హోదా, భారీ పారితోషికాలు చెల్లించడం జరుగుతున్నది. ఈ నియామకాలను న్యాయస్థానం తప్పుపట్టినా, ఇంకా నియమిస్తూనేఉన్నారు. అసలు ఎంతమంది సలహాదారులను నియమించారో వారి విధులేమిటో పాలకులకే తెలియని పరిస్థితి! వారు సలహాలు ఇచ్చింది లేదు. పాలకులు పాటించిందీ లేదు. ఈ విధంగా ప్రజాధనం దుర్వినియోగం చేయడం పాలకులకు తగదు. కొంతమంది సలహాదారులు రాజ్యాంగేతర శక్తులుగా ప్రతి విషయంలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటున్నారు. ఇది చాలా ప్రమాదకర. రాష్ట్ర గవర్నర్ ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించడం వారి రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ఉల్లంఘనగానే భావించాలి. ఇప్పటికైనా ఆర్థిక భారం దృష్ట్యా ఈ సలహాదారులందరినీ తక్షణం తొలగించాలి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

## పోంజీలపై ఉక్కు పాదం

**ఎంతో మంది** మదుపర్ల సొమ్మును దోచుకున్న పోంజీ యాప్‌లపై రిజర్వుబ్యాంకు, ఆర్థిక శాఖలతో కలిసి ఉక్కుపాదం మోపనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించడం హర్షణీయం. మదుపుదారులు తమ సొమ్మును పెట్టుబడి పెట్టేముందు అధిక రాబడులు ఇస్తామంటూ చేసే ప్రకటనలకు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

-డిజె మోహన్ రావు, శ్రీకాకుళం జిల్లా

## పరిహారం ఏది?

**రాష్ట్రంలో** పిడుగుపాట్లకు అనేకమంది గ్రామీణ పేదలు ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో ముందస్తు హెచ్చరికలు ఉండేవి. ప్రతి ఒక్కరికి ఏయే ప్రాంతాల్లో పిడుగులు పడవచ్చో ముందుగానే సంక్షిప్త సందేశాల ద్వారా తెలియపరిచేవారు. ప్రస్తుతం అటువంటి హెచ్చరికలు జారీ చేయకపోవడంతో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. జీవాలు కూడా మృత్యువాత పడుతున్న వార్తలువస్తున్నాయి. ప్రాణాలు పోగొట్టుకున్న, నష్టపోయిన వారి కుటుంబాలకు కనీసం ఆర్థిక సాయం కూడా అందించకపోవడం శోచనీయం. పాలకుల్లో మానవతా కోణం లేకపోవడం దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పెన్షన్ కోత సరికాదు

**సామాజిక**పెన్షన్లలో పెద్దఎత్తున కోతపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోందన్న వార్తలు పింఛనుదారుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తున్నాయి. ప్రస్తుతం రెవెన్యూ అధికారుల నుండి అనర్హతా నోటీసులు అందుకున్నవారిలో అత్యధికులు పోషణ కోసం ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడినవారే. ప్రభుత్వం ప్రతి నెలాఇస్తున్న కొద్దిపాటి మొత్తంతోవారి జీవనమంతా సాగిపోదు. కానీ వేన్నీళ్లకు చన్నీళ్లలా కొంత మేర ఊరట కలిగిస్తుంది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దానికి అనుగుణంగా లేవు. అనర్హతా నోటీసులు అందుకుంటున్నవారిలో అత్యధికులు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వృద్ధకళాకారులు. తప్పుల తడికలుగా చేసిన అనేక సర్వేలే తాజాఅనర్హుల జాబితాకు ఆధారమని పలు ఆరోపణలు వినవస్తున్నాయి. అదేనిజమైతే సామాజిక పెన్షన్లు ఇవ్వడంలోని అసలు లక్ష్యమే దెబ్బతింటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం జిల్లా

## దరఖాస్తుల నిర్లక్ష్యం

**తెలంగాణ** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వకార్యాలయాలలో అధికారులు ప్రజలనుండి తీసుకున్న దరఖాస్తులను పరిష్కరించకుండా నెలల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నారు. దరఖాస్తులోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. ప్రతిదరఖాస్తుకు రసీదులుఇవ్వాలి. ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదుచేయాలి. పరిష్కరించాలి. పేదల మహిళలకు, వికలాంగులకు తగిన న్యాయం చేయాలి. మహిళ, వికలాంగుల చట్టాలను అమలుచేయాలి. వీరిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గుజరాత్ ఎటిఎస్ అదుపులో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్



**అహ్మదాబాద్, ఏప్రిల్ 25:** గుజరాత్ యాంటి టెర్రర్ స్క్వాడ్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయిని అదుపులోనికి తీసుకుంది. అంతర్జాతీయ సరిహద్దులమీదుగా డ్రగ్స్ రవాణా కొనసాగిస్తున్నట్లు ఆధారాలు లభించడంతో బిష్ణోయ్‌ను విచారించేందుకు ఎటిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్ కోస్తా తీరంలోని అరేబియా సముద్రంలో పాకిస్థానీ మత్స్యకారుల పడవనుంచి 20 కిలోల హెరాయిన్‌ను స్వాధీనంచేసుకున్న సంఘటనకు సంబంధించి బిష్ణోయ్‌ను విచారించనున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 200 కోట్లుగా ఉంటుందని అప్పట్లో అధికారులు ప్రకటించారు. కచ్‌జిల్లాలోని కోర్టులో హాజరుపరుస్తామని సీనియర్ ఎటిఎస్ అధికారి ఒకరు తెలిపారు. గత ఏడాది సెప్టెంబరు 14వ తేదీ గుజరాత్ ఎటిఎస్ జాయింట్ ఆపరేషన్‌లో అరేబియా సముద్రతీరంలో నిలిచి ఉన్న పాకిస్థానీ చేపలుపట్టే పడవనుంచి సముద్రమధ్యలో జఖావు హార్బర్‌కు సమీపంలో 40 కిలోల హెరాయిన్‌ను స్వాధీనంచేసుకున్నారు. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలకు వీటిని రోడ్డుమార్గంలో తరలించేందుకు ఈ గంజాయిని రప్పించారని చెపుతున్నారు. ఢిల్లీ నివాసితులు సర్తాజ్ మాలిక్, జగ్గీసింగ్ అలియాస్ వీర్‌పాల్‌సింగ్‌లు ఈ రవాణాకు సహరించినట్లు అభియోగాలు నమోదుచేసారు. ఒకనైజీరియా దేశస్తుడి సాయంతో ఈడ్రగ్స్ రవాణా అవుతున్నాయని, ప్రస్తుతం ఆతడిని పంజాబ్‌జైలులో ఉంచినట్లు తెలిపారు. ఈకేసులో ఎనిమిది మంది స్మగ్లర్లు మీరజ్ రెహమాని, అనిచీఫ్ ఒబిన్నా అలియాస్ చీఫ్ ఈ రాకెట్‌నిర్వహిస్తున్నారని, జైలునుంచే కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రెహమానిని కపర్తులా జైలులోను, ఒబిన్నాను అమృత్‌సర్‌జైలులోను ఉంచారు. వీరిద్దరు కూడా బిష్ణోయ్ ఆదేశాలమేరకు పనిచేస్తున్నట్లు తెలిపారు. వాట్సాప్; వాయిస్ ఓవర్ ఇంటర్నెట్‌ప్రోటోకాల్ వివోఐపి వ్యవస్థలతో వీరు రాకెట్‌ను నిర్వహిస్తున్నట్లు తేలింది. 2021లో మోర్బిలో భారీ ఎత్తున మాదకద్రవ్యాలను స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్ పోలీసులు భారత్‌భూషణ్ అలియాస్ భోళా షూటర్ పాత్ర ఉన్నట్లు గుర్తించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో భోళా షూటర్ సభ్యుడు. పంజాబ్‌జైలునుంచే నేరుగా కార్యకలాపాలు కొనసాగించాడు. అయితే భూషణ్ జైలులోనే ఇటీవల మృతిచెందినట్లు అధికారులుగుర్తించారు.

# తిరువనంతపురం నుంచి మరో 'వందేభారత్'

## జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ



**తిరు వనంత పురం, ఏప్రిల్ 24:** దేశ వ్యా ప్తంగా వివిధ రాష్ట్రాలు, నగ రాల మధ్య రాక పోకలు సాగి స్తోన్న అత్యాధునిక వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య ఇక మరింత పెరగనుంది. ప్రయాణికుల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోన్న నేపథ్యంలో ఆ సర్వీసులను ప్రయాణికులకు మరింత చేరువ చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఎపి-తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో రాకపోకలు సాగిస్తోన్న ఈ రైళ్లకు రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటి వరకు 15 రైళ్ల పట్టాలెక్కాయి. తాజాగా మరో వందేభారత్‌ను మంగళవారం పట్టాలెక్కించారు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ. కేరళలో మొట్టమొదటి సారిగా ఈ రైలు పరుగులు పెడుతోంది. తిరువనంతపురం నుంచి కాసరగోడ్ మధ్య రాకపోకలు మొదలుపెట్టింది. మొత్తం 11 జిల్లాలు- తిరువనంతపురం, కొల్లం, కొట్టాయం, ఎర్నాకుళం, త్రిశూర్, పథనంథిట్ట, మళప్పురం, కోజికోడ్, కన్నూర్, కాసరగోడ్ జిల్లాల ప్రజలకు ఈ రైలు ఎంతో ఉపయోగపడుతుంది. తిరువనంతపురం నుంచి బయలుదేరే ఈ రైలుకు కొల్లం, కొట్టాయం, ఎర్నాకుళం టౌన్, త్రిశూర్, షోరనూర్ జంక్షన్, కోజికోడ్, కన్నూర్‌లల్లో హాల్ట్ సౌకర్యం కల్పించారు. దీని కోసం తిరువనంతపురం సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్, రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్, తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పాల్గొన్నారు. రైలులో కొందరు విద్యార్థినులతో ప్రధాని ముచ్చటించారు. స్వచ్ఛభారత్‌పై ఓ విద్యార్థిని తాను రాసిన కవితను ప్రధానికి చదివి వినిపించారు. ఆ విద్యార్థిని మోడీ ప్రశంసించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారాయన. రైల్వేలు దేశాభివృద్ధికి ప్రధాన సూచికలుగా పనిచేస్తాయని గుర్తు చేశారు. రవాణారంగంలో స్వయం సమృద్ధిని సాధించామని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన వందే భారత్ రైలే దీనికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. వందే భారత్ రైలు కేరళ పర్యాటకానికి మరింత ఊపు ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే డిజిటల్ సైన్స్ పార్క్‌కు కూడా శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కోచిలో వాటర్ మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభాల్లో భాగంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 'ఈ రోజు కేరళకు మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వచ్చింది. అలాగే కోచిలో వాటర్ మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేరళ విద్యావంతుల రాష్ట్రం. ఇక్కడి ప్రజల కృషి, వినయం వారి గుర్తింపులో భాగం. దేశ రైల్వే నెట్‌వర్క్ వేగంగా మార్పు చెందుతోంది. అధిక వేగం కలిగిన రైళ్ల రాకపోకలకు సిద్ధం అవుతోంది. రాష్ట్రాల అభివృద్ధే దేశ ప్రగతికి మూలమని మా ప్రభుత్వం నమ్ముతోంది' అని ప్రధాని తెలిపారు. దేశంలో దక్షిణాసియాలోనే తొలి వాటర్ మెట్రో ఇదేనని, కేరళ రాష్ట్రం కలల ప్రాజెక్ట్ అని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అభివర్ణించారు. కోచి మెట్రో రైల్ లిమిటెడ్ దీని నిర్వహణ బాధ్యతలను చూసుకుంటుంది. కోచి వాటర్ మెట్రో సర్వీస్‌లో బ్యాటరీ సాయంతో నడిచే 78 ఎలక్ట్రిక్ హైబ్రిడ్ బోట్లు ఉంటాయి. వీటి కోసం 38 టెర్మినళ్లు నిర్మించారు. కోచి చుట్టుపక్కల ఉండే 10 ద్వీపాలను కలుపుతూ ఈ వాటర్ మెట్రో రాకపోకలు సాగిస్తుంది. వాటర్ మెట్రో ప్రాజెక్టును రూ.1136.83 కోట్ల వ్యయంతో నిర్మించారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం, జర్మనీకి చెందిన ఫండింగ్ సంస్థ కెఎఫ్‌డబ్ల్యూ కలిసి సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. ఇది పూర్తిగా విద్యుత్ సాయంతో పనిచేస్తుండడంతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. అలాగే దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వాటర్ మెట్రో సర్వీస్‌తో కోచి పరిసర ప్రాంతాల్లో పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని కేరళ ప్రభుత్వం భావిస్తోంది. దశల వారీగా ఈ సర్వీసుల సంఖ్య పెంచనున్నట్లు సిఎం విజయన్ తెలిపారు. ప్రస్తుతం రోజుకు 12 గంటల పాటు ఈ మెట్రో సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఇందులో ఎసి, వైఫై సౌకర్యం అందిస్తున్నారు. ఒక్కో బోటులో 50 నుంచి 100 మంది ప్రయాణించవచ్చు. ఇవి కనిష్టంగా గంటకు 15 కిలోమీటర్ల వేగంతో, గరిష్టంగా 22 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. అత్యాధునిక భద్రత, సమాచార వ్యవస్థ వీటిలో ఉన్నాయి. కోచి వాటర్ మెట్రో సర్వీస్‌లో టిక్కెట్ ప్రారంభ ధర రూ.20 కాగా, గరిష్ట టిక్కెట్ ఖరీదు రూ.40. టిక్కెట్లతో పాటు పాస్‌ల సౌకర్యాన్ని కూడా కేరళ ప్రభుత్వం తీసుకొచ్చింది.

## ఉత్తరాఖండ్ సరిహద్దులోని

# మొదటి గ్రామం 'మనా'




**డెహ్రాడూన్, ఏప్రిల్ 25:** ఉత్తరాఖండ్‌లోని సరిహద్దు గ్రామం మానా గ్రామానికి భారత్ మొట్టమొదటి గ్రామంగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ పేరుపెట్టి బోర్డులు కూడా వేలాడదీసింది. ఇపుడు మనా గ్రామం మన దేశంలోకి వచ్చే మొట్టమొదటి గ్రామంగా పేర్కొనబడుతుందని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి వెల్లడించారు. గత ఏడాది అక్టోబరులో ఛమోలి గ్రామాన్ని సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ సరిహద్దుగ్రామాలే మొట్టమొదటి గ్రామాలని, చివరి గ్రామాలుగా వాటిని పేర్కొనవద్దని సూచించారు. సరిహద్దుప్రాంతాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడిపనిచేస్తుందని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ఈసందర్భంగా వెల్లడించారు. మనా గ్రామం బద్రీనాథ్ సమీపంలో ఉంటుంది. హిమాలయ పర్వతశ్రేణుల్లో ఉన్న ఈ ఆధ్యాత్మిక కేంద్రానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. వారంతా ఈ గ్రామాన్ని కూడా మొట్టమొదటిగ్రామంగా సందర్శించేందుకు ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. దీనితో బోర్డర్‌రోడ్స్ సంస్థ ఈగ్రామానికి మొట్టమొదటి గ్రామంగా పేరుపెట్టి బోర్డులు వేలాడదీసింది.

# యూపి సిఎంకు బెదిరింపులు!

**లక్నో, ఏప్రిల్ 25:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ప్రాణహాని చేస్తామంటూ బెదిరింపులు రావడం రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. దీంతో ఆ రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ బెదిరింపులు '112' నంబరుకు వచ్చాయని పోలీసులు తెలిపారు. ఈ నంబరును ఆ రాష్ట్ర పోలీసు విభాగం అత్యవసర సర్వీసులకు వినియోగిస్తోంది. దుండగుడు ఈ నంబరుకు కాల్ చేసి



త్వరలో సిఎంని హత్య చేస్తానని బెదిరించాడు. ఈ బెదిరింపుతో 112 ఆపరేషన్ కమాండర్ సుశాంత్ గోల్ఫ్ సిటీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రిహాన్ అనే వ్యక్తి ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. రాష్ట్రంలో యోగీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాఫియా, గ్యాంగ్‌స్టర్‌పై ఉక్కుపాదం మోపారు. 2017 నుంచి ఇప్పటి వరకు 178 మంది క్రిమినల్స్‌ను యుపి పోలీసులు ఎన్‌కౌంటర్‌లో చంపేశారు. గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ కుమారుడు అసద్‌ను ఇటీవల ఝాన్సీ వద్ద ఎన్‌కౌంటర్ చేసిన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన 48 గంటల్లోపే దాదాపు 100కిపైగా కేసుల్లో నిందితులైన అతీక్, అతడి సోదరుడు అష్రాఫ్ హత్యకు గురయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో సిఎంకు హత్యాయత్నం బెదిరింపులు రావడం విశేషం. ఇదిలా ఉండగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేరళ పర్యటన సమయంలో ఆత్మాహుతి దాడులు జరుపుతామంటూ ఓ బెదిరింపు లేఖ రావడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. కేరళవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. జేవియర్ అనే వ్యక్తిని నిందితుడిగా గుర్తించి అరెస్టు చేసిన విషయం విదితమే.

# రాయిగంజ్ పోలీస్‌స్టేషన్ దగ్ధం

## దళిత మైనర్ హత్యకేసులో హింసాకాండ



**కోల్‌కత్తా, ఏప్రిల్ 25:** రాష్ట్రంలోని కాలిగంజ్ ప్రాంతంలో దళిత బాలికపై హత్యాచారంకేసులో ఎలాంటిచర్యలు చేపట్టకపోవడంపై ఆప్రాంత వాసులు ఆగ్రహావేశాలతో చెలరేగిపోయారు. సంబంధిత పోలీస్ స్టేషన్‌ను దగ్ధంచేసారు. ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని కాలియాగంజ్‌ప్రాంతంలో మైనర్ బాలికను అత్యాచారంచేసి, హత్యచేసిన సంఘటనపై స్థానికులు కోపోద్రిక్తులైన సంగతి తెలిసిందే. కాలియాగంజ్‌కు 25 కిలోమీటర్ల దూరంలోని రాయ్‌గంజ్‌ప్రాంతంలో ఈ ఉద్రిక్తతలు చెలరేగాయి. బిజెపి ఎస్‌పి ఆఫీస్‌వద్దఘెరావ్ నిర్వహిస్తుండటంపై టిఎంసి కార్యకర్తలు ప్రతిగా నిరసనకు దిగారు. ఆందోళన కారులను చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయుగోళాలను విసిరారు. లాఠీఛార్జి నిర్వహించి పరిస్థితిని అదుపులోకితెచ్చారు. టిఎంసిఈ సంఘటనపై స్పందిస్తూ బిజెపి ఈప్రాంతంలో హింసను రెచ్చగొడుతున్నదని ఆరోపించారు. రాష్ట్రపోలీసులు, పోస్టు మార్టం నివేదికలో విషపూరిత ద్రవాలు సేవించినట్లు ధృవీకరించినా బిజెపి కావాలనే హింసను రెచ్చగొడుతున్నదని పేర్కొన్నారు. పదోతరగతి చదువుతున్న ఒక బాలికను అత్యాచారంచేసి హత్యచేసిన సంఘటన మరోటి నమోదయింది. రాజ్‌భోంగ్షి కులానికి చెందిన ఇదే ప్రాంతానికి చెందిన బాలికపై సామూహిక అత్యాచారంచేసి హత్యచేసినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈకేసుకు సంబంధించి నలుగురు ఎఎస్‌ఐలను సస్పెండ్‌చేసామని ఎస్‌పి తెలిపారు. ఎస్ఎస్‌పి ఎండి సనా అక్తర్ మాట్లాడుతూ పోస్టుమార్టం నివేదికను రప్పించామని, కేసుప్రాధాన్యత దృష్ట్యా దర్యాప్తుకు ముగ్గురుసభ్యుల కమిటీని నియమించినట్లు తెలిపారు. సీనియర్ వైద్యులతోకూడిన ముగ్గురిన మెడికల్‌బోర్డులోనియమించినట్లు తెలిపారు. మొత్తంప్రక్రియను వీడియోగ్రఫీ చేసామన్నారు. ప్రాథమిక పోస్టుమార్టం నివేదికప్రకారంచూస్తే విషపూరిత లేపనాలను సేవించడంవల్లనే మృతిచెందినట్లు తేలిందని తెలిపారు. ఎలాంటి బోగస్ వార్తలను ప్రచారంచేయవద్దని,నిష్పాక్షిక విచారణ జరుగుతోందని ఎస్‌పి ప్రకటించారు. రాయ్‌గంజ్ పోలీస్ స్టేషన్‌పరిధిలోని దళిత బాలిక మరణంపై ఎలాంటి లైంగిక దాడి జరగలేదని పోస్టుమార్టం నివేదికలో తేలిందన్నారు.

# మళ్లీ బరిలోకి జో బైడెన్, కమలాహారిస్

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** అమెరికా అధ్యక్ష ఉపాధ్యక్షులు జోబైడెన్, కమలా హ్యారిస్‌లు 2024 ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. తన ప్రచారానికి సంబంధించిన మొదటి విడియో విడుదలచేసారు. సోషల్‌మీడియా ఖాతాల్లో వైరల్ అయిన వీడియోలో బైడెన్ మాట్లాడుతూ తాను అమెరికా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు మరోసారి సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. 80 ఏళ్ల అధ్యక్షుడు జోబైడెన్ తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని, ప్రజాస్వామ్యవ్యవస్థలో తన బాధ్యతలను సంపూర్ణంగాపనిచేసేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. వయసుమీరుతున్నా



తన పాలనా సామర్థ్యంలో ఎంతమాత్రం శక్తితగ్గలేదని అన్నారు. జోబైడెన్ వచ్చే ఏడాది పోటీచేసే అభ్యర్థిగా ముందుకువచ్చారు. రిపబ్లికన్ల ఉగ్రవాదంపై పోరాడేందుకు బైడెన్ సరైన వ్యక్తి అని ఆయన అనుయాయులు పేర్కొంటున్నారు. నాలుగేళ్లక్రితం అధ్యక్ష రేసుకువెళ్లిన తాను అమెరికా స్వీయసమర్థతకు పరీక్ష వంటిదని అన్నారు. 2019లో శ్వేతసౌధానికి వచ్చిన సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ అమెరికాను డొనాల్డ్‌ట్రంప్ కాలం నాటి సమస్యలనుంచి గట్టెక్కిస్తామని ప్రకటించారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ కూడా ఇదే నిర్ణయాన్ని ప్రకటించారు. అమెరికన్ల పరంగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ప్రాధాన్యతనిస్తామని, మన ప్రజాస్వామ్యం మన స్వేచ్ఛ, సమానత్వ పరిరక్షణకు మళ్లీ పోటీచేస్తున్నట్లు కమలా హ్యారిస్‌ప్రకటించారు. రెండో సారి ఎన్నికయి పదవీకాలం పూర్తయితే జోబైడెన్‌కు 86ఏళ్ల వయసుకు చేరతారు. మొదటిసారి ఎన్నికైన పాలన కాలంలో ఆయన సాధించిన విజయాలు ఈసందర్భంగా బైడెన్ తన విడియోలో వివరించారు. రెండోసారి అధ్యక్షపదవికి ఎన్నిక కావడానికి జోబైడెన్‌కు డెమొక్రాట్లనుంచి ఎలాంటిపోటీలేదు. సులువుగానే ఆయన నామినేషన్‌కు ఆమోదం లభిస్తుందని డెమొక్రాట్ పాలకవర్గాలు చెపుతున్నాయి.



# మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి విరుద్ధం


## బాగల్‌కోట్‌లో కేంద్ర మంత్రి అమిత్‌షా

**బాగల్‌కోట్, ఏప్రిల్ 25:** కర్ణాటకలో వచ్చేనెల 10వ తేదీ జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అధికార బిజెపి ప్రచార హోరును పెంచింది. మతపరమైన రిజర్వేషన్లను బిజెపి ఎప్పటికీ ప్రోత్సహించదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడించారు. కర్ణాటకలో నాలుగుశాతం ముస్లిం రిజర్వేషన్ కోటానురద్దుచేసే నిర్ణయంపై కేంద్ర మంత్రి స్పందించారు. అయితే ఎన్నికలయ్యేంత వరకూ ఈ రద్దునిర్ణయం అమలు కాదని అటు కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నాలుగుశాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని ప్రకటించడంపై అమిత్‌షాస్పందిస్తూ ఇదంతా ఓటుబ్యాంకు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దిగజారుదు వైఖరిని అవలభిస్తోందన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాలకు విరుద్ధంగానే బిజెపి ప్రభుత్వం సర్వమత సమానత్వం కోరుతోందని, అందుకే కేవలం మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని వాటిని రద్దుచేసినట్లు షా వెల్లడించారు. బిజెపని ప్రభుత్వం ఎస్‌సి, ఎస్టీ, వొక్కలిగాలు, లింగాయత్‌లకు రిజర్వేషన్లను పెంచిన అంశాన్ని గుర్తుచేసారు. బసవరాజ్ బొమ్మై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ ఎస్‌సి రిజర్వేషన్‌ను 15నుంచి 17శాతంకు పెంచడంపై అంతర్గతంగా రిజర్వేషన్లు వివిధ ఎస్‌సికులాలకు ఆరుశాతం, ఎస్‌సి ఇతర వర్గాలకు 5.5శాతం, ఇతర ఎస్‌సిలకు 5.5శాతంగా ఉంటాయని అన్నారు. కర్ణాటక పిసిసి చీఫ్ ముస్లిం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామన్న వ్యాఖ్యలపై స్పందిస్తూ ఎవరి రిజర్వేషన్లలో కోత విధిస్తారో కూడా చెప్పాలని పట్టుబట్టారు. కర్ణాటకలో వొక్కలిగాలు, లింగాయత్‌లే రాజకీయంగా అత్యంత ప్రభావితం అయ్యే కులాలుగా చెపుతున్న సంగతి తెలిసిందే. ముస్లింరిజర్వేషన్లను రద్దుచేస్తామన్న బొమ్మై ప్రభుత్వ నిర్ణయంపై సుప్రీం కోర్టు తాజాగా ఈనెల 9వ తేదీ వరకూ రద్దునిర్ణయం అమలుచేయకూడదని ఆదేశాలు జారీచేయడంతో ఎన్నికలయ్యేంత వరకూ ఇపుడు రిజర్వేషన్ల అమలు కొనసాగుతుందని అమిత్‌షా చెప్పారు.

# రెజ్లర్ల పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం

## ఢిల్లీ ప్రభుత్వం, పోలీసులకు నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై కేసునమోదుచేయాలని, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు వచ్చిన అభియోగాలపై దాఖలయిన పిటిషన్‌ను సుప్రీం విచారణకు స్వీకరించింది. అంతేకాకుండా ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఏడుగురు మహిళా రెజ్లర్లు దాఖలు చేసిననిటిషన్‌ను విచారించిన సుప్రీం బెంచ్ చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై ఎందుకు కేసులునమోదు చేయాలేదని ప్రశ్నిస్తూ నోటీసులు జారీచేసింది. పిటిషనర్లు తమ అభ్యర్థనలో తీవ్రస్థాయి




ఆరోపణలుచేసారని, చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతోకూడిన బెంచ్ ఆగ్రహం వ్యక్తంచేసింది. అంతేకాకుండా పిటిషనర్ల గుర్తింపును కూడా గోప్యంగా ఉంచాలని ఆదేశించింది. సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ పిటిషనర్ల తరపున వాదించారు. సింగ్ వారిపై కొనసాగిస్తున్న లైంగిక వేధింపులను అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఇప్పటివరకూ ఎఫ్‌ఐఆర్‌నమోదుచేయాలేదన్నారు. పోలీస్ అధికారులను కూడా ఈ కేసుకు సంబంధించి కేసులు ఎందుకు నమోదుచేయలేదో ప్రాసిక్యూట్‌చేయాలని సూచించారు. లైంగిక హింస వంటి ఆరోపణలపై ఇప్పటివరకూ ఎలాంటి ఎఫ్‌ఐఆర్‌లు దాఖలుచేయాలేదని సిబాల్ పేర్కొన్నారు. భారత్‌లోని ప్రముఖ రెజ్లర్లు వినేష్ ఫొగట్, బజ్రంగ్‌పూనియా, సాక్షి మాలిక్‌లు తమపై రెజ్లింగ్ సమాఖ్య చీఫ్, కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, తమపైనే కాకుండా ఇతర మహిళా ట్రైనీ అథ్లెట్లపైనా ఈ వేధింపులు కొనసాగిస్తున్నారని, లేనిపక్షంలో వారిని పోటీలకు అనర్హులుగాప్రకటిస్తున్నట్లు వారు ఆరోపణలుచేస్తున్నారు. దేశంలోని అత్యున్నతస్థాయిలో ఉన్న ఏడుగురు రెజ్లర్లు ఒలింపిక్ పతక విజేతలు మరిన్నిసార్లు ఛాంపియన్‌షిప్ సాధించినవారు, పతక విజేతలు వీరిలో ఉన్నారు. వారిలో ఒక మైనర్‌కూడా ఉన్నట్లు రెజ్లర్లు వెల్లడించారు.

# ప్రపంచదేశాల్లో 68.65కోట్లకు పెరిగిన కేసులు

## 68.60 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా ఉపవేరియంట్ ఒమిక్రాన్, బిఎక్స్ వేరియంట్లు ఇపుడు సర్వత్రా కలవరపెడుతున్నాయి. వీటికితోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులుసైతం ఆందోళన కలిగిస్తున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచదేశాల్లో 68.65 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.60 లక్షలమందిచనిపోయారు. మరో 39,418 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.86 కోట్లమందికి వైరస్‌సోకి 20.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 24.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.906 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా సోకి వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6580 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా 26.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.63 కోట్లకపైగా నమోదుకాగా మరో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,629 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా నమోదుకాగామరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,155 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,15,649 మందిపరిస్థితి మరింత కలవరం కలిగిస్తోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా వారిలో 2,58,705 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,392 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.41 కోట్లకుపైగా కేసులునమోదుకాగా మరో 27,119 మందిచనిపోయారు.



# సూడాన్ భారతీయులతో జెడ్డాకు బయలుదేరిన ఐఎన్ఎస్ సుమేధ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** సూడాన్ అంతర్గతపోరులో నలిగిపోతున్న భారతీయులను స్వదేశానికి తరలించే ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఆపరేషన్ కావేరి పేరిట చేపట్టిన ఈ తరలింపులో మొట్టమొదటి నౌక భారత్‌కు బయలుదేరింది. ఐఎన్ఎస్ సుమేధ ఆపరేషన్ కావేరిలో భారతీయులను తరలించేందుకు ఏర్పాటుచేసారు. విదేశాంగ ప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ 278 మందిని పోర్ట్‌సూడాన్‌నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డా నగరానికి తరలిస్తున్నట్లు వెల్లడించారు. మొదటి బ్యాచ్ భారతీయులను ఐఎన్ఎస్ సుమిధలో జెడ్డాకు చేర్చి అక్కడినుంచి భారత్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. రెండు రవాణా విమానాలను కూడా జెడ్డాలో సిద్ధంచేసింది. నావికాదళానికి చెందిన ఐఎన్ఎస్ సుమేధను పోర్ట్ సూడాన్‌వద్దకు తెచ్చి అక్కడినుంచి తక్షణ కార్యాచరణను అమలుచేస్తోంది. సూడాన్‌లో ఉన్న మూడువేల మంది భారతీయ పౌరులందరినీ భారత్‌కు సురక్షితంగా తీసుకువచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. సూడాన్ ఆర్మీ, పారామిలిటరీగ్రూప్‌లమధ్య ఆధిపత్య పోరు గడచిన 12 రోజులుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో 400 మందివరకూ చనిపోగా మూడు వేలకుపైగా తీవ్రగాయాలపాలయ్యారని ప్రభుత్వం ప్రకటించింది.




# తండ్రి కోరిక మేరకే వస్తున్నా: ప్రిన్స్ హ్యారీ!

**లండన్, ఏప్రిల్ 25:** రాజకుటుంబం గురించి ఇటీవల ప్రిన్స్ హ్యారీ వెల్లడించిన విషయాలు సంచలనాన్ని కలిగించాయి. అప్పటి నుంచి తన కుటుంబంతో సంబంధాలు బెడిసికొట్టాయి. ఈ క్రమంలో బ్రిటన్ రాజుగా చార్లెస్-3కి వచ్చే నెల 6న పట్టాభిషేకం జరగనుంది. దీనికి ఆయన చిన్నకుమారుడు హ్యారీ హాజరవుతున్నారు. రాచరిక విధులను వదులుకొని అమెరికాలో స్థిరపడిన ఆయనకు ఈ వేడుకలో తగిన ప్రాధాన్యం దక్కక పోవచ్చని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఆయన రాజకుటుంబానికి 10 వరుసల ఆవల కూర్చుంటారని తెలిసింది. తాజాగా యుకే ట్రిప్‌లో హ్యారీ తన కుటుంబంతో రాజీపడే అవకాశాలు ఉండక పోవచ్చని రాజకుటుంబ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. వారి మధ్య రాజీకి అవకాశాలు కనిపించదు.

# 4 రాష్ట్రాల్లోని 16 కేంద్రాల్లో ఎన్ఐఏ సోదాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:**దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల్లో నిషేధిత విప్లవ సంస్థ పిఎఫ్ఐకు సంబంధించి ఎన్ఐఎ సోదాలు దాడులునిర్వహించింది. మొత్తం బీహార్‌లో 12 చోట్ల, యుపిలో రెండు, పంజాబ్‌లోని లూథియానా, గోవాల్లో చెరొక ప్రాంతంలో ఈ సోదాలు దాడులునిర్వహించింది. పాపులర్‌ఫ్రంట్ ఆఫ్ ఇండియా వివాదాస్పద కార్యా చరణపైనే ఇపుడు ఈసోదాలునిర్వహించింది. బీహార్‌లోని దర్భంగా ఉర్దూ మార్కెట్‌లో విస్తృత సోదాలునిర్వహించింది. మొత్తం 16 కేంద్రాలను ఎంపికచేసి ఆకస్మిక దాడులునిర్వహించినట్లు తేలింది. ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్, గోవాల్లో లభించిన కీలక ఆధారాలమేరకు ఈ సోదాలునిర్వహించినట్లుప్రకటించింది. ఎన్ఐఎకు చెందిన వివిధ రాష్ట్రాల బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. హోంశాఖ ఇటీవలే పిఎఫ్ఐ సంస్థతోపాటు ఆసంస్థ ఉన్నతస్థాయి నాయకులను కూడా నిషేధించి వారిని జైలుకు పంపించినేపథ్యంలో ఉగ్రవాద మూలాలున్నఈ సంస్థ దేశంలో తన మూలాలను విస్తరిస్తున్నదన్న ఆరోపణలు, అభియోగాలపై ఎన్ఐఎకు కీలక సమాచారం అందడంతో విస్తృత స్థాయి సోదాలునిర్వహించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున 2022 సెప్టెంబరులోనే పిఎఫ్ఐను కేంద్రం నిషేధించింది. మహారాష్ట్రలోని పూణెలో రెండంతస్తుల భవనాన్ని జప్తుచేసిన తర్వాత ఈ సోదాలు మరింతపెరిగాయి. ఎన్ఐఎ బ్లూబెల్స్ స్కూలుభవనంలోని నాలుగు, ఐదు అంతస్తులను జప్తుచేసింది. పిఎఫ్ఐ ఈ భవనంలో ఉగ్రవాద కార్యకలాపాలకు కార్యాచరణను సిద్ధంచేస్తున్నట్లు గుర్తించింది. అంతేకాకుండా పిఎఫ్ఐ అమాయక ముస్లిం యువకులను నియమించుకుని




వారికి శిక్షణ ఇచ్చి ఉగ్రవాదంవైపు మళ్లిస్తోందన్న ఆరోపణలున్నాయి. సాయుధ, నారా యుధ శిక్షణ కార్యక్రమాల్లో వారికి తర్ఫీదునిస్తోంది. ఎవరైతే ఇస్లామిక్ పాలనను వ్యతిరేకిస్తారో వారందరినీ నిర్మూలించాలని, దాడులు చేయాలని, దేశంలో 2047 నాటికి ఇస్లామిక్‌పాలనను తీసుకువచ్చే లక్ష్యంతో పనిచేస్తుందని ఎన్ఐఎ అభియోగాలున్నాయి. భారత్‌లో తాము యుద్ధంచేయడంద్వారా ఇస్లామిక్‌పాలనను ఏర్పాటుచేసేందుకు కుట్రలుచేస్తున్నారన్న అభియోగాలు ఎన్ఐఎ నమోదుచేసింది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కాదని ఇస్లామిక్ వ్యవస్థలతో దేశంలో పాలన తీసుకురావాలని పిఎఫ్ఐ లక్ష్యంగాపనిచేస్తున్నట్లు తేలింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6,925, మృతులు 15

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,05,827

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6925 కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,05,827కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,11,078మంది కోలుకోగా 63,380మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,369 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో మరణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో పాజిటీవ్ 81,62,120గా ఉంది.

# పాక్‌లో భారీ పేలుళ్లు, 17మంది మృతి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 25:** వాయువ్య పాకిస్థాన్‌లోని స్వాత్ లోయలో ఉగ్రవాద నిరోధక దళ కార్యాలయంలో రెండు భారీ పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 17మంది చనిపోగా, దాదాపు 50మంది గాయపడ్డారు. మృతుల్లో 9మంది పోలీసులు, ఐదుగురు ఖైదీలు, ముగ్గురు పౌరులని అధికారులు తెలిపారు. పేలుడు ధాటికి భవనం మొత్తం కుప్పకూలిపోయింది. అయితే, ఈ ఘటనలో ఉగ్రవాదుల ప్రమేయం లేదని అధికారులు తెలిపారు.



తాము దాచిపెట్టిన పేలుడు పదార్థాలు విద్యుత్‌ఘాతానికి గురై ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. పేలుళ్లు జరిగిన భవనం ఆఫ్ఘాన్ సరిహద్దున ఉంది. అక్కడ పాకిస్థాన్‌కు చెందిన తాలిబన్ల కార్యకలాపాలు చురుగ్గా ఉంటాయి. తాలిబన్లు పలుమార్లు పోలీస్ అధికారులపై బాంబు దాడులు జరిపారు. పేలుళ్లను మొదట ఉగ్రదాడిగా భావించారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా తొలుత ఈ పేలుళ్లను ఆత్మాహుతి దాడిగా ప్రకటించారు. ఆ తర్వాత తప్పును సరిదిద్దుకొని మరో ట్వీట్ చేశారు.

# బాల్యవివాహాలకు అడ్డుకట్ట - బాల కార్మిక చట్టాల అమలు

## - జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆర్జి ఆనంద్



**చిత్తూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** బాల్య వివాహాలను అడ్డుకట్ట వేయడం, బాల కార్మిక చట్టం అమలు చేయడం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ముఖ్య ఉద్దేశమని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ ఆర్జి ఆనంద్ అన్నారు. చిత్తూరు ఆర్అండ్బి అతిథి గృహంలో మంగళవారం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుడు డాక్టర్ ఆర్బి ఆనంద్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు డాక్టర్ ఆర్జి ఆనంద్ మాట్లాడుతూ దేశంలో మొత్తం 51 దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద చైల్డ్ లేబర్, చైల్డ్ బెగ్గింగ్ వంటివి పూర్తిగా నిర్మూలించాలని కమిషన్ నిర్ణయించిందన్నారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడం జరిగిందన్నారు. ఏపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన దిశ పోలీస్ స్టేషన్‌ను సందర్శించనున్నామన్నారు. భవిష్యత్తులో కమిషన్‌కు సంబంధించి బెంచ్‌లను ఏర్పాటు చేసి ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్‌పై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో గత ఏడాది సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలో బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్ తదితర అంశాలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారుల నుండి నివేదికలు స్వీకరించి కమిషన్‌కు నివేదించడం జరుగుతుందన్నారు. తద్వారా కమిషన్ బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్‌పై రూపొందించి నిర్ణయాలను జిల్లా అధికార యంత్రాంగానికి అందించడం జరుగుతుందన్నారు.

# టిడిపి హయాంలోనే రాష్ట్రాభివృద్ధి



## రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే
## యువగళం పాదయాత్ర కోసిగిలో నారా లోకేష్

**కోసిగి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చాక ఈ నాలుగు సంవత్సరాల సమయంలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, ముఖ్యంగా ప్రతి సామాజిక వర్గాన్ని మోసం చేసిన వ్యక్తిగా జగన్‌మోహన్‌రెడ్డి ఘనత సాధించారని, రాష్ట్రంలో సంక్షోభపాలన కొనసాగుతోందని, టీడీపీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిదని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు..నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం కోసిగికి చేరుకుంది.. పెద్దతుంబలం క్రాస్‌రోడ్డు నుండి పాదయాత్రను కొనసాగిస్తూ మధ్యాహ్నం కోసిగికి చేరుకున్నారు.. అనంతరం సాయంత్రం శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం మైదానంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడారు.. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ తిక్కారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నారాలోకేష్ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని విధ్వంసకర రీతిలో పాలిస్తున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం ఎక్కడ కూడా తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు.. రాష్ట్రంలో ఇసుక, మట్టి, మద్యం, మైన్స్ మాఫియాలుగా మారి రాష్ట్రాన్ని వైసీపీ నేతలు పంచుకుంటున్నారే తప్ప రాష్ట్రా అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేసిన పాపాన పోలేదన్నారు.. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో దాదాపుగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుంచి వివిధ బ్యాంకుల ద్వారా రూ.పది లక్షల కోట్లు అప్పులు చేసిన ఘనుడన్నారు.. రాష్ట్రంలో ఏ మూల చూసిన అభివృద్ధి కనిపించదని, కానీ అరాచకాలు మాత్రం కనిపిస్తాయని ఆరోపించారు..ముఖ్యంగా తాను ముఖ్యమంత్రి అయిన తరువాత బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు, దళితులపై దాడులు చేయడం వారి ఆస్తులు ఆక్రమించడం పరిపాటిగా మారిందన్నారు.. తన డ్రైవర్ అయిన దళితుడిని హత్య చేసి డోర్ డెలివరి చేసిన ఎంఎల్‌సిని ఊరేగించి సన్మానాలు నిర్వహించిన ఘనత వైసీపీ నాయకులకే దక్కుతుందన్నారు.. తెలుగుదేశం పార్టీ రాష్ట్రానికి ఇదేం ఖర్మ పేరుతో చేస్తున్న కార్యక్రమాలకు వస్తున్న జన స్పందన చూసి వైసీపీకి దడపుట్టిందన్నారు.. రాష్ట్రంలో ఇప్పటిప్పటికి ఎన్నికలు జరిగినా టీడీపీ అధికారంలోకి వస్తుందని, వైసీపీ పట్ల, జగన్ విధ్వంసరకర పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.. తెలుగుదేశం హయాంలో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్డు, గ్రామగ్రామాన ఎల్ఈడీ బల్బులు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు..ముఖ్యంగా వివేకానందరెడ్డి హత్య కేసును తెలుగుదేశం పార్టీపైన వేసి పబ్బం గడుపుకున్న జగన్‌కు వాస్తవాలు బయటపడుతుండడంతో పునాదులు కదులుతున్నాయన్నారు..ప్రతిరోజు జగన్ చెప్పే అబద్దాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.. టీడీపీ అధికారంలో ఉంటే రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉపాది, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన ఉండేదని, కానీ ప్రస్తుత జగన్ ప్రభుత్వం స్వప్రయోజనాలే ధ్యేయంగా చేస్తున్న పాలనకు ప్రజలు విసిగి వేసారి పోయారని దీంతో రాష్ట్ర ప్రజలు అందరు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు..కోసిగి పక్కనే పులికనుమ ప్రాజెక్టును పూర్తి చేసింది తమ ప్రభుత్వమేనని, ఈ ప్రాజెక్టు ద్వారా కోసిగికి నీరు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి నిద్రపోతున్నాడని ఎద్దేవవేసారు.. మండలంలో గురురాఘవేంద్ర ప్రాజెక్టుల నిర్మాణం, ఆర్డీయస్ కుడికాలువ నిర్మాణాన్ని సాధించిన ఘనత తన తండ్రి చంద్రబాబునాయుడేనన్నారు.. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా వేధిస్తూ పీడిస్తోందని, వీరి పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని, ప్రజల కోసమే టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిత్యం ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రశ్నిస్తూ ప్రజల మధ్య ఉంటూ వారికి అండగా ఉంటున్నారన్నారు..జగన్‌రెడ్డికి తన యువగళం పాదయాత్రతో భయం పట్టుకుందని, అందుకే ఫేక్ వీడియోలు రిలీజ్ చేసుకునే దుస్థితికి దిగజారిపోయాడన్నారు.. దళితులకు జగన్ పీకింది, పొడిచింది ఏమి లేదని నేనంటే దళితుల్ని నేను అవమానించానని ఒక ఫేక్ వీడియో వదిలారన్నారు..రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అఖండ విజయం సాధించి మరోసారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమ వ్యక్తం చేసారు.. ఈ కార్యక్రమంలో టీడీపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, జిల్లా నాయకులు పాలకుర్తి శ్రీనివాసరెడ్డి, నియోజక వర్గ నాయకులు ఉలిగయ్య, ముత్తారెడ్డి, రామిరెడ్డి, జ్ఞానేష్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు ఘోరంగా విఫలమయ్యాయి

## చంద్రబాబు పల్నాడు పర్యటనలో శాంతిభద్రతలకు డిజిపినే బాధ్యుడు

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**మంగళగిరి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** జగన్ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు ఘోరంగా విఫలమయ్యాయని,కొందరు పోలీస్ అధికారులు అధికారపార్టీకి ప్రైవేట్ సైన్యాంలా పనిచేస్తూ,వైసీపీ వారి సేవలో తరిస్తున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు.స్థానిక పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.యర్రగొండపాలెంలో శాంతిభద్రతల నిర్వహణలో విఫలమైన పోలీస్,మంగళవారం చంద్రబాబు పల్నాడు పర్యటనలో కూడి విఫలమైతే డిజిని రాజేంద్రనాథ్‌రెడ్డి బాధ్యుడవుతాడని అన్నారు.ఇదే డిజిపి కి అఖరి అవకాశం.ఎలాంటి ఇబ్బంది లేకుండా చంద్రబాబు పల్నాడు పర్యటన సజావుగా,సక్రమంగా జరిపించాల్సిన బాధ్యత రాజేంద్రనాథ్‌రెడ్డిదే నని స్పష్టంచేశారు.చంద్రబాబు నాయుడు పల్నాడు పర్యటనను నిరసిస్తూ అధికార పార్టీ ఎమ్మెల్యే అవినితి సొమ్ముతో అడ్డగోలుగా బ్యానర్లు,ప్లెక్సీలు కడుతుంటూ అక్కడి పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.రాష్ట్రంలో కొందరు పోలీస్ అధికారులు వారి బాధ్యతల్ని విస్మరించారు.చట్టపరంగా,న్యాయబద్ధంగా ఏపి పోలీస్ మాన్యువల్ ప్రకారం పనిచేయడం మర్చిపోవడం చాలా బాధాకరం అన్నారు.యర్రగొండపాలెంలో చంద్రబాబును అడ్డుకోవడానికి మంత్రి సురేష్ చేసిన విచిత్ర విన్యాసాలు పోలీసులకు కనిపించలేదా? మంత్రిపై ఫిర్యాదు చేస్తే ఎఫ్ఐఆర్ లో ఆయన పేరు తీసేస్తారా? అని మండిపడ్డారు.యర్రగొండపాలెంలో జరిగిన దానిపై గవర్నర్ కు ఫిర్యాదు చేయబోతున్నామన్నారు.చంద్రబాబుకు రక్షణా ఉన్న భద్రతాధికారి తల పగిలిందని ఢిల్లీలోచెబితే,ఏపి డిజిపికి తలవంపులు కాదా? అని రామయ్య ఎద్దేవ చేశారు.చంద్రబాబు పల్నాడు పర్యటనలో శాంతిభద్రతలకు సంబంధించి చిన్న అపశృతి తలెత్తినా డిజిపి హైకోర్టుకు సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.చంద్రబాబును వైజాగ్ విమానాశ్రమంలో ఎలా అడ్డుకున్నారో...అనపర్తిలో 7కిమీ ఎందుకు నడిపించారో,యర్రగొండపాలెంలో ఎలా ఫెయిల్ అయ్యారో అన్నింటినీ ఆధారాలతో సహా కోర్టు ముందు ఉంచుతామని చెప్పారు.పరిస్థితి హైకోర్టు వరకు తెచ్చుకోవద్దని కూడా డిజిపిని హితవు పలుకుతున్నామని తెలిపారు.డిజిపి ఇలాంటి ముఖ్యమంత్రికి కాకుండా చట్టానికి,ప్రజలకు సేవచేస్తే బాగుంటుందని హితవు పలికారు.డిజిపి చట్టానికి,ప్రజలకు సేవచేస్తే బాగుటుందని హితవు పలికారు.యర్రగొండపాలెంలో కూడా పోలీసులు ప్రతిపక్షనేతకు రక్షణగా ఉన్న టిడిపి వారిని కంట్రోల్ చేస్తున్నారుకానీ,చొక్కావిప్పిన మంత్రిని,చంద్రబాబును అడ్డుకోవడానికి వచ్చిన అల్లరిమూకల్ని కట్టడి చేయలేదని విమర్శించారు.డిజిపితో పాటు,పల్నాడు జిల్లా ఎస్పీకి కూడా చంద్రబాబు పర్యటనకు సంబంధించి సమాచారం ఇస్తున్నామని తెలిపారు.చంద్రబాబు పల్నాడు మూడు రోజుల పర్యటనలో శాంతిభద్రతలకు సంబంధించి చిన్న సమస్య తలెత్తినా,పర్యటనకు చిన్న ఆటంకం కలిగినా డిజిపిపై హైకోర్టులో రిట్ వేస్తామని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య స్పష్టంచేశారు.

# తాడిపత్రిలో మున్సిపల్ కార్యాలయం ముందు దీక్ష కొనసాగిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో** టీడీపీ నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రిలోని మున్సిపల్ కార్యాలయం వద్దే దీక్ష కొనసాగిస్తున్నారు. డిమాండ్లను పరిష్కరించే వరకు దీక్ష కొనసాగిస్తానని జిల్లా కలెక్టర్ వచ్చి చర్చలు జరిపే వరకు దీక్షను కొనసాగిస్తానని ప్రభాకర్‌రెడ్డి చెబుతున్నారు. మంగళవారం కూడా మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్ష కొనసాగించారు. వివరాల్లోకి వెళితే.. మున్సిపల్ కార్యాలయం వద్ద వివిధ సమస్యలపై వివిధ సమస్యలపై వంటా వార్పు కార్యక్రమం నిర్వహించాలని జెసి ప్రభాకర్‌రెడ్డి సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటికి రాగానే పోలీసులు బలవంతంగా ఆయన ఇంటికి తీసుకెళ్లి హౌస్ అరెస్టు చేశారు. సోమవారం రాత్రి జేసి ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద డివైడర్ల మధ్య రాత్రి నిద్ర చేశారు. అర్ధరాత్రి సమయంలో పోలీసులు ఆయనను బలవంతంగా మళ్లీ ఇంటికి తీసుకెళ్లారు. అయితే జెసి ప్రభాకర్‌రెడ్డి మళ్లీ బయటకు వచ్చి మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం రాత్రి బస చేసి మంగళవారం ఉదయం స్నానాలు కూడా అక్కడే కొనసాగించారు. జిల్లా అధికారులు వచ్చి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు దీక్షను కొనసాగిస్తానని జెసి ప్రభాకర్‌రెడ్డి చెబుతున్నారు. తాడిపత్రిలో ఇసుక అక్రమ రవాణా చేస్తే ట్రాక్టర్లు, టిప్పర్లు కాల్చేస్తామని జెసి ప్రభాకర్‌రెడ్డి ఇటీవల ప్రకటన చేశారు. ఆ ప్రకటన వల్లే సోమవారం రోజు మున్సిపల్ కార్యాలయం వద్ద జెసి ప్రభాకర్‌రెడ్డి ఆందోళనకు పిలుపునివ్వడంతో నిరసనకు అనుమతులు ఇవ్వడం లేదని పోలీసు అధికారులు చెబుతున్నారు. 12 డిమాండ్లకు మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జెసి ప్రభాకర్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకుంటున్నా దీక్షను కొనసాగిస్తుండటం గమనార్హం.

# సులభ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## - టిటిడి యాజమాన్యానికి డా॥పసుపులేటి హరిప్రసాద్ డిమాండ్



సులభ్ కార్మికులతో మాట్లాడుతున్న డా॥పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్లుగా ఆ శ్రీవారిని నమ్ముకుని,తక్కువ వేతనాలు ఇస్తున్నా భరించి స్వామివారి భక్తులకు సేవ చేస్తున్న సులభ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు,అలాగే వారి సమస్యలు పరిష్కరించాలని జనసేన పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ టిటిడి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.టిటిడిలో విధులు నిర్వహిస్తున్న సులభ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజులుగా విధులను బహిష్కరించి గత మూడు రోజులుగా ధర్నా చేస్తున్న విషయం విధితమే.ఈ క్రమంలో మూడవ రోజుమంగళవారం ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి ఆయన జనసేన తరపున మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి యాజమాన్యం,అధికారులు కార్మికుల విన్నపాలు నెరవేర్చాలని,తక్షణం వారికి జీతాలు పెంచడంతో పాటు,సంవత్సరం ఇచ్చే బోనస్‌లు ఇవ్వాలన్నారు.అదేవిధంగా వారికి టైం స్కేల్ వర్తింప చేసి గుర్తింపు ఇవ్వాలన్నారు.భక్తుల మల మూత్రాలు శుభ్రపరిచే వారు కూడా మనుషులేనని,వాళ్లను అంటరాని వారిగా చూడకూడదన్నారు.

# జెఇఇ మెయిన్స్‌లో నెల్లూరు విద్యార్థి లోహిత్ ఆదిత్యకు పూర్తి మార్కులు



**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జేఈఈ మెయిన్ చివరి విడత పరీక్ష తుది కీని జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) సోమవారం రాత్రి విడుదల చేసింది. ఈ నెల 6వ తేది నుంచి 15 వరకు బీటెక్ సీట్ల కోసం పేపర్-1 పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రాథమిక కీని కొద్దిరోజుల క్రితం వెల్లడించిన ఎన్‌టీఏ దానిపై అభ్యంతరాలను స్వీకరించింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి తుది కీని ఎన్‌టీఏ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. ప్రాథమిక కీలో ఇచ్చిన జవాబుల్లో మొత్తం 24 ప్రశ్నలకు సమాధానాలను మార్చినట్టు నారాయణ విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ పి ప్రమీల తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షను రాశారు. గత జనవరిలో వచ్చి స్కోర్, తాజా పరీక్షల్లో వచ్చిన స్కోర్‌లలో ఉత్తమమైన దాన్ని ఎంచుకొని ర్యాంకులను ఇస్తారు. నెల్లూరుకు చెందిన పి లోహిత్ ఆదిత్య సాయి 300కి 300 మార్కులు సాధించారు. ఆయన మొదటి 10 ర్యాంకుల్లో నిలిచే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. లోహిత్ పాఠశాల విద్య నుంచి ఇంటర్ వరకు నెల్లూరులోని నారాయణ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించాడు. జూన్ 4వ తేదిన జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదువుతానని లోహిత్ తెలిపారు. 30 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు రిజిస్ట్రేషన్ జేఈఈ మెయిన్‌లో కనీస కటాఫ్ మార్కులు నిర్ణయించి మొత్తం 2.50 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. వారు ఈ నెల 30వ తేది నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

# ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపకుంటే ఉద్యమానికి సిద్ధం

## - జెఎసి అమరావతి సెక్రటరీ పలిశెట్టి దామోదరరావు

**ఒంగోలు, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగుల సహనాన్ని అలుసుగా తీసుకుని సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారంలో ఇంకా జాప్యంచేస్తే మరో ఛలో విజయవాడ ఉద్యమానికి దారితీస్తుందని ఏపిజేఎసి అమరావతి రాష్ట్ర సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు అన్నారు. ఒంగోలు కలెక్టర్ వద్ద జిల్లా జేఎసి అధ్యక్షులు కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పలిశెట్టి దామోదరరావు పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణపై ప్రభుత్వం వైఖరి వెల్లడించాలన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవాలన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ఎప్పటిలోగా పరిష్కారిస్తారో చెప్పాలన్నారు. సిపియస్ రద్దుపై ప్రభుత్వవైఖరి స్పష్టంచేయాలన్నారు. ఆర్టీసి ఉద్యోగులకు విలీనం అనంతరం వస్తున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. షెడ్యూల్ 2 ద్వారా పిఆర్‌సి కమిషనర్ ప్రతిపాదించిన స్కేలును అమలుచేయాలని డిమాండ్ చేశారు.

మరో ఛలో విజయవాడ ఉద్యోగుల మదిలో రానివ్వకుండా చూడాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమానికి దారితీస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు ఆల్ఫ్రెండ్, జిల్లా అధ్యక్షులు విశ్వరూపచారి, కలెక్టరేట్ అధ్యక్షులు వూతకోలు శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి డేనియల్, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య, విఆర్‌ఏ అధ్యక్షులు బ్రహ్మయ్య, తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు - అపూర్వ స్పందన

## - అమలాపురానికి రాష్ట్రస్థాయిలో రెండో స్థానం

## - మంత్రి పినిపే విశ్వరూప్



**అమలాపురం, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త ):** జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంకి అపూర్వ స్పందన లభించిందని ఇందుకు మద్దతుగా నిలిచిన వారందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. సమిష్టి కృషికి ఇది నిదర్శనమని ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసం, లబ్ధిదారులకు అందిస్తున్న సహాయ సహకారాలని, ఈ కార్యక్రమంలో 70శాతం జగనన్నపై సానుకూల స్పందన లభించిందన్నారు. స్టిక్కర్లు అంటించడం, ఇంటింటికి వెళ్ళి వారితో మమేకం, మెగా సర్వేలో పార్టీ ప్రభుత్వం పట్ల , సీఎం జగన్మోహనరెడ్డికి తమ మద్దతును ప్రకటించారన్నారు. పార్టీ అధ్యక్షులు, వాలంటీర్లు, కార్యకర్తలు, జేసిఎస్ కన్వీనర్లకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెగా సర్వేలు సంపూర్ణ మద్దతు ప్రకటించారని కృతజ్ఞతలు తెలిపారు.దళితులకు ప్రభుత్వ కార్యక్రమాలు పూర్తిగా అందడం లేదని ఎంపీ చింతా అనురాధ చేసినట్లుగా వచ్చిన ఆరోపణలపై మంత్రి స్పందిస్తూ అది వాస్తవం కాదని ఖండించారు. రెండు లక్షల ఏడు వేల కోట్ల రూపాయలను డిబిటి ద్వారా లబ్ధిదారులకు తమ ప్రభుత్వం చెల్లిస్తే అందులో దాదాపు 52వేల కోట్ల రూపాయలు దళిత లబ్ధిదారులకు వెళ్లిందని మంత్రి స్పష్టం చేశారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అవినీతికి తావు లేకుండా ఏ కమిటీలు లేకుండా ఇది అమలు జరుగుతోందన్నారు. ఎంపి ఏ ఉద్దేశ్యంతో అలా, ఎందుకన్నారో గాని అది వాస్తవం కాదని ఖండించారు. అయినా ఎస్సీలకు ఇంకా చేయవలసి ఉందని అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశారన్నారు. పేదరికమే ప్రామాణికం కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రాబోవు సంవత్సరం కాలంలో తప్పనిసరిగా అవన్నీ పూర్తిచేస్తామని తెలిపారు. నిష్పక్షపాతంగా పనిచేస్తున్నాం, ఏవిధమైన అవినీతికి అవకాశం లేకుండా కనీసం లబ్ధిదారుల నుంచి గాని ఎక్కడ అక్రమాలకు, విభేదాలకు తావు లేకుండా నిష్పత్తిపాతంగా నియోజకవర్గంలో అందరికీ ఆమోద యోగ్యమైన పాలన జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఎక్కువగా లబ్ధి పొందేది ఎస్సీలేనని ఎంపి వ్యాఖ్యలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎక్కువ సంక్షేమం అందుతోందని మంత్రి విశ్వరూప్ వెల్లడించారు. మెగా సర్వేలో జగన్ నాయకత్వంలో పిల్లలు భవిష్యత్తు బాగుంటుందని వారి మద్దతు పలికేరని, ఆయన ప్రారంభించిన ఈ పథకాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలంటే మరో పదిహేనేళ్ళు సీఎంగా జగన్ని కోరుకుంటున్నారన్నారు. వాగ్దానాలు విస్పరిచే ప్రభుత్వం తమది కాదని, ఫీజు రియంబర్స్మెంట్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెడితే కోత విధించింది చంద్రబాబు అని, అలా ఎన్నో పథకాలను మసిపూసి మారేడు కాయ చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు.

సీఎం జగన్ మోహన్‌రెడ్డిని పరిపాలన చూడకుండానే ఏకపక్షంగా 151 సీట్లు ఇచ్చిన ప్రజలు ఇప్పుడు ఆ పాలను చూసి ఎంతో ముచ్చట పడుతూ మరలా జగనే సీఎం కావాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన పేర్కొన్నారు.248 మంది సచివాలయం కన్వీనర్లు 2973 మంది గృహసారథులు ఎంతో ఉత్సాహంగా కార్యకర్తలు పాల్గొన్నారన్నారు. ఇందులో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యన్నారాయణరావు, బొమ్మి ఇజ్రాయెల్, మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి, పార్టీ నాయకులు సంసాని బులినాని, బద్రి బాబ్జీ, చెల్లుబోయిన శ్రీనివాస్, కుడుపూడి బాబు, కొల్లాడి దుర్గాభాయి, షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యకు పెద్దపీట వేయాలి

## యువతే దేశ భవిష్యత్తు

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయడు

**వెంకటాచలం(నెల్లూరు) ఏప్రిల్ 25 ప్రభాతవార్త** విలువలతో కూడిన విద్యకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందిని,ఈ దిశగా పాఠశాలలు మన భారతీయ సంస్కృతిని విద్యలో భాగంగా రేపటి పౌరులకు అందించాలని భారత దేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడు పిలుపునిచ్చారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని సరస్వతి నగర్ వద్ద ఉన్న అక్షర విద్యాలయ వార్షికోత్సవ వేడుకులకు వెంకయ్యనాయడు పాల్గొన్నారు. వెంకయ్యనాయడు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రాదాయలను కాపాడుకుంటూ విలువలతో కూడిన విద్యను అందించాలని సంకల్పంతో ఏర్పాటైన అక్షర ఆ స్పూర్తి కాపాడుకోవటం అభినందనీయమన్నారు.ప్రపంచ వ్యాప్తంగా అనేక విద్య విదానాలను అద్యనం చేస్తూ అందులో ఉత్తమమైన వాటిని స్వీకరిస్తూ బావి బారత పౌరులను భవిష్యత్ భాగ్య విదాతలుగా తీర్చిదిద్దుతున్న అక్షర పాఠశాల యాజ్యమానాన్ని అభినందించారు.అక్షర గొప్పతాన్ని నారయణ సూక్తంతో తెలియజేస్తున్నారు. పేదలకు సాయం చేయటం అందరు కలిసి జీవించడానికి తోడ్పడే జాతరలు, ఉత్సవాలు నిర్వహణ వంటి ఉన్నతమైన విలువలను బోదిస్తాయని పేర్కొన్నారు.మన అట మన పాట మన భాష,యాస గోశ కట్టు బోట్టును ప్రతి ఒక్కరు అలవరుచుకోవలన్నారు.మాతృభాషను కాపాడుకోని పిల్లలన్ని



అమ్మభాష వైపు పేరేపించాలసిన భాద్యతలను తల్లి దండ్రులు తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు మ్రాత భాషలో మాట్లడేల్లా పోత్సహిస్తే అంతకు మించిన ఆనందనం లేదన్నారు. విద్యార్దులు దేశ భక్తి ఉట్టిపడేల్లా దేశ నాయకులు వేషదారణలతో నృత్యాలు చేసి అలరింపజేశారు. ఇండియా ఐడియల్ ప్రముఖ సింగర్ శ్రావణ్,తల్లి సుదాను ఎం వెంకయ్యనాయడు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సన్మానించి మోమెంట్ అందజేశారు.ఈకార్యక్రములో దీపావెంకట్, శ్రీసిటి ఎండి సన్నారెడ్డి రవీంద్రరెడ్డి అక్షర ప్రిన్సిపాల్ కుముద, వాకాటి నారయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా జగ్గయ్యపేట మల్లిఖార్జునరావు నియామకం



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణానికి చెందిన కొంకిమళ్ళ మల్లిఖార్జునరావు (మల్లు)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు విజయ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఐదేండ్లపాటు ఈపదవిలో కొనసాగుతూ రాష్ట్ర అసోసియేషన్ పటిష్టతకు కృషిచెయ్యాలని ఉత్తర్వుల్లో ఆయన ఆకాంక్షించారు. ఈసందర్భంగా మాజీమున్సిపల్ చైర్మన్, జగ్గయ్యపేట బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాం సుబ్బారావు, గౌరవాధ్యక్షులు శ్రీరాం రామకృష్ణ, కోశాధికారి యర్రం శివప్రసాదు, ఉపాధ్యక్షులు కొత్తమాసు మల్లిఖార్జునరావు, జెఆర్‌సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, శ్రీరాం సీతారామ్మూర్తి హర్షం వ్యక్తంచేస్తూ మల్లిఖార్జునరావును అభినందించారు.

# నార్పలకు సిఎం జగన్ రాక

**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 26వ తేదిన అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పలకు వస్తున్న నేపథ్యంలో ఒకవైపు అధికారులు, మరోవైపు వైసీపీనేతలు భారీ జనసమీకరణకు సిద్దమయ్యారు. వసతి దీవెన, కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి ఇక్కడికి వస్తున్నారు. వసతి దీవెనకు సంబంధించి లబ్దిదారులైన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులను అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి జిల్లా అధికారులు తరలిస్తున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సభకు రప్పించేందుకు భారీ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో శింగనమల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వైసీపీ క్యాడర్‌ను పెద్ద ఎత్తున తరలించేందుకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో మండల వైసీపీ నాయకులు భారీ సన్నాహాల్లో మునిగిపోయారు. సీఎం సభను సక్సెస్ చేయాలని పట్టుదలతో ఉన్నారు. ఇదే సమయంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం ఎమెమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తదితరులు కూడా వైసీపీ క్యాడర్‌ను సీఎం సభకు తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. సీఎం సభ ఏర్పాట్లను మంగళవారం నార్పలలో మంత్రి ఉషాశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లతో ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తలసీల రఘురామ్, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, ఆర్డీఓలు మధుసూధన్, నిశాంత్‌రెడ్డి, జె.రవీంద్ర, ఆర్ అండ్ బి ఎస్ఈ ఓబులరెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, హౌసింగ్ పిడి కేశవనాయుడు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

సిఎం సభకు సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్ గౌతమి నార్పలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఎలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు సీఎం కాన్వాయర్ ట్రైల్ రన్‌ను ఎస్పీతో కలిసి పర్యవేక్షించారు. సభ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను సంబంధిత ఇన్‌చార్జ్ అధికారులతో కలిసి మరోసారి పరిశీలించారు. వసతి దీవెన లబ్దిదారులు, తల్లిదండ్రుల కోసం సభ ప్రాంగణంలో 38 గ్యాలరీలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు, తాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలు చూసేందుకు సిబ్బందిని నియమించామన్నారు.

# కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార సంఘాల అభివృద్ధి

## -కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార సంఘాల అభివృద్ధి పరుగులు తీస్తోందని కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో 30 సహకార సంఘాలకు గాను 30 పిఏసిఎస్‌లలో రూ.12 కోట్లతో అభివృద్ధి సాధించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభానుదేనన్నారు. జిల్లాలో 425 సహకార సంఘాలకు కేవలం 20 నెలల కాల వ్యవధిలో 190 సొసైటీలకు రూ.45 కోట్లతోఅభివృద్ధి చేసి చూపించిన ఘనత కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సాధించిందన్నారు.

# ఒంగోలులో తాగునీటి పథకానికి ప్రణాళికలు

- మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు
- అమృత్-2 పథకం కింద రూ.339 కోట్లు మంజూరు
- త్వరలో పథకానికి శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి జగన్



**ఒంగోలు కార్పొరేషన్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** ఒంగోలు నగరంలో శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికై మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చొరవతో అమృత్-2 పథకం కింద రూ.339 కోట్ల నిదులతో మంచినీటి సరఫరా ప్రాజెక్టుకు మే నెలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు కమీషనర్ వెంకటేశ్వరావు తెలియజేశారు ఈపథకానికి సంబంధించిన పనులు టెండరు దశలో ఉన్నాయని, త్వరలో పనులు పూర్తి చేయడం కొరకు టెండర్లు ఆహ్వానిస్తామని అన్నారు. ఈ అమృత్ 2 పథకం ద్వారా ఒంగోలు నగరంలో భవిష్యత్తులో మంచినీటి సమస్య తలెత్తదని పూర్తిస్థాయి మంచినీటి కొరత సమస్యలు తీరుతాయని అన్నారు. అలాగే ఒంగోలు నగర పరిధిలో ఉన్న చెరువులు, పేర్నమిట్ట, పెళ్లూరు, కొప్పోలు చెరువులను తాగునీటిచెరువుఉగా మార్చడం ద్వారా కార్పొరేషన్ పరిధిలో పూర్తిస్థాయి మంచినీటి సమస్య శాశ్వతంగా తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు కమీషనర్ వెంకటేశ్వరరావు వివరించారు. పేర్నమిట, కొప్పోలు, షెళ్లూరు చెరువులకు అమృత్-2 పథకం కింద ఒక్కో చెరువుకు ఒక్క కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గుండ్లకమ్మ నుండి ఒంగోలుకు వస్తున్న తాగునీటి పైపులైన్ పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు. అమృత్ పథకం ద్వారా ఒగోలు నగరం మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత ప్రతిష్మాత్మకంగా తీసుకుని త్వరితగతిన పనులు పూర్తి చేయడం కొరకు చేస్తున్న కృషి వల్ల పనులు వేగవంతం అవుతున్నాయని అన్నారు. ఈ చర్యల వల్ల ఒంగోలు కార్పొరేషనన పరిధిలోని మంచినీటి సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఈ వేసవిలో మూడు నెలలకు ప్రజలకు తాగునీరు అందించేందుకు ఒంగోలు నగరంలోని రెండు ఎస్ఎస్ ట్యాంకులను 80శాతం మేర సాగర్ జలాలతో నింపడం జరిగిందని, ఎస్ఎస్ ట్యాంకు గరిష్ట పరిమాణం 5800ఎంఎల్ కాగా ప్రస్తుతం 4800 ఎంఎల్ నీటిని స్టోరేజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ నీటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ఈ వేసవిలో తాగునీటి కష్టాలు సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామని కమీషనర్ తెలిపారు. అలాగే నగర శివారు ప్రాంతాలకు 33వాటర్ ట్యాంకర్ల ద్వారా రోజుకు నోట్ల నోటతొంబై ఐదు ట్రిప్పుల వంతున తాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తిన ఏఈ బాలకోటయ్య మొబైల్ నెంబరు 984907314కు కాల్ చేస్తే వెంటనే తాగునీటి సమస్య తలెత్తకుండా వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచుతామని కమీషనర్ తెలియజేశారు. ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయన్న సూచనలతో ముందు జాగ్రత్తగా మంచినీటి సమస్యలు తలెత్తకుండా అన్ని కోణాలలో ఆలోచించి ప్రణాళికలు రూపొందించడం ద్వారా ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సమస్యను తలెత్తకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ, సిపిఎం సమరశంఖం

## - మోడీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి - సిపిఐ, సిపిఎం నేతల పిలుపు



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఐ నేత కె.రామకృష్ణ, చిత్రంలో సిపిఎం రాష్ట్ర నేతలు బాబురావు

**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో** ప్రధాని మోదీని గద్దె దింపాలని దేశాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిస్తూ సిపిఐ, సిపిఎం ఉభయ కమ్యునిస్టు పార్టీలు ఈ నెల 14 నుంచి 30 వరకు దేశ వ్యాప్తంగా నిరసనలు, ప్రచార భేరి కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఉమ్మడి కమ్యునిస్టు పార్టీలు భారీ బహిరంగ సభ నిర్వహించాయి. సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శిలు శ్రీరాములు, రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు బాబురావ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, సిపిఎం రాష్ట్ర నాయకుడు ఓబులు, సిపిఐ, సీపీఎం జిల్లా కార్యదర్శిలు జాఫర్, రాంభూపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేతలు కె.రామకృష్ణ, బాబురావులు మాట్లాడుతూ.. భారతదేశానికి నరేంద్ర మోదీ మరోసారి ప్రధానమంత్రి అయితే దేశంలో ప్రజాసా ్వమ్యానికి మనుగడ ఉందన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్‌కు భారత రాజ్యాంగంపై నమ్మకం లేదని 1950 జనవరి 26న అది అమలైన రోజేవారు వ్యతిరేకించారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. 9 ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రధాన మోదీ దేశానికి ఏమి చేశాడో.. చెప్పాలన్నారు. 70 ఏళ్ల భారతదేశ చరిత్రలో 2014 వరకు ఉన్న ప్రధాన మంత్రులు 47 లక్షల కోట్లు అప్పు చేస్తే నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక కేవలం 9 ఏళ్లలో 150 లక్షలకు పెరిగిందని విచారం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ దేశాన్ని అప్పుట్లో ముంచేశాడని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రెండేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పి మోదీ కనీసం వారి ఆత్మహత్యలు నిలువరించలేకపోయాడన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం 32 మంది బలిదానమయ్యారని ఆనాటి కమ్యునిస్టు ప్రజా ప్రతినిధులు తరిమెల నాగిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, శివాఖ ఉక్కు కోసం రాజీనామాలు చేసి పోరాడారని గుర్తు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే అటు దేశం ఇటు రాష్ట్ర రాజకీయాల్లో మార్పు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, సీపీఎం జిల్లా నాయకుడు నల్లప్ప, ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

హైదరాబాద్-షోలాపూర్-హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు :

హైదరాబాద్-షోలాపూర్-హైదరాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 07003/04 ప్రత్యేక డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ నెల 24 సోమవారం నుంచి మే 14 వరకు ప్రతి ఆదివారం హైదరాబాద్ నుంచి ప్రతి రోజు ఉదయం 6:00 గంటలకు బయల్దేరి, మధ్యాహ్నం 12:20 గంటలకు షోలాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో షోలాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07004 వేసవి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు షోలాపూర్ నుంచి మధ్యాహ్నం 1:20 గంటలకు బయల్దేరి, హైదరాబాద్‌కు రాత్రి 8:30 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గ మధ్యంలో బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేడం, వాడి, షాబాద్, గుల్బర్గా, గంగాపూర్, అకల్కోట్, తిలాతీ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

బందరు-కర్నూలు-బందరు ప్రత్యేక రైళ్లు :

మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్07067 వేసవి ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు మే 02 నుంచి జూన్ 29 వరకు ప్రతి శని, మంగళ, గురువారాల్లో రాత్రి 8:00 గంటలకు మచిలీపట్నం నుంచి బయల్దేరి, కర్నూలుకు మరుసటి రోజు ఉదయం 7:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 వేసవి ప్రత్యేక ట్రై వీక్లీ ఎ క్స్‌ప్రెస్ రైలు మే 03 నుంచి జూన్ 30 వరకు ప్రతి ఆ ది, బుధ, శుక్ర వారాల్లో కర్నూలు నుంచి రాత్రి 7:00 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7:05 గంటలకు మచిలీపట్నంకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సరావుపేట, దొనకొండ మర్కాపురం కంభం గిద్దలూరు నంద్యాల డోన్‌లలో నిలుస్తాయి.

ముజాఫర్‌పూర్-యశ్వంతపూర్-ముజఫర్ పూర్ ప్రత్యేక రైళ్లు :

ముజఫర్ పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 05271 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు మే 05 నుంచి 26 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3 :30 గంటలకు ముజఫర్ పూర్ నుంచి బయల్దేరి ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి ముజఫర్ పూర్ వెళ్లే నెంబర్ 05272 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు మే 08 నుంచి 29 వరకు ప్రతి సోమవారం ఉదయం 7:30 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి బుధవారం మధ్యాహ్నం 12:00 గంటలకు ముజఫర్ పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో హాజీపూర్, పాటలీపుత్ర అరా, బాక్సార్, మొగల్ సరాలు, అలహాబాద్, మాణిక్‌పూర్, సత్నా, కత్నీ, జాబల్పూర్, నరసింగపూర్, పిపారియా, ఇటార్సి, నాగ్ పూర్, బల్హార్షా, సిర్పూర్‌కాగజ్ నగర్, రామగుండం, ఖాజీపేట, జనగాం, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్) గుత్తి, అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

బరౌనీ-యశ్వంతపూర్-బరౌనీ ప్రత్యేక రైళ్లు :

బరౌనీ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 05215 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు మే 06 నుంచి 27 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు బరౌనీ నుంచి బయల్దేరి సోమవారం సాయంత్రం 4:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి బరౌనీ వెళ్లే నెంబర్ 05216 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ మే 4 నుంచి 30 వరకు ప్రతి మంగళవారం ఉదయం 7:30 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి గురువారం మధ్యాహ్నం 12:30 గటలకు బరౌనీ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో మొకామా, భక్తియార్‌పూర్, పాట్నా, ఆరా, బాక్సార్, మొగల్ సరాయి, అలహాబాద్, మణిక్ పూర్, సత్నా, కత్నీ, జాబల్పూర్, నరసింగపూర్, పిపారియా, ఇటార్సి, నాగ్‌పూర్, అల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, రామగుండం, ఖాజీ పేట, జనగాం, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# నీ ఉద్యమ నాటకం ఆపవా బొప్పరాజు?

## - మహిళా తహాశీల్దార్‌పై దాడి చేసినపుడు ఏమైపోయావు..

### రెవెన్యూ జాక్ రాష్ట్ర చైర్మన్ విఎస్ దివాకర్

**విజయవాడ, ఏప్రియల్ 25, ప్రభాతువార్త' :** అమరావతి జెఎసి పేరుతో బొప్పరాజు వెంకటేశ్వర్లు చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక ఆందోళన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జెఎసి తీవ్రంగా ఖండిస్తుందని ఎపి రెవెన్యూ జాక్ రాష్ట్ర చైర్మన్ విఎస్ దివాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణాలో అశ్వద్దామ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం చేయమని సమ్మె చేస్తే, విలీనం చేసే ప్రసక్తి లేదని తెలంగాణ ముఖ్యమంత్రి చెబితే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అడగకుండానే ఆర్టీసి'ని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసి'ని బలోపేతం చేశారన్నారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో 4000 మందిని విఆర్ఏ'లను విఆర్వో'లుగా, డిప్యూటి తహసీల్దార్‌లకు డిప్యూటి కలెక్టర్లుగా పదోన్నతి కల్పించినందుకా.. ఈ ఉద్యమం అన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ధర్నాలో మా సభ్యులు పాల్గొనలేదన్నారు. 6 నుండి 7 నెలలకు ఒకసారి జీతం వస్తుంటే వారికి ఉద్యోగ భద్రత లేకుండా ఉంటే ఏనాడు ఉద్యమం చేపట్టని బొప్పరాజు ఈ నాడు ఈ ఉద్యమ నాటకం ఏమిటని ఇతని అవినీతి చరిత్ర త్వరలోనే పూర్తిగా బయట పెడతామని హెచ్చరించారు.

# పేదలకు మేలు చేసే ప్రభుత్వమిది

## బలహీన వర్గాల హృదయాలలో నిలిచిన సిఎం జగన్: ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**సంబేపల్లె, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంలో మూడో రోజు ఉదయం 5.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు విరామం లేకుండా సుమారు 600 పైఆ ఇళ్లను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సందర్శించారు. ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా ప్రేమ, ఆప్యాయతలతో ఇంటింటా అందరినీ పలకరిస్తూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వెళ్లారు. స్తానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమస్యలపై ప్రజలతో మమేకమైన ఆయనకు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. బడుగు, బలహీన వర్గాల హృదయాలలో సీఎం జగన్ నిలిచారని ఈ సందర్భంగా వివరించారు. ఆయన వెంట డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మీ, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, గొర్ల రమేష్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ నాయక్, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రాష్ట్ర కార్యదర్శి వడ్డీ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ రామరాజు, లయన్ ఎర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, వాయల్పాటి ఆనంద్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, శివారెడ్డి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ బుల్లి వెంకటరమణలతో కలిసి ఆయన గడప గడపకు మన ప్రభుత్వాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాండ్లపల్లె, కొండ్రువాండ్లపల్లె, బండకాడ మాలపల్లె, నరసారెడ్డిగారిపల్లె, ఒంటిల్లు బిడికి, వడ్డెపల్లె, బలిజపల్లె, కొత్తపల్లె బిడికి, దండూరు వాండ్లపల్లె, రఘుపతిఇండ్లు, కొత్తవడ్డెపల్లె, బుర్రావాండ్లపల్లె, గాలివీటి ఇండ్లు, తాటిగుంట హరిజనవాడ, నాగిరెడ్డిగారిపల్లెలలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటా పర్యటన చేపట్టారు. గాండ్లపల్లెలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి అపూర్వ ఆదరణ లభించింది. ఈ సందర్భంగా పలువురు జగన్ ప్రభుత్వం తమకు లబ్ధి ఎంత మేరకు చేకూరిందో వివరించారు. గాండ్లపల్లె, సప్తగిరి, నేతాజీ, లక్ష్మీ, ఆంజనేయ డ్వాక్రా సంఘాలకు ఒక్కో విడతలో రూ.5.40లక్షల చొప్పున మూడు విడతలుగా మొత్తం కలిపి రూ.16.20లక్షలు లబ్ధి వైఎస్ఆర్ ఆసరా కింద ఆర్థిక సహాయం అందిందని అక్క చెల్లెమ్మలు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. కొండ్రువాండ్లపల్లె శివాలయంలో శ్రీకాంత్‌రెడ్డి పూజలు నిర్వహించి గడప గడపకు ప్రారంభించారు. అలాగే బండకాడమాలపల్లె ప్రజలు శ్రీకాంత్‌రెడ్డిని అక్కున చేర్చుకొని సంతోషం వ్యక్తం చేశారు. నరసారెడ్డిపల్లె సమీపంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వరి భాయి, ఎంపీడీవో నరసింహులు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, కిశోర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, రమణారెడ్డి, శంకరయ్య నాయుడు, డీలర్ వెంకటేశ్వరనాయుడు, తిరుపాల్ నాయక్, ఆనంద్‌రెడ్డి, మహేశ్వర, నాగరాజు, సర్పంచ్ దండు నాగభూషణ్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు సురేష్‌ను అభినందిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్.

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జగ్గయ్యపేట క్రీడాకారుడు సురేష్ ప్రతిభ

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయిలో విశాఖపట్నం ఆంధ్రా విశ్వవిద్యాలయం ఇండోర్ స్టేడియంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో యువ క్రీడాకారుడు గొట్టే సురేష్ రజిత పతకం సాధించాడు. ఈసందర్భంగా మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని తన నివాసంలో అభినందించారు. ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించిన ఈపోటీల్లో 83 కిలోల విభాగంలో ద్వితీయ స్థానంతో రజిత పతకాన్ని సాధించిన సురేష్ తండ్రి గొట్టే నాగరాజు జగ్గయ్యపేట మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ కాగా రాజగోపాల్ తండ్రి కుమారులను అభినందిస్తూ, సురేష్‌కు అన్ని విధాలుగా సహాయ, సహకారాలను అందిస్తానని, జగ్గయ్యపేటకు ఖ్యాతి తెచ్చేలా జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీలకు కూడా శిక్షణ పొందాలని సూచించారు. కోచ్ డి దినేష్, ఎస్ కొండలను కూడా ప్రశంసించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, టిడిపి నాయకులు ఇర్రి నరసింహారావు, కర్ల జోజి, నంబూరి శ్రీనివాసరావు, రాటకొండ శేషగిరి, ఎనికే గోపియాదవ్, దూబన సైదులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజగోపాల్ మంగళగిరి ఎంఎస్ఎస్ భవన్‌లో జరిగిన నియోజకవర్గ సమన్వయకమిటి సమావేశంలో పార్టీ పరిశీలకునిగా పాల్గొని ఈనెల 27 నుండి పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పాల్గొనే గుంటూరు ఫార్లమెంట్ తాడికొండ నియోజవర్గంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

# సూడాన్‌లో చిక్కుకున్న తెలుగువారు స్వస్థలాలకు చేరే వరకూ అండగా నిలవాలన్న సిఎం జగన్

**సచివాలయం. ఏప్రిల్ 25. ప్రబాతవార్త.** సుడాన్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా వెనక్కి రప్పించి, వారి స్వస్థలాలకు చేరేంత వరకూ అండగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అంతర్యుద్ధం కారణంగా సుడాన్‌లో ఉన్న తెలుగువారిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని తెలుగువారిని సురక్షితంగా వెనక్కి రప్పించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలనా న్నరు. స్వదేశానికి రాగానే తెలుగు ప్రజలను వారి స్వస్థలాలకు పంపించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం సమయంలో వ్యవహరించిన మాదిరిగానే తెలుగు వారికి విమాన టిక్కెట్లు, ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సూడాన్ నుండి ఇండియా ఎయిర్ పోర్ట్‌కు వచ్చిన తెలుగు వారిని రిసీవ్ చేసుకొని అక్కడ నుండి వారిని వారి స్వస్థలాలకు చేరుకునే వారకూ కూడా వారికి అండగా నిలవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. సుడాన్‌లో ఇప్పటి వరకూ సూమారు 56 మంది తెలుగువారు ఉన్నట్లు తెలుస్తుందన్నారు.

# సంక్షేమ పథకాలతో ప్రజల నమ్మకాన్ని చూరగొన్న సర్కారు

## కుల, మతాలను విడగొట్టడమే బిజెపి పని : మంత్రి తలసాని




బిఆర్ఎస్ ఆవిర్భావ సమేళ్కనంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్ (గోషామహాల్), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** గోషామహాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిషోర్‌వ్యాస్ బిలాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆవిర్భావ, సమ్మేళనం ఎగ్జిబిషన్ మైదానంలో అంగరంగ వైభవంగా కొనసాగింది. ముందుగా పార్టీ జెండాను సభా ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగసభను ఉద్దేశించి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గులాబి పార్టీ ప్రజలకు నమ్మకాన్ని కలిగించింది. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. గోషామహల్‌లో బిజెపి గెలిచిన తరువాత ఎమ్మెల్యే రాజాసింగ్ మాత్రం గోషామహల్‌ను గాలికి వదిలారన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి వచ్చిన గెలిపించాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. అమిత్‌షాకు కులాలను, మతాలను విడగొట్టడం వారి ఎజెండా అని అన్నారు. గోషామహల్‌లో కాంగ్రెస్ పార్టీ చచ్చిపోయిందన్నారు. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిషోర్‌వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో బేగంబజార్‌లో ఎంతోమంది సంతోషంగా వ్యాపారాలు చేసుకుంటున్నట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్టంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉత్తరభారతీయులు బిఆర్ఎస్‌కు అండగా ఉంటారన్నారు. మాజీ ఇన్‌చార్జి ప్రేమ్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధిష్టానం మేరకు అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యమ నేత, ఆర్వీమహేందర్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జెండాను గోషామహల్ ఎగురవేయాల్సిన అసన్నమైందన్నారు. ప్రజలకు అనేక సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల వద్దకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గడ్డం శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూమతం పేరిట వచ్చే పార్టీలకు ప్రజలు తగ్గిన రీతిలో గుణపాఠం చెప్పాలన్నారు. ఈసమావేశంలోమాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త, బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్, పూజావ్యాస్, ముత్యాల గోవింద్‌రాజ్, జి.యాదగిరి, క్రాంతి, ఎస్.ధన్‌రాజ్ మాదిగ, జి.నంద్‌కుమార్, కె.శ్రీనివాస్‌గౌడ్, మనోహర్‌గైక్వాడ్, పప్పు, ప్రదీప్, శంకర్, ఎ.ఆర్.వినోద్, శీలంసర్వసతి వందలాదిమందినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ జగద్గురువు ఆదిశంకరాచార్య

## అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** భారతీయ సనాతన ధర్మసారధి ఆది శంకరాచార్య అని, ఆయన వేద భాష్యాలు పరమ ప్రామాణీకమని అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి అన్నారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో శతాబ్ధి పూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా తత్వవేత్త జగద్గురువు ఆది శంకరాచార్య జయంతి కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాలినడక పర్యటించి శంకరాష్టకం, కనకధారస్రోత్రం వంటి పలు దేవతల ప్రార్ధనా శ్లోకాలను తన 12 యేళ్ల వయస్సులోనే అందించిన ఆది గురువు అని ఆమె వివరించారు. తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ గుండవరపు దేవీప్రసాద్ మాట్లాడుతూ సర్వజీవులలోనూ ఆత్మ ఒక్కటే అని భేదాలు లేవన్న ఆదిశంకరుని మార్గం అనుసరణీయమని అన్నారు. కళా విఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ ఆదిశంకరాచార్య దేశంలో నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలు సనాతన ధర్మపరిరక్షణకు స్థాపించారని, ఆ పిఠంలో ఒక్కటైన శృంగేరి పీఠాధిపతి నియంత్రణలో ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయానికి తాను ధర్మాధి కారిగా కావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ, కుప్ప శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ హక్కు చట్టంచేసి రాజ్యాంగ బద్ధం చేయాలి: ప్రొ. హరగోపాల్

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న తరుణంలో ఉద్యోగ హక్కు చట్టం చేసి దాన్ని రాజ్యాంగ బద్ధం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశం స్థాయికి భారతదేశం అందుకోబోతున్నది ఎంత నిజమో ప్రపంచంలో అత్యధిక నిరుద్యోగులున్న దేశం అనేది కూడా అంతే నిజమని అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఉద్యోగ హక్కు చట్టం చేసి రాజ్యాంగ బద్ధం చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం వేదిక ఉమ్మడి రాష్ట్రాల జిల్లా కన్వీనర్ రాఘవాచారి అధ్యక్షతన జరిగింది.

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యల నివారణకు ప్రభుత్వాలు, విధానకర్తలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత యుపిఏ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను గాలికి వదిలేసిందని, అయితే మేము అధికారంలోకి వస్తే దేశంలో సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలిస్తామని ప్రకటించిన ఎన్‌డిఏ పాలకులు పట్టించుకోవడం మానివేశారని విమర్శించారు. తనకు తాను ఉద్యమ పార్టీకిగా ప్రకటించుకున్న బిఆర్ఎస్ పార్టీ కూడా ఇంటికో ఉద్యోగం అని ప్రకటించి యువతరానికి ఎన్నో ఆశలు కల్పించిందని, అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిందని అన్నారు. దేశంలో ప్రస్తుతం అమలవుతునన విధానాలు ఉద్యోగ కల్పనకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా సరళీకరణ ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల వల్ల కార్పొరేట్ శక్తులకు బలవుతున్నారనే విషయాన్ని ఆలోచించడం లేదన్నారు. తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ సహజ హక్కును, రాజ్యాంగ గ్యారెంటీ చేసిన హక్కులను సైతం దెబ్బతీస్తు మనుషులకు కేవలం బాధ్యతలే ఉంటాయనే విధంగా పాలకపక్షాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. యువత అంప పనిగంటలు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటివి ఆలోచించకుండా ప్రైవేట్ రంగానికి రెక్కలు ముక్కలు చేసుకునే దృష్టికి వచ్చారని అన్నారు. ప్రైవేట్ రంగంవైపు మొగ్గుచూపుతున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌విధానాలను ముందుకు తీసుకువచ్చారని విమర్శించారు. కార్యక్రమంలో మానవహక్కులవేదిక కోఆర్డినేటర్ ఎస్.జీవన్‌కుమార్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నేత శ్రీనివాస్, ప్రొఫెసర్ పద్మజాషా, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, కేఎంపిఎస్ రాష్ట్ర నేత బండారి లక్ష్మయ్య, ప్రొఫెసర్ డి.నర్సిం హారెడ్డి, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి, ఐఎఫ్‌టియు నేత ఎస్ఎల్.పద్మ, కెవిఎస్.ప్రదీప్, వేదిక నేతలు టిబి.స్వామి, తిమ్మప్ప, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిమలు, తాయెత్తులను నమ్ముకున్న

# హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావును బాధ్యతల నుండి తప్పించాలి

## చీఫ్ సెక్రటరీకి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టే వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై నమ్మకం లేక, తాయెత్తులు, మహిమలను నుమ్ముకునే గడాల శ్రీనివాసరావు హెల్త్ డైరక్టర్ పదవికి అనర్హుడని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. డైరక్టర్ పదవి నుండి శ్రీనివాసరావును తప్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మంగళవారం ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి లేఖ రాశారు. శ్రీనివాసరావు పదే పదే తప్పుడు ప్రకటనలతో డైరక్టర్ హోదాను దిగజారుస్తున్నారన్నారు. గత కొన్ని నెలలుగా హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు విచిత్రమైన ప్రకటనలు, వేషధారణలతో తన పదవిని, అలాగే ప్రభుత్వ కార్యక్రమాలను కించపరిచేలా ప్రకనటలు చేసి రాష్ట్ర సర్కార్‌కు చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. క్రిస్టమస్ రోజున ప్రభుత్వం ఇచ్చే టీకాల వల్ల కాకుండా ప్రభువు దయతో కరోనా తగ్గిందని వ్యాఖ్యానించారని చెప్పారు. ప్రభుత్వాలు పెద్ద ఎత్తున చేపట్టిన టీకా కార్యక్రమంపై ప్రజల్లో చులకన భావం కలిగేటట్లు మాట్లాడారన్నారు. అలాగే ఫిబ్రవరి 12న చిన్నప్పటి నుండి తాన పెరుగుదల అంతా నక్సల్స్ అడుగు జాడల్లో జరిగిందని, తుపాకీ పట్టుకునే వాడినని, దారి తప్పి స్టెతస్కోపు పట్టుకున్నానని చెప్పడం విచిత్రంగా ఉందని తెలిపారు.

ఈ నెల 17వ ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ తాయెత్తు కట్టించుకోవడం వల్ల తనకు తగిలిన గాయాలు తగ్గాయని, దాని మహిమతోనే ఈ రోజు ఈ డైరెక్టర్ స్థాయిలో ఉన్నానని చెప్పడం విడ్డూరంగా ఉందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలపై నమ్మకంలేని, తాయెత్తులను నమ్ముకున్న శ్రీనివాసరావు డైరెక్టర్‌ను పదవి నుండి తొలగించి ఆరోగ్య కార్యక్రమాలపై నమ్మకం ఉన్న వ్యక్తిని నియమించాలని ఆ లేఖలో సీఎస్‌ను కోరారు.

# ముంబైలో 'మ్యూజిక్ స్కూల్' ట్రైలర్

మ్యూజిక్ ఆఫ్ మ్యూజికల్ జర్నీగా ఫన్ డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే చిత్రంగా మ్యూజిక్ స్కూల్ రూపొందుతోంది. ముంబైలో విజయ్ దేవరకొండ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు.. దర్శక,నిర్మాత పాపారావు బియ్యాల, శ్రియాశరణ్, శర్మన్ జోషి, గ్రేసీ స్వీమి, ఓజు బారువా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ట్రైలర్‌ను విజయ్ దేవరకొండ డిజిటల్‌గా ఆవిష్కరించారు. ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇళయరాజా సంగీతం అందించారు.. ఆసక్తికలిగించేడ్రామా, నవ్వించే సన్నివేశాలు,, వినోదాన్ని పంచే దృశ్యాలతో ట్రైలర్ ఆకట్టుకుంటోంది.. ఈచిత్రంలో శ్రియాశరణ్,శర్మోన్ జోషి,



సంగీత, నృత్య టీచర్లుగా నటించారు.. గ్రేసీ గోస్వామి ఓజు బారువాతో పాటు మరికొంతమందికి ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్ పూరుతో ఓ మ్యూజికల్ ప్లేని ఏర్పాటు చేస్తారు. సమాజం, టీచర్లు, తల్లిదండ్రులు పిల్లలపై పెంచుతున్న ఒత్తిడి నుంచి కాస్త రిలీఫ్ ఇవ్వటం కోసం మ్యూజిక్, డాన్స్ టీచర్లు చేసిన ప్రయత్నం మెప్పిస్తోంది.. శ్రియాశరణ్, ప్రకాష్‌రాజ్ కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని యామిని ఫిల్మ్స్ నిర్మిస్తోంది.. హిందీ, తెలుగులో తెరకెక్కించారు. తమిళంలోకి అనువదించారు.. మే12న పివిఆర్ ద్వారా హిందీలో విడుదల చేస్తున్నారు. తెలుగులో దిల్‌రాజుఈచిత్రాన్ని విడుదలచేస్తున్నారు.


# ఏజెంట్ లార్జ్ యాక్షన్ మూవీ

**అఖిల్ అక్కినేని, సురేందర్‌రెడ్డి కాంబినేషన్‌లో రాబోతున్నయాక్షన్ ఎంటర్‌టైనర్ ఏజెంట్.. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సురేందర్2 సినిమా పతాకాలపై సుంకర రామబ్రహ్మం నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన బాలీవుడ్ స్టార్ డినో మోరియా మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**

ఇందులోనే నేను రా ఏజెంట్ పాత్ర పోషించాను.. అయితే వ్యవస్థలోతనకు జరిగిన ద్రోహం కారణంగా వ్యవస్థకు ఎదురుతిరిగి, వ్యవస్థపై పగ తీర్చుకునే పాత్ర ఇది.. తను ప్రత్యేక శిక్షణ తీసుకున్న పవర్ ఫుల్ ఏజెంట్.. కానీ తనకు జరిగిన ద్రోహం కారణగా ఈవిల్‌గా మారిపోతాడు.. తనలో చాలా మా ్యడ్‌నెస్ ఉంటుంది.. సురేందర్‌రెడ్డి గారు ఈ పాత్రను చాలా అద్భుతంగా డిజైన్ చేశారు. నా పాత్రలో చాలా ఎమోషన్ డ్రామా ఉంటుంది. ఈ కథ విన్నపుడే చాలా బాగా నచ్చింది.. తెలుగులోకి ఇదేబెస్ట్ స్క్రిప్టు అని నిర్ణయించుకున్నాను. కథ చాలా ఆసక్తికరంగా ఉంటుంది.ఇది ముగ్గురు ఏజెంట్స్ కథ. ఇందులో నేను విలన్‌గా మారటానికి కూడ ఒక కారణం ఉంది.. కథలో చాలా ప్రాధాన్యత ఉన్న పాత్ర.. మమ్ముట్టి గారితోపని చేయటం చాలా గొప్పగా అన్పించింది.. ఆయన్ని సెట్స్‌లో అలా చూస్తూ ఉంటాను. ఇందులో ఆయనకు ఎదురుతిరిగే పాత్ర చేశాను.. అది పెద్ద సవాల్‌గా అన్పించింది.. నా బెస్ట్ ఇవ్వటానికి



ప్రయత్నించాను..ఆయన అప్పటికీ ఇప్పటికీ ఏం మారలేదు.. ఆయన్ని మొదటి సారి బండాఫెస్ట్‌లో కలిసినపుడు దుల్కర్ కంటే యంగ్‌గా కన్పించారు.. ఇదే విషయం ఆయనకు చెబితే నవ్వేశారు. నా వరకూ ఆయన నా టీజర్ నేను.. ఆయన స్టూడెంట్‌ని. ఈచిత్రంలోగాడ్ పాత్ర కోసం కొన్ని మ్యాడ్ క్యారెక్టర్స్‌ను చూశాను.. హాలీవుడ్ సినిమాలు చూశాను.. అలాగే విక్రమ్ లో రోలెక్స్ పాత్రను పరిశీలించాను..నా పాత్రలో కూడ మ్యాడ్‌నెస్ ఉంటుంది. నేను ఎంత హోమ్‌వర్క్‌చేసినా సురేందర్‌రెడ్డిగారు ఇంకాఎక్కువ కావాలి అని అడిగేవారు.. ఇందులో ప్రతిదీ లౌడ్ లార్జ్ ఎక్స ియిటింగ్‌గా ఉంటుంది..అఖిల్ గురించి చెప్పాలంటే రామ్‌చరణ్ నా ఫ్రెండ్... ఆయన ద్వారా అఖిల్‌ను ఒకసారికలిశాను.. ఇప్పటికీ ఆయన చాలా లిటిల్ బాయ్‌గా కన్పించారు. కానీ ఏజెంట్ సెట్‌లోఅఖిల్‌ని చూసి ఆశ్చర్యపోయా... చాలా అద్భుతంగా కన్పించాడు..చాలా హార్డ్‌వర్క్‌చేశాడు.. తనలుక్ మొత్తం మార్చేశాడు. తన డిడికేషన్‌కి హ్యాటా ్ఫ్. కాగా ఈచిత్రం షూటింగ్‌లో ఉన్నపుడే నాకు బిగ్గెస్ట్ కాంప్లిమెంట్ మమ్ముట్టి గారి నుంచి వచ్చింది. డైరెక్టర్ కట్ చెప్పిన తర్వాత మమ్ముట్టి గారు నన్నుచూసి ఫెంటాస్టిక్ చాలా అదు ్భతంగా చేశావు. అన్నారు.. ఆ మాటలను ఎవరైనా రికార్డుచేసిఉంటే బావుండేదనిపించింది.. ఇదిలైఫ్‌టైమ్ మెమరీ.






# అందరినీ అలరించే 'రామబాణం'

**మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ భారీస్థాయిలోనిర్మిస్తునానరు.. వివేక్ కూచిభోట్ల సహనిర్మాత.. గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్ననేపథ్యంలోహీరోయిన్ డింపుల్ హయతితో ఇంటర్వ్యూ విశేషాలు.**



**రామబాణం.. ప్రాజెక్టులోకిఎలా వచ్చారు?**

కిలాడీ సినిమాచేస్తున్నపుడే ఈచిత్రానికి సైన్ చేశాను.. కిలాడీలోచాలా గ్లామరస్‌గా కన్పించాను. ఈసినిమా చూసిన తర్వాత దర్శకుడు శ్రీవాస్‌గారు ఎందుకో భైరవిలా అన్పించటం లేదనే సంకోచం వ్యక్తం చేశారు.. రెండుసార్లు స్క్రీన్ టెస్టు చేసినతర్వాత ఇందులో భైరవి పాత్రకు సరిపోతాననే నమ్మకం కుదిరిన తర్వాతే ఎంపిక చేశారు.

**మీ నిజ జీవితానికి, ఈ పాత్రకు డిఫరెన్స్ ఏంటి?**

ఇందులో అర్బన్ అమ్మాయిగా కన్పిస్తా.. నా పాత్ర పేరు భైరవి.. తను వ్లాగర్. నిజజీవితంలో అయితే నేను సోషల్‌మీడియాకి దూరంగా ఉంటాను.. కాబట్టి ఈ పాత్ర నాకు కొత్తగానే అన్పించింది.. రీల్స్, వ్లాగ్స్ చేయటంలో ఫన్ జనరేట్ అయ్యింది. ఇందులో చాలా మంది సీనియర్ ఆరిస్టులు ఉన్నారు. వారందరితో కలిసి వ్లాగ్ చేయాలి.. ఇది చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది.. రామబాణం అందరినీ అలరించే ఎంటర్‌టైనర్.

**గోపీచంద్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

గోపీచందగారు చాలా తక్కువగా మాట్లాడతారు.. పొద్దున్న హాయ్ అంటే సాయంత్రం బాయ్..దట్సా ల్..నేనుకూడ తక్కువగానేమాట్లాడతాను.. ఆయన చాలా ఫోకస్డ్‌గా ఉంటారు. సీన్ సరిగ్గా రాకపోతే ఆయన కళ్లలోకే అర్ధమైపోతుంది.. చాలా కంపోజ్డ్‌గా మాట్లాడతారు.. గోపీచంద్‌గారు జెంటిల్‌మెన్. చాలా సపోర్ట్‌చేశారు..ఆయనతో పనిచేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

**క్లాసికల్ డాన్స్ నేర్చుకున్నారా?**

ప్రత్యేకంగా అరంగేట్రం అంటూఏమీ చేయలేదు.. ఆడుతూ పాడుతూ నేర్చుకున్నాను.. గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడ ఫ్లోలోనే వచ్చింది. కూచిపూడిలోకొన్ని ప్రోగ్రామ్స్ చేసేవాళ్లం.. ఒకపుడు ప్రతి ఏడాది వేలాది మంది డ్యాన్సరలతో సిలికానాంధ్ర ప్రోగ్రాం నిర్వహించేది.. అందులో నాకు గిన్నిస్ వరల్డ్ రికార్డు వచ్చింది..

**అర్బన్ గర్ల్ పాత్ర చేస్తున్నారు కదా.. ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**

ఒక నటిగా అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంటుంది.. నటిగా గద్దలకొండ గణేష్ సాంగ్, ఇందులో ఐఫోన్ సాంగ్ ఒకటే.. నటిగా సరిగ్గా చేశానోలేదో చూసుకుంటాను.. అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది.

**పరిశ్రమలో తెలుగు అమ్మాయిని ట్రీట్ చేసే విధానం ఎలా ఉంది?**

రెండో సినిమాగా రామబాణం చేస్తున్నాను.. పరిస్థితులు మారాయి.. సినిమా మారింది.. శ్రీలీల తెలుగు అమ్మాయి.. మరోనలుగురు తెలుగమ్మాయిలు హీరోయిన్లుగా వచ్చినపుడు సెలబ్రేట్ చేసుకోవచ్చు.. ఏదేమైనా ఇపుడు పరిస్థితిలో మార్పు వచ్చింది..

**కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టులు?**

తెలుగు, తమిళ్‌లో రెండు పెద్ద సినిమాలు చేస్తున్నాను. త్వరలోనే అనౌన్స్ చేస్తారు.

# 'మంగళవారం'లో పాయల్ రాజ్‌పుత్

అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న సినిమా మంగళవారం.. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో రూపొందుతున్న చిత్రమిది. ముద్ర మీడియా వర్క్స్ బ్యానర్‌పై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ ఎం., ఎ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తునానరు.. పాయల్ రాజ్‌పుత్ ప్రధానపాత్రలో నటిస్తున్నట్లు మంగళవారం తెలిపారు. ఈ సినిమా లో ఆమెఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఆర్ఎక్స్ 100 మూవీతో అజయ్‌భూపతి దర్శకుడిగా పరిచయం అయ్యారు. నాయికగా తెలుగులో పాయల్ రాజ్‌పుత్ తొలి చిత్రమిది.. తెలుగు తెరకు ఆమెను కథానాయికగా పరిచయం చేశారు. ఈసినిమా తర్వాత అజయ్‌భూపతి, పాయల్ కలయికలో వస్తున్న చిత్రమిది.. మంగళవారం సినిమాలో శైలజ పాత్రలో పాయల్ కన్పించనున్నారు. ఈలుక్ చూస్తే పాయల్ కళ్లల్లో కన్నీటి పొర కనబడుతోంది.. ఆమె వేలిపై సీతాకోక చిలుక ఉంది.జడలో మల్లెపూలున్నాయి. అయితే ఒంటి మీద నూలుపోగు కూడ లేదు.. వెనుక నుంచి ఫొటోతీశారు.. ఇదొక ఎమోషనల్ అండ్ బోల్డ్ లుక్ అని చెప్పొచ్చు.. దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో 1990 దశకంలో సాగే కథతో తీస్తున్న చిత్రమన్నారు. మన నేటివిటీకి కూడిన డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ రా అండ్ రస్టిక్‌గా ఉంటుంది.. థియేటర్ల నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడ ప్రేక్షకులకు గుర్తుండేలా పాయల్ క్యారెక్టరైజేషన్ ఉం టుంది. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జాన్ సినిమా అన్నారు. సినిమాలో 30 పాత్రలు ఉంటాయని, ప్రతి పాత్రకు కథలో ప్రాముఖ్యంఉంటుందన్నారు.. నిర్మాతలు స్వాతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం తదితరులు మాట్లాడారు. వచ్చేనెటలో ఆఖరి షెడ్యూల్ ప్లాన్‌చేస్తున్నామన్నారు.. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు.

# జిమ్‌లో స్టార్‌కపుల్ స్టెప్పులు



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, ఆయన భార్య బాలీవుడ్ స్టార్ భామ అనుష్క శర్మ వీడియోలు, ఫొటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవ్వటం తెలిసిందే.. తాజాగా ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా క్యాచ్ అందుకుని స్టాండ్స్‌లో ఉన్న భార్య అనుష్కకి ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన సంగతి తెలిసిందే.. కాగా అనుష్క శర్మ మరో వీడియోను షేర్‌చేసి అందరి దృష్టిని ఆకర్షించారు.. జిమ్‌లో వర్కవుట్ చేస్తున్న సమయంలో ఒక పంజాబీ పాటను ఎంపికచేసుకున్న కోహ్లీ, అనుష్క శర్మ స్టెప్పులు వేశారు.. జిమ్‌లో వీరి డాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.. అను ష్క ఈ వీడియోను షేర్‌చేసిందో లేదో కొన్ని గంటల్లోనే లక్షల్లో లైక్స్ , షేర్స్ దక్కాయి.. వీరిద్దరూ స్టైలిష్ అండ్ క్రేజీ కపుల్ అన్నట్టుగా కన్పించటంతో పాటు ఆకట్టుకునేలా డ్యాన్స్ చేశారు.

# 'రాణిగారి గదిలో దెయ్యం' ట్రైలర్

రోషన్, సాక్షి, స్రవంతి పూజా డే కీలకపాత్రధారులుగా రూపొందుతున్న రాణిగారి గదిలోదెయ్యం.. అబిద్ దర్శకత్వంలో మౌంట్ ఎవరెస్ట్ పిక్చర్స్ పతాకంపై పివి సత్యనారాయణ నిర్మించారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలోప్రేక్షకుల ముందుకు రానుంది.. ఇటీవల హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, ఆర్‌కెగౌడ్



ఈచిత్రం ట్రైలర్ విడుదల చేశారు.. సినిమా విజయవంతం కావాలని అభిలషించారు..ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, హారర్ కంటెంట్ చిత్రాలకు ఎపుడూ ఆదరణ ఉంటుందన్నారు. ఈచిత్రం సక్సెస్ కావాలని అన్నారు. నిర్మాత సత్యనారాయణ మాట్లాడుతూ, మా బ్యానర్‌లోవస్తున ్నఐదో సినిమా అన్నారు. హారర్‌కాన్సెప్ట్‌తో వినోదాత్మకంగా సాగే చిత్రమన్నారు. త్వరలో విడుదల చేస్తామన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, నన్ను నమ్మి నిర్మాత అవకాశంఇచ్చారని, హారర్ కథతో చక్కని సినిమా తీశామన్నారు. షేర్ చక్కటి సంగీతం అందించారని అన్నారు.సిరాజ్ మాట్లాడుతూ, తెలుగు ఇండస్ట్రీలో దర్శకుడగా, సంగీత దర్శకుడిగా, డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్నానని, నా మొదటిసినిమా నుంచిప్రసన్నకుమార్ సపోర్ట్‌చేస్తున్నారనితెలిపారు.

# చాలా పెద్ద సక్సెస్ వచ్చింది

**సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక్ష...సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటించింది. కార్తీక్ దండు దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాణసంస్థ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పైబాపినీడు సమర్పణలో బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు.. సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించారు. ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది.. ఈసందర్భంగా దర్శకుడు కార్తీక్ దండు మీడియాతో మాట్లాడారు..**



**ఈ సినిమా థాట్ మైండ్‌లోకి ఎలా వచ్చింది?**

సినిమాలో దెయ్యం ఉండదు. అలా ఉన్నట్టు అన్పిస్తుంది.. నేను ఈ జోనర్‌కి చిన్నప్పటి నుంచి పెద్ద ప్యాన్.. ఈ జోనర్‌లోఈ మధ్య కాలంలో హారర్ కామెడీలు వస్తున్నాయే తప్ప, స్ట్రిక్ట్ హారర్ మూవీస్ రావటం లేదని అన్పించింది.. అందుకే తీద్దామనిపించి తీశా... 2016, 17లో ఓ పేపర్‌లో ఆర్టికల్ చదివా.. గుజరాత్‌లో ఓ మహిళ చేతబడి చేస్తుందన్న అనుమానంతో ఓ చెట్టుకు కట్టేసి రాళ్లతో కొట్టి చంపుతారు.. అపుడు నాకు అన్పించింది.. ఈ కథ రాద్దామని,, నిజంగా ఆమెకు చేతబడి వచ్చి ఉంటే వారందరూ చచ్చిపోయేవారేమో అన్పించింది.

**సుకుమార్ ఈసినిమా చూసి ఏమన్నారు?**

సుకుమార్‌గారు నిన్న నైట్ కాల్ చేశారు.. ఆయన చాలా హ్యాపీగా ఉన్నారు. చాలా ప్రౌడ్‌గా ఉన్నారు.

**సాయిధరమ్‌తేజ్‌ని ఎంపిక చేసుకోవటానికి కారణం?**

సుకుమార్‌గారి దగ్గరకు వెళ్లటానికి ముందు చాలా చిన్న స్పాన్‌లో అనుకున్నాను.. కానీ ఆయన కథ విన్న తర్వాత సాయితేజ్, ప్రసాద్‌గారిని ఆయన డిసైడ్ చేశారు. అక్కడి నుంచి అందరం కలెక్టివ్ డిసిషన్ తీసుకున్నాం.. నాడ్రాఫ్ట్ అయ్యాక సుకుమార్‌గారి దగ్గరకు వెళ్లా, 6,7 వెర్షన్లు స్క్రీన్‌ప్లేకి చేశాం. కథ మారలేదు.. కానీ ట్రీట్‌మెంట్ మారుతూ ఉండేది.. అన్ని వెర్షన్లు రాసి బెస్ట్ చూజ్ కోరుకున్నాం..

**నందిని కేరెక్టర్ సంయుక్తమీనన్‌ని సెలక్ట్ చేసిందెవరు?**

సంయుక్తని నేనే సెలక్ట్ చేశా.. తెలుగుకి ఒకట్రెండు సినిమాల అనుభవం ఉన్న అమ్మాయి అయితే బావుంటుందని అనుకున్నాం..సంయుక్త ఈ క్యారెక్టర్‌ను బాగా చేస్తారని అనుకున్నాం.. రవిని మా ఏడీ సజెస్ట్ చేశాడు.. ఆడిషన్‌లోరవి చాలా బాగా చేశాడు.. వెంటనే ఓకే చేశాం..

**మీ కథలో సుకుమార్ చేసిన చేంజెస్ ఏంటి?**

క్లైమాక్స్లఓ ఆడియెన్స్ థ్రిల్ అయిన విషయాలు సుకుమార్‌గారుచేసిన మారు ్పలే. హారర్ అంటే దెయ్యాలే కాదు మనకు వెన్నులో చలి పుట్టించేంది హారరే.. ఆడియెన్స్‌కి కొత్తగాచూపించాలనే ఉద్ధేశ్యంతో ఈ సినిమాలో మర్డర్లు కొత్తగా డిజైన్ చేశాం.

**సాయి నుంచి యాక్టింగ్ రాబట్టుకోవటం ఎలా అన్పించింది?**

ముందు మూడు రోజులుషెడ్యూల్ వేసుకున్నాం.. అప్పుడు కాస్త వీక్‌గా ఉన్నారు. చాలా సన్నగా అయ్యారు. 3 రోజులు ఆయన చాలా ఇబ ్బంది పడ్డారు.. రషెస్ చూసుకున్నారు. సెకండ్ షెడ్యూల్‌కి ఇంకా 10 రోజులుంటుంది కదా.. అని స్పీచ్ థెరపీ, డ్యాన్స్ క్లాసులు అన్నీ చేసుకుని వచ్చారు. సెకండ్ షెడ్యూల్‌లోఅంటే. నాలుగోరోజు షూటింగ్‌కు చాలా నార్మల్‌గా వచ్చారు..

**ఇతర భాషల్లో ఏమైనా రిలీజ్ చేస్తున్నారా?**

కాంతార ఫార్మాట్‌ని ఫాలో అవుతాం.. ఇక్కడ మౌత్ టాక్‌స్ప్రెడ్ అయ్యాక,,, మిగిలిన భాషల్లో రిలీజ్ చేస్తాం.. రెండువారాల తర్వాత రిలీజ్ చేస్తే ఇంకా రీచ్ ఎక్కువగా ఉంటుంది.. తెలుగు వెర్షన్ షోస్ బెంగళూరులో ఇంకాపెరుగుతున్నాయి.

**నెక్ట్స్ సినిమా ఏంటి?**

నాకు 2,3 ఐడియాలున్నాయి. ఈ జర్నీలోనే సుకుమార్‌గారూ, నేనూ ఇంకో ఐడియా డిస్కస్ చేశాం.. ఆయనకు కూడ నచ్చింది.. నేను ఏ సినిమా చేసినా, నా స్ట్రెంగ్త్ హారర్, థ్రిల్లర్

**ఏ నిర్మాత అడ్వాన్సు ఇచ్చారు? ఎవరు కాల్ చేశారు?**

ఈసినిమాచూసి ఇండస్ట్రీలో దిల్‌రాజుగారి నుంచి చాలా మంది నిర్మాతలు చేశారు. నేనింకా ఎవరి దగ్గరా అడ్వాన్సులుతీసుకోలేదు.

# చర్మంపై ముడుతలకు కారణాలు ..



చిన్న వయసులో ఉన్నా కొంతమంది ముఖం ముడతలు పడి ఉంటుంది. దీనివల్ల వారు పెద్ద వయసువారిలా కనిపిస్తుంటారు. ముఖం పైన ముడతలు రావడానికి కలుష్యం ఒత్తిడి, పోషకాహార లోపం ఇలా ఏదైనా కారణం కావచ్చు. వీటికి తోడు దైనందిన జీవితంలో మనం చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లు కూడా ముడతలు రావడానికి కారణమవుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మనం చేసే ఆ చిన్న పొరపాట్లేమిటో, వాటిని అధికగమించాలో తెలుసుకుందాం..

**మోతాదుకు మించి వద్దు...**




చక్కెర ఎక్కువగా తీసుకోవడం కూడా చర్మం ముడతలు పడడానికి కారణ మవుతుంటుంది. రోజూ తగినంత మోతాదులో చక్కెరను ఆహారంలో భాగం చేసుకోవడం అవసరమే. అయితే మోతాదుకు మించి చక్కెరను తీసుకోవడం వల్ల శరీరంలో గ్లైకేషన్ అనే ప్రక్రియ మొదలవుతుంది. ఫలితంగా చర్మం మృదుత్వాన్ని కోల్పోయి ముడతలు పడడం ప్రారంభిస్తుంది.

**ఒక పక్కనే నిద్రపోతున్నారా ?** ఒక్కోసారి నిద్రపోయే విధానం కూడా చర్మం ముడతలు పడడానికి కారణం కావచ్చు. చాలామందికి ఒక పక్కకే తిరిగి నిద్రపోయే అలవాటు ఉంటుంది. ఇలా రోజూ ఒకే దిశలో నిద్రపోవడం వల్ల ఆ వైపు ఉన్న చర్మం మృదుత్వాన్ని కోల్పోతుంది. చాలా మంది చెంపలను దిండుకు ఆనించి నిద్రపోతుంటారు. అలా కాకుండా తలను ఆన్చి నిద్రపోవాలి.



ఎందుకంటే తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే అవకాశం ఉంటుంది.

**వాటిని పూర్తిగా దూరం పెట్టద్దు..** చర్మం అందంగా, మృదువుగా కనిపించడానికి తగు పరిమాణంలో కొవ్వులు కూడా అవసరమే. అయితే చాలామంది లావవుతామన్న భయంతో కొవ్వు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటారు. ఫలితంగా వీటి ద్వారా లభించే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అందవు. ఈ ఆమ్లాలు చర్మం యవ్వనంగా ఉండేందుకు దోహదపడతాయి. అంతేకాదు.. ఇవి మెదడు చురుగ్గా పని చేయడానికి కూడా తోడ్పడతాయి. అలాగే గుండెను కూడా పదిలంగా



కాపాడతాయి. అందుకే కొవ్వు పదార్థాలను కూడా అవసరమైన మేరకు ఆహారంలో చేర్చుకోవాలి.

**బ్రాండ్ ఒక్కటే సరిపోదు. ..**

చాలామంది సబ్బును బ్రాండ్‌ని బట్టి ఉపయోగిస్తుంటారు. అంతేతప్ప ఆ సబ్బు చర్మానికి సరిపడుతుందా లేదా అని ఆలోచించరు. ఇలా చేయడం వల్ల కూడా ఒక్కోసారి చర్మం ముడతలు పడే అవకాశం ఉంటుంది. కొన్ని రకాల సబ్బులను ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారినట్లుగా తయారవుతుంది. అందుకే శరీరతత్వానికి సరిపోయే సబ్బును ఎంచుకోవాలి. ఈ విషయంలో అవసరమైతే సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# సమాజానికి ఎదురు నిలిచి..



మోసమంటే తెలియని అమాయకత్వం ఆమెను వేశ్యా గృహానికి విక్రయించేలా చేసింది. తప్పించుకొని ఇంటికి చేరుకుంటే ఊరంతా వెలేసింది. ఆ బాధ తనది మాత్రమే కాదు. మరెందరిదో అని అర్థమైన ఆమె అలాంటివారికి బాసటగా నిలవాలనుకుంది. సమాజానికి ఎదురు నిలిచి, అన్నీ కోల్పోయామని కుంగుబాటుకు గురవుతున్న వాళ్లకి భరోసా అవుతోన్న నసీమా బెయిన్ స్ఫూర్తి కథనమిది!

నసీమాది పశ్చిమ్‌బంగలోని మస్లందపూర్ గ్రామం. పేద కుటుంబమైనా బాల్యమంతా సంతోషంగా గడిచింది. అప్పుడామెకు 13 ఏళ్లు. ఊరంతా పండగ సందట్లో అండగా.. అదే గ్రామానికి చెందిన వ్యక్తి నసీమాను కారులో తిరుగుదా మంటూ షికారుకు పిలిచాడు. సరదాపడి స్నేహితురాలతో బయలుచేరింది. మమ్మల్ని తీసుకెళ్లిన వ్యక్తి ఒకచోట కారు ఆపించి, ఇప్పుడే వస్తానని డ్రైవరుకు అప్పజెప్పి వెళ్లాడు. చీకటి పడినా రాలేదు. అమ్మానాన్న తిడతారనే భయంతో ఏడుస్తుంటే ఇంటికి వెళదామని డ్రైవరు కారెక్కించాడు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలీదు. మెలకువ వచ్చేసరికి ఓ ఇంట్లో ఉన్నాం. వారి భాష అర్థంకాదు. బిహార్‌లో ఉన్నామని, ఆవ్యక్తి మా ఇద్దరినీ అమ్మేశాడని తెలిసి మెదడు మొద్దుబారింది. తేరుకున్నాక ఇంటికెళతామని వాళ్ల కాళ్లపై పడి ప్రాధేయపడినా, ఏడ్చినా కనికరించలేదు. బాగా కొట్టి గదిలో బంధించారు. వాల్లు చెప్పింది చేస్తామని ఒప్పుకొనేంతవరకు కనీసం నీళ్లు కూడా ఇవ్వలేదని చెబుతారు నసీమా.

**ఇంటికే....** విటులెదుట డ్యాన్స్ చేయడం మా పని. నిత్యం మాపై నిఘా ఉండేది. దాంతో తప్పించుకుంటామనే ఆశ పోయింది. ఓసారి ప్రొఫెసర్ ఇంటికి పనికి పంపించారు. ఆయన్ని చూస్తే సాయం చేస్తాడనిపించింది. మా కష్టాన్ని చెప్పుకొన్నా. ఆయన మా వాళ్ల నెంబరు తీసుకొని సమాచారం అందించారు. ఇది తెలిసిన దుండగులు మమ్మల్ని మరోచోటకు తరలించారు. చీకటి గదిలో ఎన్ని వారాలు గడిచాయో తెలీదు. ఓ రోజు పోలీసులు మమ్మల్ని ట్రాక్ చేసి రక్షించారు. స్టేషన్‌లో తీవ్రంగా అవమానించి మరీ ఊరికి పంపించారు. ఇంటికెళ్తే అమ్మానాన్న దగ్గరకు తీసుకున్నా.. సమాజం మాత్రం వెలేసింది. అందరూ నన్ను నిదితురాలిగా చూసేవారు. తీవ్ర కుంగుబాటుతో 5 ఏళ్లు ఇంటికే పరిమితమయ్యా. నన్ను ఆ బాధ నుంచి బయటకు తీసుకురావడానికి ఇంట్లో వాళ్లు ఓ ఎన్జీవోకు కౌన్సెలింగ్‌కుతీసుకెళ్లారంటారీమె.




**సాయం....** ఆ ఎన్జీవోకు తనలాంటివారు ఎందరో రావడం నసీమా చూశారు. వారి కష్టాలన్నీ విన్నాక.. నెమ్మదిగా కుంఉబాటు నుంచి బయటపడ్డారీమె. వాళ్లకి సాయం చేయాలనుకొని 2016లో ఉత్థాన్ కలెక్టివ్ స్థాపించారు. ఎన్జీవో సాయంతో అక్కడికొచ్చే బాధితులంద రికీ తానే కౌన్సెలింగ్ ఇవ్వడం ప్రారంభించారు. 'బలవంతంగా వేశ్యా వృత్తిలోకి వెళ్లి, వేధింపులకు గురైన అబలలెందరో రక్షించిన తర్వాత కూడా ఇంటిని వీడి బయటకు రాలేకపోతున్నారు. చేయని తప్పుకి సమాజం విధిస్తున్న శిక్షకు గురవుతున్నారు. వారికి సాయమందించడానికి 2019లో 'ఇండియన్ లీడర్స్ ఫోరం అగైనెస్ట్ ట్రాఫికింగ్ (ఐఎల్ఎఫ్ఎటి' ప్రారంభించా. బాధితులు సభ్యులుగా చేరొచ్చు. కౌన్సెలింగ్ ఉంటుంది. వీరిలో కొందరిని కుటుంబం, మరికొందరిని సమాజం వెలేస్తున్నాయి. అటువంటివారికి నీడతోపాటు స్వయ ఉపాధి పొందేలా శిక్షణనిప్పిస్తున్నాం. చదువులో ప్రోత్సహిస్తున్నాం. ఆర్థిక స్వావలంబనతో వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. 9 రాష్ట్రాల నుంచి 4,500మంది ఇందులో సభ్యుల య్యారు. వీరికి ప్రభుత్వం నుంచి ఆర్థిక చేయూతనిచ్చే దిశగా కోర్టు ద్వారా కృషి చేస్తున్నా. పలు ఎన్జీవోలు మా విధానాలను అనుసరి స్తోంటే గర్వంగా ఉంది అంటారు నసీమా. ❑

# కొత్త టెక్నాలజీలను నేర్చుకోవాలి..

ఈ తరం గ్రాడ్యుయేట్లకు కోర్సులో భాగంగా బలమైన ఐటీ నైపుణ్యాలు ఉండాలని సంస్థలు ఆశిస్తున్నాయి. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిలు టెక్నాలజీ పరంగా తక్కువ శక్తి కనబరుస్తారని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. అది కెరియర్‌లో వెనకబడేలా చేయొచ్చు. కాబట్టి కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి.



విద్యానేపథ్యం మేథ్స్, సైన్స్, ఆర్ట్స్.. ఎంచుకున్నదేదైనా, పనిచేయబోయే రంగంతో సంబంధం లేకుండా కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. కాబట్టి, అమ్మాయిలు గ్రాడ్యుయేషన్ దశలోనే వీటిపై దృష్టిపెట్టాలి. వాటిని చెప్పే విధానమూ ఇక్కడ ప్రధానమే. చాలా వరకూ రెజ్యూమెలో కంప్యూటర్ స్కిల్స్.. అని చెప్పి ప్రాథమిక నైపుణ్యాల జాబితాను రాసేస్తుంటారు. అలాకాకుండా ఉదాహరణలతో చెబితే ఎక్కువ ప్రభావవంతంగా ఉంటుంది. ఉదాహరణకు 'ఫలానా ప్రాజెక్టు చేస్తున్నప్పుడు సమస్య ఎదురైంది. దాన్ని పరిష్కరించడంలో భాగంగా సాఫ్ట్‌వేర్/ యాప్‌ను ఎలా ఉపయోగించాలో నేర్చుకున్నా'.. ఇలా రాసుకోవచ్చు. కంప్యూటర్, ఐటి నైపుణ్యాల్లో ఏ అంశాలైనా తెలియనపుడు నేర్చుకోవడానికి ఆసక్తి చూపడం మిమ్మల్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. ఇది మీలోని కొత్తదనాన్ని స్వాగతించే తీరును బయట పెడుతుంది. సంస్థలు ఇలాంటివాళ్లకే ప్రాధాన్యమిస్తాయి కూడా.

**అలా కాకుండా..** 'స్నేహితులతో చాట్ చేయడానికీ లేదా నా స్నేహితులను చూసి నేను ప్రయత్నించా' వంటి సమాధానాలను చెప్పకూడదు. మీ కంప్యూటర్ ప్రాథమిక అవసం సోషల్ మీడియా కోసమే అన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చినవారవుతారు. అది మీపై ప్రతికూల అభిప్రాయాన్నీ ఏర్పరుస్తుంది. రెజ్యూమెలోనూ ఆసక్తుల్లో సోషలైజింగ్ వంటివి చేర్చొద్దు. వీటిని మెరుగుపరచుకోవడానికి బ్లాగును రూపొందించుకోవడం, వెబ్‌సైట్, ప్రోగ్రామ్ లాంగ్వేజీలకు సంబంధించిన ప్రాథమికాంశాలను నేర్చుకోవడం వంటివి చేయొచ్చు. వెబ్ లాగ్స్‌నూ ప్రయత్నించొచ్చు. మీరెంచుకున్న అంశాన్ని బట్టి వ్యాపార సంబంధ అవగాహనకూ ఇవి తోడ్పడతాయి. ❑

**చెలి చిట్కా**

కూరగాయలు ఉడికించాక రంగు కోల్పోకుండా ఉండాలంటే నీళ్లలో చిటికెడు పసుపు, చెంచా ఆలివ్ నూనె జోడిస్తే సరిపోతుంది.



# పిల్లలకు ఆరోగ్య శక్తినివ్వండి ..

ఇరుగు పొరుగు పిల్లలంతా ఉత్సాహంగా కనిపిస్తుంటే తన పిల్లలు మాత్రం నిత్యం అనారోగ్యంగా ఉండటం కొంతమంది అమ్మలకు అర్థంకాదు. పోషకాహారాన్నిస్తున్నా ఎందుకిలా అవుతున్నారో తెలియడంలేదామెకు. తరచూ అనారోగ్యానికి పిల్లలు గురికావడానికి కారణాలెన్నో అంటున్నారు నిపుణులు.




వాతావరణం మారినప్పుడల్లా రకరకాల ఇన్‌ఫెక్షన్లు సోకుతుంటాయి. వీటిని తట్టుకొనేలా పిల్లల్లో బాల్యం నుంచి పోషకాహారం అందించడం, పరిశుభ్రత అలవరచడంతో వ్యాధినిరోధక శక్తిని పెంచొచ్చు. జలుబు, దగ్గు, జ్వరం వంటివి పిల్లలకు తేలికగా ఇతరుల నుంచి వచ్చే అవకాశం ఉంటుంది. వీటిని కూడా చిన్నారుల దరిదాపులకు రాకుండా చేయాలంటే వారిలో వ్యాధితో పోరాడే శక్తిని నింపాలి. ఇందుకోసం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. లేందంటే తరచూ పిల్లలు అనారోగ్యాలకు గురవుతూనే ఉంటారు.

**పాటించాలి..** పిల్లల్లో ఈ అనారోగ్యాలకు జీవనశైలి ప్రధానకారణమంటున్నారు నిపుణులు. ఆహారపుటలవాట్లు, నిద్రావేళలు వంటివన్నీ వారి ఆరోగ్యానికి అనుసంధానమై ఉంటాయి. బయటి ఆహారంపై ఆసక్తి, ఎక్కువగా గ్యాడ్జెట్ల వినియోగం, టివి ముందు గంటలతరబడి సమయం వెచ్చించడం, క్రీడలకు ప్రాధాన్య తనివ్వక శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి వంటివన్నీ చిన్నారులను బలహీనులుగా మారుస్తాయి. ఇలాకాకుండా ఉండాలంటే ఆహారం, నిద్ర వేళల్లో సమయపాలన పాటించేలా చేయాలి. అప్పుడే వారిలో జీవక్రియలు సవ్యంగా సాగుతాయి. అవయవాలన్నీ ఆయా సమయానికి తగినట్లు పనితీరును మెరుగుపరుచు కుంటాయి. దీంతో వ్యాధినిరోధక శక్తి పెంపొంది, తరచూ అనారోగ్యాలు వారిపై దాడి చేయలేవు.

**అలవాటుగా...** తోటివారితో ఆడుకోవడానికి పిల్లలను ప్రోత్సహించాలి. దగ్గర్లోని ఈత కొలనులో శిక్షణ, లేదా బ్యాట్‌మెంటన్, క్రికెట్ క్లబ్స్‌లో చేర్చడం మంచిది. సైక్లింగ్ అలవాటుగా మార్చాలి. ఒకేచోట కూర్చొని ఉండటం అనారోగ్యమని చెప్పాలి. అప్పుడు కండరాల కదలికతో జీర్ణాశయం పనితీరు మెరుగుపడి, చిన్నారులకు ఆకలి వేస్తుంది. దీంతో ఆహారం తీసుకోవడంలో ఆసక్తి చూపిస్తారు. పోషకవిలువలున్న కూరగాయలపై అవగాహన పెంచడం, వాటినెలా తీసుకోవడంలో ఆసక్తి చూపిస్తారు. పోషకవిలువలున్న కూరగాయలపై అవగాహన పెంచడం, వాటినెలా వండుతారో దగ్గరుండి చూపించడం వంటివి చేస్తే వాటిని తీసుకోవా లనే ఆసక్తి పెరుగుతుంది. వ్యవసాయమెలా చేస్తారు. కూరగాయలు, ఆకుకూరల పెంపకాన్ని వీలున్నప్పుడు తీసుకెళ్లి చూపించగలిగితే మరీ మంచిది. అలాగే కంటినిండా నిద్రపోవడాన్ని ప్రోత్సహిస్తూ, కథలు చెప్పడంతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. ❑

# తమలపాకు లడ్డూ



**కావలసినవి :**
తమలపాకులు-20 (శుభ్రంగా కడిగి, కాడలు తుంచి పెట్టుకోవాలి), శనగపిండి-250 గ్రాములు, బేకింగ్ సోడా-కొద్దిగా, జీడిపప్పు, కిస్మిస్-కొన్ని (నేతిలో వేయించుకోవాలి), పంచదార-400 గ్రాములు, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా, ఫుడ్ కలర్-కొద్దిగా (గ్రీన్).

**తయారీ :**
ముందుగా తమలపాకుల్లో నీళ్లు పోసుకుని, మిక్సీ పట్టుకుని పలుచటి క్లాత్‌లో వేసుకుని రసం మాత్రమే ఒక బౌల్లోకి తీసుకోవాలి.
- అనంతరం శనగపిండిలో బేకింగ్ సోడా, తమలపాకు రసం వేసుకుని.. హ్యాండ్ బ్లండర్‌తో బాగా కలుపుకోవాలి.
- కొద్దిగా గ్రీన్ ఫుడ్ కలర్ వేసుకుని.. మరికాస్త నీళ్లు పోసుకుని పలుచగా చేసుకోవాలి.
- తర్వాత కళాయిలో నూనె వేడి చేసుకుని.. అందులో జల్లెడ సాయంతో తమలపాకు మిశ్రమాన్ని వేసుకుంటూ చిన్న బూందీలా వేయించుకోవాలి.
- ఆ తర్వాత పంచదార పాకం పెట్టుకుని అందులో కూడా కొద్దిగా ఫుడ్ కలర్ కలుపుకుని తీగపాకం మొదలయ్యే సమయంలో తమలపాకు బూందీని వేసుకుంటూ బాగా కలపాలి.
- జీడిపప్పు, కిస్మిస్‌లను అందులో వేసుకుని దగ్గర పడేదాకా చిన్న మంట మీద ఉడకనిచ్చి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. కాస్త చల్లారాక లడ్డూల్లా చేసుకోవాలి. ❑

# వ్యాయామం తర్వాత తాగేయండి ..



వ్యాయామంలో బోలెడు కెలోరీలు కరిగిపోతాయి. ఒళ్లంతా అలసి పోతుంది. అందుకే పూర్తయ్యాక కాస్త నీరసంగా అనిపిస్తుంది. ఒక్కోసారి వెంటనే మరో పని చేయాలనీ అనిపించదు. తక్షణ శక్తి కావాలా? వీటిని తాగేయండి.

**చాక్లెట్ మిల్క్...** చాలామంది అమ్మాయిలు చీట్ డేలో ఇది తప్పనిసరి. అలాంటిది కష్టపడి కెలోరీలు తగ్గించుకున్నాక దీన్ని తాగమటారేంటి అంటారా? వ్యాయామం తర్వాత దీన్ని తీసుకుంటే తక్షణ శక్తి ఖాయమంటోంది ఓ అధ్యయనం అదనంగా దీనిలోని కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్ ఎముకల ఆరోగ్యానికి సాయపడతాయి. స్మూతీలు. పండ్లు, కూరగాయలతో చేసిన స్మూతీల్లో పోషకాలు పుష్కలం. శక్తి త్వరగా పుంజుకునేలా చేస్తాయివి. వాటికి కాస్త నట్ బటర్‌నీ జోడించుకుంటే ఎముకలకూ దృఢత్వం.


**గ్రీన్ టీ..** ఉదయం నిద్ర లేవగానే దీన్ని తీసుకునే వారు చాలామందే! కానీ వ్యాయామం తర్వాత తీసుకొని చూడండి. దీనిలో అధిక మోతాదులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇన్‌ఫ్లమేషన్‌ని దరిచేరనీయవు. కొద్ది మొత్తంలో ఉండే కెఫిన్ సహజంగానే శక్తినిస్తుంది.

**కొబ్బరినీళ్లు..** వ్యాయాను సమయంలో చెమట రూపంలో నీరంతా బయటకు పోతుంది. డీహైడ్రేషన్‌ను తప్పించడంలో వీటిలోని ఎలక్ట్రోలైట్స్ సాయపడతాయి. కెలోరీలు తక్కువ. శరీరానికి తోడ్పడే పొటాషియం, మెగ్నీషయం వంటి మినరల్స్ ఎక్కువ. శక్తిని కూడగడుతూనే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలూ అందిస్తాయి. ❑

# స్వామి అయ్యప్ప

**ఆధ్యాత్మికం**

నిత్య పూజాక్రమంలో గాని, దేవాలయానికి వెళ్లిగాని అయ్యప్పను దర్శించుకోవడం ద్వారా గాని అయ్యప్పను పూజించడం సాధారణంగా ఇతర దేవుళ్ల పూజలాగానే ఉంటుంది. అయితే దీక్ష తీసుకొని అయ్యప్ప దర్శనం కోసం వెళ్ళడానికి కఠినమైన నియమాలను అనుసరిస్తూ ప్రతిదినమూ చేసే భజన పూజాది కార్యక్రమాలలో కొంత వైశిష్ట్యం కనిపిస్తుంది.



**దీక్ష, మాల, నియమాలు :** భక్తులు కార్తీకమాసం నుండి దాదాపు మార్గశిర పుష్య మాసాల వరకు దృఢమైన నియమాలను అచరిస్తూ ఉంటారు. ఐహికమైన సౌఖ్యాలను పరిత్యజించడం, మద్య, మాంస ధూపమసానాది వ్యవసనాలకు దూరంగా ఉండడం, స్వామి చింతనలో స్వామి భక్తులతో సమయం గడపడం, సాత్విక జీవనం అవలంభించడం ఈ దీక్షలో ముఖ్య లక్షణాలు. వీరి దినచర్య తెల్లవారు ఝామున లేచి చన్నీటి స్నానం చేయడంతో మొదలవుతుంది. నల్లని వస్త్రాలు, తులసిమాల, నుదుట విభూదిపై గంధం బొట్టు ధరిస్తారు. దినంలో అధికభాగం పూజ భజనాది కార్యక్రమాలలో గడుపుతారు. కటికలనేల మీద పడుకొంటారు. అందరినీ 'స్వామి' అని సంబోధిస్తారు. దుర్భాషణాలకు దూరంగా ఉంటారు. ఇలా ఒక మండలం (41 రోజులు) పాటు నియమాలతో గడుపుతారు. ఇలా అయ్యప్పస్వామి దీక్షకు ఒక స్పష్టమైన, కొంత క్లిష్టమైన విధానం రూపుదిద్దుకొంది. దీక్ష తీసుకోవాలనుకొనే భక్తుడు గురుస్వామి (ఆరుసార్లు మాల వేసిన సీనియర్ స్వామి) వద్ద నుండి ఉపదేశంతో మాలను ధరిస్తాడు. మాలాధారణ అనంతరం తన మనస్సునూ, శరీరాన్ని భగవంతునికి అంకితం చేయాలి. అందరినీ భగవంతుని రూపాలుగా భావించాలి. అయ్యప్ప శరణు ఘోషను విడువకూడదు, నిత్యం భజన కార్య క్రమంలో పాల్గొనాలి. ❑

# అపార్టుమెంట్ బాల్కనీ తోట..

**పూలమొక్కలు, క్రోటన్స్ తదితర ఇండోర్ మొక్కలే కాదు, తాజా ఆకుకూరలు, కూరగాయలనూ అపార్టుమెంట్ బాల్కనీలో పెంచొచ్చు అంటున్నారు వ్యవసాయ నిపుణులు. తోట పెంపకంపై ఆసక్తి ఉన్న వారు స్థలా భావంతో నిరాశ చెంద కుండా ప్రత్యేక పద్ధతులను అనుసరిస్తే చాలంటున్నారు.**

**ఎంపిక చేద్దామా..**

బాల్కనీ ఉన్నప్పుడు స్థలా భావం అనుకోవాల్సిన అవసరం లేదు. ప్రణాళికగా అన్ని రకాల మొక్కల పెంచుకోవచ్చు. ముందుగా మనసుకు నచ్చిన కూరగాయలు, పండ్ల మొక్కలేంటో నోట్ చేసుకోవాలి. తర్వాత ఎండ ఏ ప్రాంతంలో ఎక్కువ, లేదా తక్కువగా పడుతుందో గుర్తించాలి. అలాగే ఏ వేళలో ఎండవేడి ఎక్కడ ఎక్కడ ఉంటుందనేది కూడా గమనించాలి. దీనికి తగినట్లుగా ఆయా ప్రదేశాలకు తగిన మొక్కలను ఎంచుకోవచ్చు. ఎండ బాగా తగిలే చోట టొమాటో, వంకాయ పచ్చిమిర్చి వంటి వాటిని పెంచుకోవచ్చు. పుదీనా, కొత్తిమీర, మెంతి కూర వంటి ఆకుకూరల్ని పెంచేటప్పుడు రోజంతా కాకుండా ఒక పూట మాత్రమే ఎండపడే ప్రాంతాన్ని ఎంచుకోవాలి. నీటి సౌకర్యం నిత్యం అందేలా ఏర్పాటు చేసుకోవాలి. అలాగని మొక్కలన్నింటికీ ఒకేటా నీటిని అందించకూడదు. మొక్క, మట్టి, తొట్టె వాతావరణం వంటివాటికి ప్రాముఖ్యతనివ్వాలి. ప్రతి మొక్క తనకు తానుగా తేమను స్వీకరించే వాతావరణాన్ని కల్పించాలి. ఎక్కువైన నీళ్లు కుండీ నుంచి బయటకు పోయేలా చూడాలి. అలాగే మట్టి పూర్తిగా పొడిబారి పోకుండా జాగ్రత్తపడాలి. ఏయే మొక్కకు ఎప్పుడు ఎరువు, నీటిని అందించాలో ఒక క్యాలెండర్‌ను సిద్ధం చేసుకోవాలి. కొన్నింటికి రోజుకొకసారి, మరికొన్నింటికి వారానికి మూడుసార్లు అంటూ లెక్క ప్రకారం తడిని అందించడానికి ఇది ఉపయోగపడుతుంది.



**ఇలా ఏర్పాటు చేస్తే....**

బాల్కనీలో ఐరన్ స్టాండ్‌లను ఏర్పాటు చేసుకుని గ్రోబ్యాగ్స్ లో కూరగాయలు పెంచుకోవచ్చు. అలానే తక్కువ స్థలంలో ఎక్కువ రకాల్ని పెంచాలనుకుంటే ట్రేల్లో ఆకుకూరలు నాటుకోవచ్చు. తీగ జాతి కూరగాయ పాదులను గ్రిల్‌కి అల్లుకునేలా చేయొచ్చు. అయితే దీనికోసం కాస్త పెద్ద కుండీని ఎంచుకుంటే బలంగా ఎదుగుతాయి. వెర్టికల్ గార్డెనింగ్ పద్ధతిలో ఎత్తు తక్కువగా పెరిగే టొమాటో వంటి రకాల్ని ఎంచి పెంచితే స్థలం కలిసి వస్తుంది. ❑

## ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు
# భారత్ జట్టు ఖరారు: బిసిసిఐ




**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కోసం రోహిత్ శర్మ కెప్టెన్సీలోని 15 మంది ఆటగాళ్లతోకూడిన భారత జట్టును బిసిసిఐ మంగళవారంప్రకటించింది. ఐపిఎల్‌లో అదరగొట్టే ప్రదర్శన చూపిస్తున్న అజింక్య రహానెకు బోర్డునుంచి పిలుపు వచ్చింది. రహానెకు 17 నెలల విరామం తర్వాత బిసిసిఐనుంచి పిలుపు అందడం విశేషం. వికెట్‌కీపర్‌గా ఆంధ్రాక్రికెటర్ కెఎస్ భరత్‌ను సెలక్టర్లుఎంపికచేసారు. శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లను డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం బిసిసిఐ ఎంపికచేసింది. ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా జూన్ ఏడు నుంచి 11తేదీలమధ్య డబ్ల్యుటిసి ఫైనల్ జరుగుతుంది. అంతకుముందు జరిగిన ఫైనల్‌కు కూడా అర్హత సాధించిన టీమిండియా ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతిలో ఓడిపోయింది. ఈ ఆసిర ఎలాగైనా సరే టైటిల్ గెలవాలనే కసితో రోహిత్‌సేన బరిలోకి దిగుతోంది. కొంతకాలంగా టెస్టుమ్యాచ్‌లు ఆడుతున్న వారినే డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికచేయడానికి బిసిసిఐప్రాధాన్యం ఇచ్చింది. ఒక్క రహానే మాత్రమే అందుకు మినహాయింపునిచ్చింది. విదేశాల్లో మంచి బ్యాటింగ్‌రికార్డు ఉండటం, ఐపిఎల్‌లో సత్తా చాటుతుండటం రహానెకు కలిసి వచ్చింది. రిషబ్‌పంత్ ఇంకా యాక్సిడెంట్‌నుంచి రికవరీ అవుతున్నాడు. ఆతడి స్థానంలో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో వికెట్‌కీపర్‌గా ఉన్న కెఎస్‌భరత్‌ను బిసిసిఐ డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికచేసింది. కానీ బ్యాటింగ్ విభాగాన్ని బలంగా ఉంచాలనిభావిస్తేమాత్రం తుదిజట్టులో ఆతడికి చోటు దక్కకపోవచ్చు. కెఎల్‌రాహుల్‌కు వికెట్‌కీపింగ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. విదేశాల్లో మంచి బ్యాటింగ్ రికార్డు ఉన్నప్పటికీ తెలుగు క్రికెటర్ హనుమ విహారికి నిరాశ తప్పలేదు. మొత్తం టీమ్‌లో రోహిత్‌శర్మ, కెఎస్ భరత్; రవిచంద్రన్ అశ్విన్, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యా రహానె, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, అక్సర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్ రేసులో 7 జట్లు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో ఇప్పటివరకూ సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. బుధవారం నుంచి రెండోదశ ప్రారంభం కానున్నాయి. గత ఏడాది డిసెంబరు 31వ తేదీ అహ్మదాబాద్ వేదికగా ఘనంగా ప్రారంబం అయిన ఐపిఎల్ 2023 సీజన్ 16 కీలక దశకు చేరింది. ప్రతి జట్టు మిగిలిన జట్లతో రెండోసారి తలపడనున్నాయి. రివర్స్ ఫిక్సర్ కింద ఆర్సీబీ, కెకెఆర్ జట్లమధ్య జరిగే పోరుతో రెండోదశ మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి తొలివారం ఏకపక్షంగా సాగినపోటీలు ఆ తర్వాతనుంచి ఆసక్తికరంగా మారాయి. ప్రతి మ్యాచ్‌కూడా చివరి బంతివరకూ ఉత్కంఠగా కొనసాగింది. ఇక ఫేవరేట్ అనుకున్న జట్లు తడబడితే బలహీనం అనుకున్న జట్లు మాత్రం రెచ్చిపోయి ఆటను చూపించాయి. ప్రస్తుతం చెన్నై సూపర్‌కింగ్స్ ఐదు విజయాలతోగ్రూప్ టాపర్‌గా కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ వరుసగా రెండు,మూడు నాలుగుస్థానాల్లో నిలిచాయి. సగం మ్యాచ్‌లు పూర్తయ్యాక ప్లే ఆఫ్స్ రేసులో ఏడుజట్లు మాత్రమే ఉన్నట్లు కనిపిస్తోంది. తొలిసగంలో జట్లప్రదర్శనను పరిగణనలోనికి తీసుకుంటే కెకెఆర్ సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీకేపిటల్స్ జట్లు లీగ్ టేబుల్‌లో చివరిస్థానాలకోసం పోటీపడే ఛాన్స్‌లేకపోలేదు. చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌ఝెయింట్స్,మ ఉంబయి ఇండియన్స్, ఆర్సీబీ, పంజాబ్‌కింగ్స్ జట్లు ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నాయి. వీటిలో చెన్నై,రాజస్థాన్, గుజరాత్ జట్లు టాప్‌మూడులో నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక లీగ్ టేబుల్‌లో నాలుగోస్థానంకోసం ఆర్సీబీ, ముంబయి, లక్నో,పంజాబ్‌కింగ్స్ జట్లమధ్య తీవ్రపోటీ ఉండే అవకాశం ఉంది. ఆర్సీబీ ముంబయి, జట్లు బలంగా ఉన్నా వీరి బౌలింగ్ పేలవంగా ఉంది. లక్నో,పంజాబ్‌జట్లు ఎప్పుడు ఎలా ఆడతాయో చెప్పలేకుండా ఉంది. అలాగేసన్‌రైజర్స్, కెకెఆర్, ఢిల్లీ జట్లకు ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు పూర్తిగా మూసుకుపోలేదు. ఈమూడు జట్లు ఇకపై జరిగే ప్రతిమ్యాచ్‌లోనూ గెలవాల్సి ఉంది.మరో రెండు మ్యాచ్‌ల్లో ఓడితేమాత్రం అధికారికంగా ప్లే ఆఫ్స్‌నుంచి తప్పుకున్నట్లే అవుతుంది.



## అర్జున్ బౌలింగ్‌కు బ్రెట్‌లీ సపోర్ట్


**ముంబయి:** టీమిండియా లెజెండ్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఐపిఎల్‌లో అరంగేట్రంచేసిన సంగతి తెలిసిందే. పంజాబ్‌లో ఆడిన మ్యాచ్‌లో శామ్‌కరన్, హర్‌ప్రీత్‌సింగ్ ఇద్దరూ అర్జున్ బౌలింగ్‌లో చెలరేగారు. కేవలం ఒక్క ఓవర్‌లోనే 31పరుగులు రాబట్టారు. దీనితో అర్జున్‌పై నెట్టింట ట్రోలింగ్ జోరుగా సాగింది. అయితే లెజెండరీ పేసర్ బ్రెట్‌లీ మాత్రం అర్జున్‌కు మద్దతుగా నిలిచాడు. ట్రోల్‌చేస్తున్నవారందరూ కీబోర్డు వారియర్లని వారికి మరోపని ఉండదని ఎద్దేవాచేసాడు. అర్జున్ బౌలింగ్‌చూసి చాలా ఇంప్రెస్ అయ్యా. ముంబయి తరపున ఆతడు మంచి ఫామ్‌లోకూడా ఉన్నాడు. కొత్త బంతితో ఆతడు అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. ముంబయి టీమ్‌లో అందరికన్నా ఎక్కువగా బంతిని స్వింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతం ఆతడిని మిడిల్ ఓవర్లలో వాడుకోవడం బెటర్. అనుభవం పెరిగితే డెత్‌ఓవర్లలోనూ రాణిస్తాడని బ్రెట్‌లీ చెప్పాడు. బౌలింగ్‌లో 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేయగలగడని, భారీక్రౌండ్‌ముందు ఆడేటపుడు ఆటోమేటిక్‌గా పేస్‌కూడాపెరుగుతుంది. తన బౌలింగ్‌పేస్‌లో నాకు ఏమీ సమస్యలు కనిపించడంలేదని ఎంతవేగంగా బౌలింగ్‌చేస్తాడో కూడా నాకు తెలుసునని అన్నాడు. ఎంతైనా ట్యాలెంట్ ఉన్న ప్లేయర్ అర్జున్ అని బ్రెట్‌లీ ప్రశంసించాడు.

## ఢిల్లీకెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు రూ.12 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ:** ఊపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఎట్టకేలకు పుంజుకోగలిగింది. సీజన్‌లో ఆడిన తొలి ఐదు మ్యాచ్‌ల్లో పేలవంగా ఓడిన ఢిల్లీటీమ్ తర్వాత వరుసగా 2 విజయాలతో గాడినపడింది. హైదరాబాద్‌లోని ఉప్పల్‌స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్‌తో మ్యాచ్ ఆడిన ఢిల్లీకేపిటల్స్ జట్టు తక్కువ స్కోరే చేసినామెరుగైన బౌలింగ్‌తో మ్యాచ్‌లో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఢిల్లీకేపిటల్స్ తొమ్మిది వికెట్ల నష్టానికి 144 పరుగులుచేస్తే తడబడిన సన్‌రైజర్స్ ఆరువికెట్ల నష్టానికి 137 పరుగులకే పరిమితం అయింది. విజయానికి చివరి ఓవర్‌లో 13 పరుగులు అవసరం అయితే ఆల్‌రౌండర్ వాషింగ్టన్‌సుందర్‌క్రీజులో ఉండటంతో మ్యాచ్‌గెలిచేలా కనిపించింది. చివరిఓవం వేసిన ముకేష్‌కుమార్ యార్కర్లు విసిరి కేవలంఐదేఐదు పరుగులిచ్చాడు. అయితే మ్యాచ్‌లోకేటాయించిన టైమ్‌లోపు వేయాల్సిన ఓవర్లకంటే ఢిల్లీ కేపిటల్స్ ఒక ఓవర్‌ను తక్కువగా వేసింది. దాంతో స్లో ఓవర్ రేట్ తప్పిదం కింద ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కి రూ.12 లక్షల జరిమానా పడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఇదే మొదటి జరిమానా. సీజన్‌లో రిపీట్‌చేస్తే జరిమానా రెట్టింపు అయి 24 లక్షలకు చేరుతుంది. మరోమ్యాచ్‌ను శనివారం హైదరాబాద్‌తోనే ఆడుతుంది. అరుణ్‌జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది.

## సన్‌రైజర్స్ హ్యారీబ్రూక్ కొత్త అవతారం



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో సన్‌రైజర్స్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. సోమవారం ఢిల్లీ కేపిటల్స్ హోంగ్రౌండ్‌లోజరిగిన మ్యాచ్‌లో ఎస్‌ఆర్‌హెచ్ 145పరుగుల లక్ష్యం ఛేదించలేక చతికిలపడింది. ఈ మ్యాచ్‌లో బ్యాటర్‌గా పూర్తిగా విఫలం అయిన హ్యారీబ్రూక్‌కెమేరామెన్‌పాత్రను పోషించాడు. కోట్లుపెట్టి కొనుగోలుచేసిన హ్యారిబ్రూక్ ప్రదర్శన కేవలం ఒక్కమ్యాచ్‌కే పరిమితం అయింది.స్పిన్నర్ల బలహీనతను అధిగమించలేక బ్రూక్ వికెట్ పారేసుకున్నాడు. బ్రూక్ కెమేరామన్ పాత్రపై వ్యాఖ్యాత హర్షాభోగ్లే స్పందించాడు. ఒమ్యాన్ ఇవాళ బ్రూక్‌రూపంలో మనకు కొత్త కెమేరామన్ కనిపిస్తున్నాడు. టెలివిజన్‌ప్రొడక్షన్ చరిత్రలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న కెమేరామాన్‌గా బ్రూక్ చరిత్ర సృష్టించాడు అంటూ నవ్వుతూ వెల్లడించాడు. కాగాబ్రూక్‌ను వేలంలో ఆరెంజ్ ఆర్మీకోసం 13.25 కోట్లకు కొనుగోలుచేసిన సంగతి తెలిసిందే.

## సొంతగడ్డపై 'రాయల్స్' అమీతుమీకి రెఢీ

### నేడు బెంగళూరులో కెకెఆర్‌తో ఆర్సీబీ మ్యాచ్



**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో 36వ మ్యాచ్‌గా జరుగుతున్న బెంగళూరు మ్యాచ్‌పైనే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆర్సీబీ సొంత గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తలపడుతోంది. కోల్‌కత్తా వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఓటమి చవిచూసిన ఆర్సీబీ తమ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనిచూస్తోంది. మరోవైపు వరుస విజయాలతో పూర్తిగా చతికిలపడిన కెకెఆర్ ఆర్సీబీని ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలనుకుంటోంది. దాంతో ఈమ్యాచ్‌కూడా అభిమానులకు మరింత ఆసక్తికరంగా మారనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన ఆర్సీబీకి మిడిలార్డర్ వైఫల్యం వేధిస్తోంది. కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్‌మినహా మరే బ్యాటర్‌రాణించడంలేదు. బౌలింగ్‌లో సిరాజ్‌కు తోడుగా డేవిడ్ విల్లే, హర్షల్‌పటేల్ అద్భుతంగా రాణించారు. యువపేసర్ విజయకుమార్ వైశాక్ మరోసారి విఫలం కాగా వనిందు హసరంగా తన మార్క్‌ను చూపించలేకపోతున్నాడు. చీలమడ గాయంతో టోర్నీ ఫస్టాఫ్ మ్యాచ్‌లకు దూరం అయిన జోష్ హేజిల్‌వుడ్ పూర్తిగా కోలుకున్నాడు. కెకెఆర్‌తో ఆతడు ఆడే అవకాశాలున్నాయి. జోష్ హేజిల్‌వుడ్ జట్టులోకి వస్తే మరో విదేశ ఈప్లేయర్ డేవిడ్ విల్లేను పక్కనపెట్టాల్సి ఉంటుంది. డుప్లెసిస్, మాక్స్‌వెల్‌లు టీమ్ బ్యాటింగ్ చేపడుతుంటే స్పెషల్ స్పిన్నర్‌గా వనిందు హసరంగా కొనసాగుతున్నాడు. డేవిడ్ విల్లేసైతం అద్భుతంగా బౌలింగ్‌చేస్తున్నారు. హాజిల్‌వుడ్‌ను కచ్చితంగా ఆడించాలనుకుంటే మాత్రం విల్లేనే పక్కనపెడుతున్నారు. మైఖేల్‌బ్రేస్‌వెల్, మహీపాల్ లోమ్రోర్, సుయాశ్ ప్రభుదేశాయ్‌లకు ఛాన్స్‌రావచ్చు. దినేశ్‌కార్తీక్‌సైతం స్థాయికి తగిన ప్రదర్శన చేయాలి. ఫాఫ్‌డుప్లెసిస్ ఈమ్యాచ్‌లోనూ ఇంపాక్ట్‌ప్లేయర్‌గానే వస్తున్నాడు. ఇక ఆర్సీబీ తుదిజట్టు అంచనాపరంగాచూస్తే కోహ్లీ కెప్టెన్‌గా ఉంటాడు. ఫాఫ్‌డుప్లెసిస్, మహీపాల్‌లోమ్రోర్, గ్లెన్‌మ్యాక్స్‌వెల, షెహబాజ్ అహ్మద్, దినేశ్‌కార్తీక్, సుయాశ్‌ప్రభుదేశాయ్, వనిందు హసరంగా, మైకేల్‌బ్రేస్‌వెల్, డేవిడ్ విల్లే, జోష్ హాజిల్‌వుడ్, హర్షల్‌పటేల్, మహ్మద్‌సిరాజ్‌లు కాగా ఇంపాక్ట్‌ప్లేయర్‌గా విజయ్‌కుమార్ వైశాక్ నిలిచారు.

## లక్ష మార్క్ కోసం గోల్డ్-సెన్సెక్స్ పోటాపోటీ!


**ముంబై, ఏప్రిల్ 25:** కొందరికి బంగారంలో పెట్టుబడులు పెట్టడం అంటే ఇష్టం. కొందరికి ఈక్విటీలంటే ఎంతో ఇష్టం. రెండూ పెట్టుబడి సాధనాలే. ఈక్విటీల్లో అస్థిరతలు ఎక్కువ. బంగారంలో కాస్త తక్కువ. ఈక్విటీల్లో దీర్ఘకాలంలో రాబడులు ఎక్కువ. బంగారంలోనూ రాబడులు వస్తాయి. కాకపోతే ఈక్విటీలతో పోలిస్తే తక్కువ. ఈ రెండింటికి పెట్టుబడి సాధనాలుగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.62వేల స్థాయిలో ఉంది. ప్రస్తుతం సెన్సెక్స్ 60,100 పాయింట్ల స్థాయిలో ఉంది. బంగారం గడచిన యేడాది కాలంలో 15శాతం ప్రతిఫలా నిచ్చింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు, సంక్షోభాలు, ద్రవ్యోల్బణం పెరిగిపోయిన సందర్భాల్లో బంగారం ధరలు పెరగడం సహజం. కానీ గడచిన యేడాది కాలంలో సెన్సెక్స్ రాబడి బంగారం కంటే తక్కువగానే ఉంది. అంతెందుకు 2008 నుంచి చూసినా, ఈక్విటీలతో పోలిస్తే బంగారమే ఒక శాతం అదనపు రాబడి నిచ్చింది. కాకపోతే చారిత్రకంగా చూస్తే ఈక్విటీల్లోనే అధిక రాబడులున్నాయి. అన్ని ప్రముఖ కేంద్ర బ్యాంకులు దూకుడుగా ద్రవ్యపరపతి విధానాలు చేపట్టడంతో అంతర్జాతీయంగా ఆర్థిక మంద గమనం చోటు చేసుకుంది. ఇది బంగారానికి మద్దతుగా నిలుస్తుంది. దీనికి తోడు అన్ని కేంద్ర బ్యాంకులు సురక్షిత సాధనమైన బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇవ్వడం ధరలకు మద్దతునిచ్చింది అని స్టాక్ నిపుణులు వెల్లడించారు.



బంగారం ఎప్పుడూ 7-8 శాతం మేర దీర్ఘకాలంలో రాబడులను ఇస్తుంది. సెన్సెక్స్ 12 నుంచి 15 శాతం మేర వార్షిక రాబడులను అందించగలదు. భారత్ వృద్ధి సామర్థ్యాలను గమనిస్తే బంగారం కంటే సెన్సెక్స్ ముందుగా కొత్త గరిష్టాలకు చేరుకుంటుందని భావించవచ్చు అని నిపుణులు వెల్లడించారు.

## మస్క్‌ను దాటేసిన లూయిస్ విట్టన్ ఆర్నాల్ట్..

**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** యూరప్‌కు చెందిన ప్రపంచంలోని అతి పెద్ద లగ్జరీ గూడ్స్ గ్రూప్ ఎల్‌వీఎంహెచ్ మార్కెట్ కేపిటలైజేషన్ 500 బిలియన్ డాలర్లను చేరుకుంది. దీంతో కంపెనీ ప్రపంచంలోనే టాప్-10 అతి పెద్ద కంపెనీల జాబితాలో ప్రవేశించిన కొద్ది రోజులకే రికార్డులు సృష్టిస్తోంది. ఈనెలలో దాని షేర్లు దాదాపు 7శాతం మేర పెరగడంతో మార్కెట్ విలువ కూడా పెరిగి కంపెనీ తాజా రికార్డును సృష్టించింది. మొదటి త్రైమాసికంలో బలమైన అమ్మకాలతో రికార్డు సాధించిన యూరోపియన్ కంపెనీగా నిలిచింది. అయితే ఇదే క్రమంలో టెస్లా విలువ 23శాతం పడిపోయింది. టెస్లా ధరల తగ్గింపును ప్రకటించడంతో లాభాలపై ప్రభావం చూపడంతో విలువ కూడా 505 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎల్‌వీఎంహెచ్ విలువ పెరుగుదలతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద దాదాపు 212 బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఎలాన్ మస్క్ తొలి స్థానాన్ని కోల్పోయారు. దీనికి ముందు భూమిపై అత్యంత ధనికుడిగా ఉన్న మస్క్ సంపద 165 బిలియన్ డాలర్లుగా ఉంది. 73యేళ్ల వయస్సులో ఆర్నాల్ట్ కొత్త రికార్డును సృష్టించారు. ఒక నివేదిక ప్రకారం లూయిస్ విట్టన్ చైర్మన్, బెర్నార్డ్ ఆర్నాల్ట్ తన తర్వాత పగ్గాలను వారసులకు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రధాన కార్యాలయంలో ఓ ప్రైవేట్ డైనింగ్ విందుకు తన ఐదుగురు పిల్లలను పిలిచారు.



90 నిమిషాల పాటు జరిగిన భోజనం సమావేశంలో బిలియనీర్ పిల్లలను కంపెనీకి సంబంధించిన అనేక విషయాలపై ప్రశ్నించారు. అయితే దీనిలో మెరిట్ ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన వారికి కంపెనీ పగ్గాలు అదే అవకాశం ఉందని తెలుస్తోంది.

## డిస్నీలో రెండోసారి లేఆఫ్‌లు

**ముంబై, ఏప్రిల్ 25:** ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి వల్ల లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చింది. దిగ్గజ సంస్థలు కూడా సిబ్బందిని తొలగించాయి. ఈ లేఆఫ్‌లు ఒక్క టెక రంగానికే పరిమితం కాలేదు. వివిధ సెక్టార్స్‌లోనూ ఉద్వాసనలకు మార్గం తెరిచాయి. ఉద్యోగుల సంఖ్యను ఒకేసారి తగ్గిస్తే భారీ సంఖ్యలో కొలువులు కోల్పోయి, ఆయా సంస్థల బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుందని కాబోలు, రెండు, మూడు అంటూ విడతల వారీగా కార్పొరేట్ కంపెనీలు సిబ్బందిని తొలగిస్తున్నారు. ఎంటర్‌టైన్ మెంట్ దిగ్గ. సంస్థ డిస్నీ 4వేల మంది ఉద్యోగులను ప్రభావితం చేసే రెండవ రౌండ్ తొలగింపులను ప్రకటించింది. అయితే మూడవ రౌండూ త్వరలోనే మొదలవుతుందని సిఎన్‌బిసి నివేదిక పేర్కొంది. డిస్నీ తన శ్రామిక శక్తిలో 7వేల ఉద్యోగాలను




తగ్గించాలని యోచిస్తోంది. తద్వారా 5.5 బిలియన్ డాలర్ల ఖర్చులు తగ్గించుకోవాలని భావిస్తోంది. భవిష్యత్తు ప్రణాళికరూపే అమలు చేయడానికి సీనియర్ లీడర్ షిప్ శ్రద్ధగా పని చేస్తోందని కంపెనీ ఉద్యోగులకు రాసిన ఓ నోట్‌లో వెల్లడించింది. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి నిర్ణయించినట్లు చెప్పింది. రెండవ రౌండ్ ఉద్యోగాల కోతలు డిస్నీ ఎంటర్‌టైన్‌మెంట్, ఇఎస్‌పిఎన్‌లలో ఉండనున్నాయి. డిస్నీ పార్క్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఉత్పత్తులపై ఇవి తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ఈలేఆఫ్ బాధితులు బర్బాంక్, కాలిఫోర్నియా, న్యూయార్క్ మరియు కనెక్టికట్ వరకు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నట్లు పిఎన్‌బిసి నివేదించింది. డిస్నీ ప్రధాన విభాగంగా కార్యాచరణ నియంత్రణ, ఆర్థిక బాధ్యతతో ముందుకు సాగుతూ సమర్థవంతమైన, చురుకైన మార్గాలను అన్వేషించాల్సి ఉంటుందని ఇఎస్‌పిఎన్ సిఇఒ జిమ్మీ పిటారో ఉద్యోగులకు తెలిపారు.

## ఎంజీ మోటార్స్, బివైడి ఇండియాతో జెఎస్‌డబ్ల్యూ చర్చలు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** సజ్జన్ జిందాల్ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వాహన తయారీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. అందుకోసం ప్రముఖ వాహన తయారీ సంస్థ ఎంజీ మోటార్స్ ఇండియాతో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. చైనాకు చెందిన బివైడి ఇండియా కంపెనీలో కూడా వాటా కొనుగోలు కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.



ఈ యేడాది ప్రారంభంలో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఇతర రంగాలకు కూడా విస్తరించాలనే లక్ష్యంతో ఉందని కంపెనీ చీఫ్ ఫైనాన్సింగ్ ఆఫీసర్ శేషగిరి రావు తెలిపిన విషయం విదితమే. అందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉన్న భవిష్యత్తు అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాల తయారీలోకి ప్రవేశించే ఆసక్తి ఉన్నట్లు చెప్పారు. ముందుగా కార్ల తయారీలోకి ప్రవేశించాలని కంపెనీ భావిస్తోందని, ప్రస్తుతం దీనిపై సంస్థలో అంతర్గత చర్చలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. తాజాగా వాటా కొనుగోలు ప్రక్రియపై ఎంజీ మోటార్స్ ఇండియా, బివైడి ఇండియాలతో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ చర్చలు జరుపుతోందని కంపెనీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ అంశంపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

# వాణిజ్యం

## లాభాల్లోకి ఎల్ఐసి షేర్లు

**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ దిగ్గజ బీమా సంస్థ ఎల్‌ఐసి యేటా కేంద్ర ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూరుస్తూ భారత ఆర్థిక రంగం వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం ప్రీమియం ఆదాయంలో 17శాతం పెరుగుదల నమోదు చేసినట్లు వెల్లడించింది. ఎల్‌ఐసి మొత్తం ప్రీమియం ఆదాయం యేడాది క్రితం 1.99 లక్షల కోట్లు కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2.32 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. క్రితం ముగింపుతో పోలిస్తే మంగళవారం ప్రారంభ ట్రేడింగ్‌లో ఎల్‌ఐసి స్టాక్ 0.31 శాతం లాభంతో 551 వద్ద ట్రేడవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ 3.48 లక్షల కోట్లకు చేరింది. సాంకేతిక అంశాలపరంగాచూస్తే, ఆర్‌ఎస్‌ఐ 46.3 వద్ద ఉంది. స్టాక్ 5, 20 రోజుల మూవింగ్ యావరేజ్‌లపైన ట్రేడవుతోంది. అయితే 50, 100 మరియు 200రోజుల ఎస్‌ఎంఎ కంటే దిగువన ఉంది. ఈ యేడాది మొత్తంలో ఎల్‌ఐసి స్టాక్ 19.76 శాతం క్షీణించింది. 17 మే, 2022న 920 వద్ద ట్రేడయ్యి యేడాది గరిష్టస్థాయిని, 29, మార్చి 2023న 530.20 వద్ద యేడాది కనిష్టస్థాయిని నమోదుచేసింది. యేడాది కనిష్టానికి 3.77 శాతం దూరంలో బిఎస్‌ఇలో స్టాక్ ట్రేడవుతోంది. వసూలు చేసిన ప్రీమియం పరంగా మార్చి 2023 నాటికి ఎల్‌ఐసి 62.58 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ డేటా ప్రకారం ప్రైవేట్ బీమా సంస్థలు కూడా మార్చిలో గణనీయమైన ప్రీమియంను సేకరించాయి. నాన్-లింక్డ్ పాలసీలకు ఏప్రిల్



1న పన్ను మినహాయింపు ఉపసంహారణకు ముందు చివరి నిమిషంలో కస్టమర్ల హడావిడి కారణంగా లాభపడినట్లు తెలుస్తోంది.

## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించడం వంటి పరిణామాలతో మార్కెట్లు కాస్త ఒడుదుడుకులకు లోనయ్యాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.91 వద్ద నిలిచింది. ఉదయం 60,202 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్, కాసేపటికి స్వల్ప నష్టాల్లోకి జారుకుంది. మళ్లీ కోలుకుని 60,268 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 74.61 పాయింట్లు పుంజుకొని 60,130.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 25.85 పాయింట్లుపెరిగి17,769.25 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్ 2.38 శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.11 శాతం,



ఎయిర్‌టెల్ 1.60శాతం, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా 1.28శాతం చొప్పున ఈ షేర్లు లాభాల్లో ముగి సాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.47శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.15శాతం, టెక్ మహీంద్రా 0.90 శాతం, సన్‌ఫార్మా 0.67శాతం, యాక్సిస్ బ్యాంకు 0.51శాతం ఇండస్ ఇండ్ బ్యాంకు 1.76 శాతం, భారతీ చొప్పున నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.